ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Srikakulam ,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
13-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 71 పేజీలు: 16 వెల: 8.00

సముద్ర తీరంలో 61 రోజులు చేపల వేట నిషేధం 2లో

ఐడియా ఇవ్వండి: రూ.25 కోట్లు పట్టుకెళ్లండి: నాసా 5లో

# సేవల్లో 100% నాణ్యత

## ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు
## వర్చువల్ సమావేశంలో సీఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలుచేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా కీలకాదేశాలు జారీ చేసారు. ప్రతివారం నాలుగుశాఖల చొప్పున 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నా ఇంకా రెవెన్యూ, ఆర్థికంశాలు,రహదారులపైన వస్తున్న సమస్యలను గమనించాలన్నారు. ప్రతి పిర్యాదును నిశితంగా పరిశీలించాలన్నారు.రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని, ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి దేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల్లో భక్తులపట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని, స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవుని సేవలో పనిచేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని. వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రంహోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశాలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రంహోం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రంహోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వేచేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో >>2

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా



## ఇంటర్ ప్రథమ సంవత్సరం 85% ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లాకు మొదటి స్థానం, 54% ఉత్తీర్ణతతో చిత్తూరుకు చివరి స్థానం
## ఇంటర్ ద్వితీయ సంవత్సరం 93%తో కృష్ణాజిల్లాకు ప్రథమ స్థానం, 73% ఉత్తీర్ణతతో ఆఖరి స్థానంలో అల్లూరి జిల్లా, మే 12న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు, ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. మార్చి ఒకటి నుంచి 19వ తేదీ వరకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 10,58,893 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 500,963 మంది, ఒకేషనల్ 44,581 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్ 4,71,021మంది, ఒకేషనల్ 44,581 మంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,535 పరీక్ష కేంద్రాలను ఇంటర్మీడియట్‌బోర్డు ఏర్పాటు చేసింది.ఇంటర్ తొలిఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. 82శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లాకు రెండో స్థానం, 81శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లాకు మూడోస్థానం, 54శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు ఆఖరిస్థానం దక్కాయి. ఇంటర్ రెండో ఏడాది ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 91 శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లాకు రెండోస్థానం, 89 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లాకు మూడోస్థానం, 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లాకు ఆఖరిస్థానంలో ఉన్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు.అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలి తాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉదయం 11 గంటలకు విడుదల చేసారు. వాట్సాప్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను ద్వారా తెలుసుకోవచ్చునని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. తొలిసారి వాట్సాప్ ద్వారా ఫలితాలు విద్యార్థులకు అందించే ఏర్పాట్లను ఇంటర్మీడియట్ బోర్డు చేసింది.ఇంటర్ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. లేదంటే వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్‌చేసి ఫలితాలు నిమిషాల్లోనే పీడీఎఫ్ రూపంలో ఫలితాలు వస్తున్నాయి.ఈ ఏడాది ఇంటర్మీడియ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 10,17,102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. గతంలో ఫలితాలను వెల్లడించేందుకు ప్రత్యేక కార్యక్రమం, హడావుడి చేయడం వల్ల కొన్నిసార్లు అనుకున్న సమయం కన్నా ఆలస్యంగా విడుదలైన సందర్భాలు >>2

# రూ.1510 కోట్ల జిఎస్టీ ఎగవేత

## ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ పి.ఆనంద్‌కుమార్

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో 2024-25లో రూ.1510 కోట్ల మేర సెంట్రల్ జీఎస్టీని ఎగవేసినట్లు గుర్తించామని గుంటూరు సెంట్రల్ జీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ పి.ఆనందకుమార్ తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన మీడియాకు విడుదల చేసింది.ఏపీలో సీజీఎస్టీని కట్టేవారు. 1.81 లక్షల మంది ఉండగా రాష్ట్ర జీఎస్టీ చెల్లింపుదారులు 2 లక్షల మందికిపైగా ఉన్నారని వివరించారు. నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కేంద్ర అంచనా ప్రకారం 30 శాతం మేర పన్ను ఎగవేతలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని అరికట్టేందుకు ఇన్వాయిస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలులోకి తెచ్చామన్నారు. సెంట్రల్ జీఎస్టీ ఆడిట్ ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికవరీ రూ.71కోట్లుకాగా 2024-25లో రూ.150 కోట్లకు పైగా వచ్చిందన్నారు. రెండు లక్షల యూనిట్లు ఉంటే , కేవలం 902 యూనిట్లలోనే ఆడిట్ జరిగిందని, ఇకపై ఏఐ ద్వారా యూనిట్లను గుర్తించి ఆడిట్ చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నా మన్నారు. గుంటూరు సీజీఎస్టీ ఆడిట్ కమి ష నరేట్ మా కార్యాలయం పేరు. >>2

# 3నెలల్లో నిర్ణయం తెలపాలి

## రాష్ట్రపతికి సుప్రీం ధర్మాసనం డెడ్‌లైన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి 3నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. బిల్లుల గడువును నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పునివ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా నెలల తరబడి తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఏప్రిల్ 8న స్పష్టంచేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పులో కీలకమైన అంశాలను పొందుపరిచింది. 415 పేజీలున్న తీర్పు ప్రతిని శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆ తీర్పులో జస్టిస్ జేపీ పార్దివాలా, జస్టిస్ ఆర్‌జె మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక సూచనలు చేసింది. పరిశీలన కోసం గవర్నర్లు పంపిన బిల్లులపై 3 నెలల్లోపే రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఒక వేళ మూడు నెలల వ్యవధి దాటి ఏదైనా ఆలస్యం జరిగితే అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రాలకు తెలపాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. రాష్ట్రాలు సైతం గవర్నర్లు, రాష్ట్రపతికి సహకరించాలని, బిల్లులపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించింది.

రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా నిలిపి ఉంచితే వారి చర్యలపై న్యాయసమీక్షకు అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్లు తీసుకోవాల్సిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. మంత్రి మండలి సిఫార్సు లేకుండా బిల్లును గవర్నర్ ఆమోదించకుండా నిలిపేస్తే ఆ బిల్లును 3 నెలల్లోగా శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులకు ఆమోదం తెలపడానికి గవర్నర్లకు నిర్దిష్ట కాలపరిమితి లేదని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే స్పష్టమైన కాలపరిమితి లేదని రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడానికి కూడా వీలు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులకు, ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. సుప్రీం ఇచ్చిన ఈ తీర్పుపై నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న 10 చట్టాలను నోటిఫై చేసి గెజిట్ నొటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపించింది. అయితే వాటిపై ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని ప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. అనంతరం ఇదే విషయంపై 2023లో సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలుచేసింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని సుప్రీంకు తమిళనాడు నివేదించింది. తిరిగి వచ్చిన బిల్లులను రెండోసారి ఆమోదించినా ఆయన తీరు మారలేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచలన తీర్పు ఇచ్చింది.

## గవర్నర్ వద్దపెండింగ్ బిల్లులు చట్టాలుగా నోటిపై..
దేశ చరిత్రలో తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం 2లో

# బాధ్యతతో పనిచేస్తే పారిశుధ్య సమస్యలుండవు

## మంత్రి పి.నారాయణ



**విజయవాడ.ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు,సిబ్బంది బాధ్యతగా వ్యవహరిస్తేనే పారిశుద్ధ్యలేమి అనే పరిస్థితి రాదని ఏపీ పురపాలక,పట్టణాభివృద్ధి శాఖమంత్రి పి.నారాయణ అన్నారు.నగరాలు,పట్టణాల్లో పారిశుద్ధ సమస్యలుండ కూడదన్నారు.స్వచ్ఛమైన వాతావరణం ఉండాలన్నారు.ఏపీలోని మున్సిపల్ కమిషనర్లతో శనివారం మంత్రి పొంగూరు నారాయణ అనుహ్యంగా తెల్లవారుతుండగానే టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు. డ్రైయిన్లు పూడిక తీత వెంటనే ప్రారంభించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యతఉందని మంత్రి నారాయణ >>2



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్

# ప్రమాదం వల్లే ప్రవీణ్ మృతి

## మద్యం తాగి వాహనం నడిపాడు: ఐజి అశోక్ కుమార్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రముఖ క్రైస్తవ మత ప్రచారకుడు పగడాల ప్రవీణ్ కుమార్ బుల్లెట్ మోటారు సైకిల్ ప్రమాదం వలన మరణించారని ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ తెలిపారు. అధికంగా మద్యం సేవించి వేగంగా వాహనం నడపడంతో ప్రమాదం జరిగిందన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నర్సింహ కిషోర్ ఆధ్వర్యంలో ఐజీ అశోక్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ప్రవీణ్ కుమార్ మరణంపై దర్యాప్తు వివరించారు. గత నెల 25వ తేదీన రాజమహేంద్రవరం కొంతమూరు జాతీయ రహదారి పెట్రోల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది ప్రమాదం కాదు గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారని రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సంఘాలు ఆందోళన ధర్నాలు సోషల్ మీడియాలో కథనాలతో తీవ్ర సంచలనమైంది. ఇవి అన్నీ ఆధారం లేని ఆరోపణలు నమ్మవద్దు అని ప్రవీణ్ కుమార్ ప్రమాదంలో మృతి చెందారు అంటూ ఐజి చెప్పారు. ప్రమాదం జరుగు ముందు రోజు హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం బుల్లెట్ పై ప్రవీణ్ కుమార్ బయలుదేరారు.

మద్యం సేవించి ఉండడంతో కోదాడ దగ్గర ఆర్టీసీ బస్సు తప్పించబోయి ప్రమాదం జరిగడంతో అంబులెన్స్ లో సిబ్బంది వచ్చినా చికిత్స చేయించుకోలేదన్నారు. ఇక్కడే మోటారు సైకిల్ హెడ్ లైన్ పగిలిపోయి కేవలం కుడివైపు ఉన్న సిగ్నల్ లైట్ మాత్రం పని చేస్తుందన్నారు. మళ్ళీ విజయవాడ సమీపంలో రామప్పాడు ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఎస్ఐ సుబ్బారావుకు అలసటగా కనపడడంతో రెస్ట్ తీసుకోమని చెప్పినా పట్టించుకోకుండా వెళ్లిపోయారని చెప్పారు. కోదడలో మద్యం దుకాణంలో బ్రాందీ >>2

# విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి 6 వరుసలుగా విస్తరణ

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు ఎన్‌హెచ్‌ఎఐ కార్యాచరణ ప్రారంభించింది.విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63కి.మీ మేర ప్రస్తుతమున్న నాలుగు వరుసల మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం వద్ద ఒంగోలు-కత్తిపూడి జాతీయ రహదారి రెండు వరుసలుతో ఉంది. ఇందులో మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కి.మీ నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మాచవరం రైస్‌మి ల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కి.మీ లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44కి.మీలతో పాటు 3.7 కి.మీ మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతుంది. ఒంగోలు-కత్తిపూడి హైవేలో 4కి.మీ మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది.జాతీయ రహదారులను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. హైవే నుంచి పోర్టు కనెక్టివిటీకి ఎన్‌హెచ్‌ఏఐ ప్రాధాన్యం >>2

# నప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ 'వనజీవి' ఇకలేరు



వనజీవి రామయ్య(ఫైల్)

## గుండెపోటుతో మృతి

### ప్రధాని మోడీ, సిఎంలు రేవంత్ రెడ్డి,చంద్రబాబు నాయుడు, మాజీ సిఎంలు జగన్, కెసిఆర్‌ల సంతాపం

### కోటికి పైగా మొక్కలు నాటి, దేశానికే ఆదర్శం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షకులు. మొక్కలు నాటటానికి మించి మరో ప్రత్యామ్నాయం ఈజగతిలో లేదని చాటి చెప్పిన ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి అనంత రామయ్య(85) అస్తమించారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుఝామున గుండె పోటుతో కన్నుమూశారు. తన కుటుంబ సభ్యులు హుటాహుటిన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా,అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.కోటికి పైగా మొక్కలు నాటి,జీవకోటికి ప్రాణ వాయువుగా నిలిచి తన ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని ఎంతోమంది ప్రకృతి ప్రేమికులకు ప్రేరణగా నిలిచిన రామయ్యకు 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ వనమిత్ర అవార్డుతో గౌవరవించింది. 'యూనివర్సల్ గ్లోబల్ పీస్' అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి 'వనసేవా' అవార్డును సైతం సొంతం చేసుకున్నారు పద్మశ్రీ వనజీవి రామయ్య.

**పద్మశ్రీ రామయ్య కుటుంబ నేపథ్యం:** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య జూలై 1వ తేదీ 1937లో లాలయ్య పుల్లమ్మ దంపతులకు జన్మించారు. అసలు పేరు దరిపల్లి రామయ్య కాగా మొక్కలు నాటడమే జీవిత ఆశయంగా మలుచుకుని కోట్ల మొక్కలు >>2



# రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

## బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:**అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేశారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు.కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగంలో ఎక్కువసార్లు సవరణలు జరిగాయని చెప్పారు. ముస్లింల ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని స్వార్థంతో కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో (శనివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ రాజ్యాంగంలో 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్నారని చెప్పారు.ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మీడియాతో మాట్లాడారు. ఈనెల 14వతేదీన అంబేద్కర్ జయంతి >>2

13-4pg2exHMNWJQE.qxdO/P:13-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1





శనివారం ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు నివాళి అర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే

## దుమ్ముతుపానుతో విమాన రాకపోకలకు ఆటంకం

### 15 విమానాలు దారిమళ్లించిన ఎయిర్‌పోర్టు అధికారులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది ప్రయాణీకులకు దీనివల్లఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. రాజధానిలోని కొన్ని ప్రాంతాల్లో దుమ్ముతుపానుతోపాటు ఒక మోస్తరు వర్షంకూడా కురిసింది. ముందురోజుసాయంత్రం అయితే బలమైన ఈదురుగాలులు వీచాయి. దీనికారణంగా కొన్నిచోట్ల చెట్లు కొమ్మలు విరిగిపడ్డాయి. ఈక్రమంలోనే బలమైన ఈదురుగాలులు వీచడంతో దాదాపు 15 కొమ్మలు విరిగిపడ్డాయి. ఈ క్రమంలోనే 15 విమానాలను దారిమళ్లించామని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఎయిరిండియా, ఇండిగో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు సూచనలు కూడా జారీచేసాయి. అయితే ప్రయాణీకులు మాత్రం సుమారు 12 గంటలుగా విమానాశ్రయంలోనే పడిగాపులు కాచారు. ముంబయికి వెళ్లేందుకు ఢిల్లీ ఎయిర్‌పోర్టుకువచ్చామని, ఉదయం 12 గంటలకు బుక్‌చేసుకన్న విమానం కాకుండా మరోటి ఎక్కాలని అధికారులు సూచించారని చెప్పారు. అదికాస్త ఎక్కిన తర్వాత అందులోనే నాలుగు గంటలపాటు కూర్చోబెట్టి తర్వాత దింపేశారన్నారు. ఇక పలువురుప్రయాణీకులు ఎక్స్‌వేదికగా ఆవేదనను వ్యక్తంచేసారు. అంతర్జాతీయ విమానాశ్రయం అయి ఉండి సరైన సమాచారం ఇవ్వక పోవడంపై ఒకప్రయాణీకుడు ఆగ్రహం వ్యక్తంచేసాడు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్: ముగ్గురు మావోయిస్టులు మృతి

### మృతుల్లో మట్వాడ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతి

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మట్వాడ ఎల్‌వోఎస్ కమాండర్ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతిచెందారు. మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 12 బోర్ రైఫిల్ యొక్క ముక్కలు, సింగిల్ షాట్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బీజాపూర్ జిల్లా ఎస్పీ డా.జితేందర్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ... ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు బీజాపూర్ డీఆర్‌జీ, దంతెవాడ ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కైంటర్‌లో అంబేలి పేలుడుసూత్రదారి పూనెం అనిల్ మృతిచెందాడని తెలిపారు. ఇతనిపై రూ.5 లక్షల రివార్డు ఉందన్నారు. 2025 సంవత్సరంలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటి వరకు జిల్లాలో 86 మంది హార్డ్‌కోర్ మావోయిస్టులు మృతిచెందారని, వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 173 మందిని అరెస్టు చేశామని, మరో 179 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటన ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.

## సొంతగడ్డపై పంజావిసిరిన సన్‌రైజర్స్

## ఆరుపరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి



**హైదరాబాద్,ఏప్రిల్ 12:** ఐపిఎల్ 2025లో వరుసగా నాలుగు మ్యాచ్‌లో ఓడి డీలాపడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పడిలేచిన కెరటంలా విజృంభించింది. శనివారంఉప్పల్ వేదికగాపంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘనవిజయం సాధించింది. పంజాబ్‌కింగ్స్ నిర్దేశించిన 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి ఔరా అనిపించింది. ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్‌శర్మ పెనువిధ్వంసం సృష్టించాడు. 40 బంతుల్లోనే సెంచరీచేసి జట్టు విజయానికి బాటలువేసాడు. భారీ సెంచరీతో జట్టుకు విజయం సమకూర్చాడు. టాస్ గెలిచిన పంజాబ్‌కింగ్స్ శ్రేయస్ అయ్యర్ ఫస్ట్ బ్యాటింగ్‌కు మొగ్గుచూపించాడు. ప్రియాన్ష్‌ఆర్య మరోసారి మెరుపుబ్యాటింగ్‌చేసాడు. 13 బంతుల్లో 36 పరుగులుచేసాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ అయ్యర్ 22 బంతుల్లోనే అర్థసెంచరీచేసాడు. తర్వాత అదేజోరుకొనసాగించి 36 బంతుల్లో 82 పరుగులుచేసాడు. చివరిలో మార్కస్ స్టొయినిస్ 11 బంతుల్లో 34పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దీనితో పంజాబ్‌కింగ్స్ 245/6 స్కోరుతో ఆరెంజ్ ఆర్మీకి భారీ లక్ష్యం వచ్చింది. ఆ తర్వాత భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లుశుభారంభం అందించారు. కేవలం 74 బంతుల్లో 171 పరుగులుజోడించారు. ట్రావిస్ హెడ్ 37 బంతుల్లో 66 పరుగులుచేసి తొలివికెట్‌రూపంలో క్రీజును వీడాడు. అయితే గ్రౌండ్‌లోకి వచ్చినప్పటినుంచి ఎటాకింగ్‌గేమ్‌తో అదరగొట్టిన అభిషేక్‌శర్మ 19 బంతుల్లో అర్థసెంచరీచేసాడు. 40 బంతుల్లోనే సెంచరీచేసాడు. ఓవరాల్‌గా 55 బంతుల్లో 14 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. చివరిలో హెన్రిచ్‌క్లాసెన్ 14 బంతుల్లో 21పరుగులుచేస్తే ఇషాన్‌కిషన్ ఆరు బంతుల్లో తొమ్మిదిపరుగులుచేసి లాంఛనంపూర్తిచేసారు. దీనితో మరో 9బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించింది. దీనితోఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక విజయవంతమైన ఛేదనను పూర్తిచేసింది. ఈ జాబితాలో పంజాబ్‌కింగ్స్ అగ్రస్థానంలో ఉంది. గడచిన సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ మ్యాచ్‌లో పంజాబ్ 262 పరుగులుఛేజ్‌చేసింది. మూడోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఉంది.ఆ జట్టు పంజాబ్‌కింగ్స్‌పై ఓసారి కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై ఓసారి 224 పరుగులు ఛేదించింది.

## భారతీయులకు 85 వేల వీసాలు జారీచేసిన చైనా

### భారత స్నేహితులకు స్వాగతం అంటూ డ్రాగన్ రాయబారి పోస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** సరిహద్దులపరంగా రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నా దౌత్యపరంగా మాత్రం ఆదేశం భారత్‌నుంచి ఎక్కువమందినే ఆకర్షిస్తోంది. అదే చైనా ప్రభుత్వం తన వీసాల జారీని భారత్‌కు సడలింపులు ఇచ్చింది. విదేశీ పర్యటకులు అందులోనూ భారత్‌నుంచి వచ్చేవారికోసం మరిన్ని వీసాలుజారీచేసింది. ఇందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్ 9వరకూ 85 వేల వీసాలు జారీచేసింది. మనదేశంలోచైనా రాయబారి జుఫీహాంగ్ ఈ సమాచారం వెల్లడించారు. భారత్‌లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈఏడాది ఏప్రిల్ 9వరకూ భారతీయులకు 85 వేలకుపైగా వీసాలు జారీచేసాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం సురక్షిత, స్నేహపూర్వక స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండి అని ఫీహాంగ్ ఎక్స్‌వేదికగా పోస్టుచేసారు. మార్చిలో కూడా ఒక పోస్టుపెట్టిన ఫీహాంగ్ 50 వేల వీసాలు ఇచ్చామన్నారు. వీసాధరలపై తగ్గింపును డ్రాగన్‌దేశం మరో ఏడాది పొడిగించింది. 2025డిసెంబరు 31వరకూ వీసాఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది. సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2900, డబుల్ ఎంట్రీ వీసాలకు 4400 వసూలుచేస్తున్నారు. ఆరునెలలు గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8800 చెల్లించాలి. వాస్తవాధీన రేఖవెంబడి ఉన్న ఉద్రిక్తతలను తగ్గించుకనేందుకు చైనా ప్రాధాన్యతనిస్తోంది. 2020లో గస్తీనిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లవచ్చని ఇటీవల భారత ఆర్థికవృద్ధి ఆమోఘం అంటూ చైనా కాన్సులర్ జనరల్‌జువీ కొనియాడారు. హిందీచినీభాయ్‌భాయ్ అంటూ భారత్‌సాధించిన విజయాలుప్రస్తావించారు. అలాగే అమెరికా ప్రతీకార సుంకాల సమయంలో చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్‌భారత్‌కు స్నేహహస్తం చూపించారు. భారత్‌తోకలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగాపనిచేసే సమాజం నిర్మించాలని ఆశిస్తున్నట్లు ప్రకటించారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

>> ఉన్నాయి. అయితే ఈ సంవత్సరం ఎటువంటి పొరపాటుకి లేకుండా సరిగ్గా చెప్పిన సమయానికి ఫలితాలను విడుదల చేశారు. వాట్సాప్‌లో 9552300009 నెంబర్‌కు హాయ్ అని సందేశం పంపిన తరువాత లిస్టులు పాటు వేరే చూసి, హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలు నమోదు చేయాలి.ఆ వెంటనే అభ్యర్థిఫలితాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొదటి సంవత్సరం విద్యార్థులకు 70, రెండో సంవత్సరం విద్యార్థులకు 83 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలలో మెరుగుదల ప్రత్యేకంగా కనిపించింది.ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో రెండో సంవత్సరం ఉత్తీర్ణత శాతం 69 గా నమోదు కాగా, ఇది గత 10 ఏళ్లలో అత్యధికం కావడం విశేషం. మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 47 గా ఉంది, ఇది గత పదేళ్లలో రెండవ అత్యధిక శాతం. ఈ విజయానికి విద్యార్థులు, జూనియర్ అధ్యాపకులు, విద్యా పురోగతికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కఠినమైన శ్రమే కారణమని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు.ఇంటర్మీడియట్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ తేదీలను బోర్డు ప్రకటించింది. ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు. అదే విధంగా ఫెయిలైన విద్యార్థుల కోసం థియరీ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే నెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే నెల 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తామని ప్రకటించారు. సప్లిమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించారు. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## సేవల్లో 100% నాణ్యత

>> వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పని ప్రదేశం సెంటర్లు ఏర్పాటుకు ఉన్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థ్యం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసులపైనా సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం 200 రకాల సేవలు వాట్సాప్ ద్వారా అందుతున్నాయని అధికారులు వివరించారు. డ్రోన్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునే విధానాలపైనా అధికారులు దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ విధుల్లో సిబ్బందిని తగ్గించి డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తే పరిస్థితి రావాలన్నారు. అదే విధంగా పారిశుద్య పనుల్లో కూడా డ్రోన్ వాడకాన్ని మెరుగుపరచాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో ఎఫెక్టివ్‌గా పనిచేసే మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నప్పుడు వాటిని ప్రభుత్వ వినియోగించుకోవాలని సీఎం అన్నారు.ఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయం తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు. ఇవ్వాల ఇంటర్ ఫలితాలకు విద్యార్థులు వాట్సాప్‌ను వినియోగించుకున్నారు,.సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్ ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది కిపైగా అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంఅదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు ప్రజల నుంచి వచ్చే సమాధానాలను బేరీజు వేసుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు.నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని అత్యధిక శాతంమంది సమాధానం ఇచ్చారు.

## ప్రమాదం వల్లే ప్రవీణ్ మృతి

>> జిన్ విస్కీ కొనుగోలు చేసి రూ.916 చెల్లించాలన్నారు. మోటారు సైకిల్ కుడివైపు ఉన్న సిగ్నల్ లైట్ తో మాత్రం ప్రయాణం చేయడం జరుగుతుందని ఇది కొవ్వూరు టోల్ ప్లాజా సిసి కెమేరాలో రికార్డు జరిగిందన్నారు. ఇక్కడ నుండి సుమారు 20 నిమిషాల్లో ప్రమాదం జరిగి ప్రవీణ్ కుమార్ మరణించారని చెప్పారు. మద్యం సేవించి వేగంగా సుమారు గంటకు 70పైగా వేగంతో బుల్లెట్ మోటారు సైకిల్ నడపడంతో గోతిలో పడి మోటారు సైకిల్ అదుపు తప్పి క్రింద పడిపోయి రోడ్డుపై రాసుకుంటూ తల, మెఖానికి బలమైన గాయం తగలడంతో ఆయన మృతి చెందడం జరిగిందన్నారు. మృతదేహంకడుపులోను మూత్రపిండాలు, కాలేయం, గుండె, రక్తంలోను మద్యం సేవించిన నమోనాలు ఉన్నాయని వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ శరీరంపై రాపిడి గాయాలు తల, మెఖానికి తీవ్రమైన గాయాలు కారణం మరణించారని పోస్టుమార్టం రిపోర్టులో ఉందన్నారు. బుల్లెట్ మోటారు సైకిల్ నాలుగో గేరులో గంటకు సుమారు 70 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నట్టు మోటారు సైకిల్ ఇన్స్పెక్టర్ నివేదికలో ఉందన్నారు. ఇవి అన్నీ క్షేత్ర స్థాయిలో హైదరాబాద్ నుండి బాయలుదేరిన తర్వాత దర్యాప్తుప్రారంభించి ప్రమాదం జరిగినంత వరకు సిసి కెమేరాలు, పోస్టుమార్టం నివేదికలు, కొందరి వ్యక్తుల విచారణ అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని ప్రగడాల ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మారణించాడాని నిర్ధారించామన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని విచారణ చేయగా వారి దగ్గర ఆధారాలు లేవన్నారు. తప్పుడు ప్రచారం చేసినందు 11 మందిపై కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. ఒక వ్యక్తి విదేశాల్లో ఉన్నారన్నారు. ఎవరైనా సోషల్ మీడియాలో తప్పు ప్రచారం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేసు దర్యాప్తులో సమర్ధవంతంగా పూర్తి చేసిన డిఎస్పీలు,సిఐలు సిబ్బంది అభినందించారు.

## రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

>> సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టామని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. సమసమాజ స్థాపన కోసం అంబేడ్కర్ కృషి చేశారని చెప్పారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం అంబేడ్కర్ లక్ష్యమని చెప్పారు. అదే ఆదర్శంగా బీజేపీ ప్రజల కోసం పని చేస్తోందని అన్నారు. 2014లో బీజేపీపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బీజేపీనేనని ఉద్ఘాటించారు. ఆయనను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసునని చెప్పారు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటులో అంబేడ్కర్ చిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్‌గా , ఆయన నివాసాన్ని బీజేపీ అభివృద్ధి చేసిందని అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డీకే శివకుమార్ చెప్పడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న తాను ప్రధానిగా అయ్యానని మోదీ చెప్పారని గుర్తుచేశారు. ఈ అంశాలను ప్రజలకు వివరించేందుకు తమ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషయ పరిజ్ఞానం పెంచుకుని ప్రజలకు వివరించాలని దగ్గుబాటి పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, సోమువీర్రాజు, దయాకర్ రెడ్డి, గుడిసె దేవానంద్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీరంలో 61 రోజులు చేపల వేట నిషేధం

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సముద్ర తీర ప్రాంతంలో చేపల వేటను నిషేధిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మత్స్య వనరుల పరిరక్షణలో భాగంగా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు మొత్తం 61 రోజులపాటు సముద్ర తీరంలో చేపల వేటపై నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సాంప్రదాయ నాటు పడవలు మినహా మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని పేర్కొంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సముద్రంలో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకునే పరిస్థితుల రీత్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



శనివారం బైసాకి వేడుకల్లో పాల్గొన్న జమ్ము మహిళలు

## గవర్నర్ వద్దపెండింగ్ బిల్లులు చట్టాలుగా నోటిఫై..

### దేశ చరిత్రలో తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం

**చెన్నై,ఏప్రిల్, 12:** తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకున్నది. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేసింది. ఒక రాష్ట్రం ఇలా చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తమిళనాడు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.ఈనెల 11న ఆ రాష్ట్ర గెజిట్‌లో పది చట్టాలను అధికారికంగా నోటిఫై చేసింది. ఈ చట్టాలను గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. అయితే గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదం తెలుపకపోవడంతో ప్రత్యేక సమావేశంలో వాటిని తిరిగి ఆమోదించారు. ఆ తర్వాత రాష్ట్రపతికి పంపారు. కాగా, భారత రాజ్యాంగం ప్రకారం సాధారణంగా ఒక బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తర్వాత గవర్నర్‌కు పంపుతారు. గవర్నర్ ఆమోదిస్తే ఆ బిల్లు చట్టంగా మారుతుంది. అలాగే గవర్నర్ తన సమ్మతిని నిలిపివేయవచ్చు. పునఃపరిశీలన కోసం బిల్లును ప్రభుత్వానికి తిరిగి పంపవచ్చు. లేదా రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు. అయితే తిరిగి వచ్చిన బిల్లును మార్పులతో లేదా మార్పులు లేకుండా మళ్లీ శాసనసభ ఆమోదించినట్లయితే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాలి. దానిని మళ్లీ రిజర్వ్ చేయలేరు. హైకోర్టు లేదా కేంద్రం పరిధిలోని అంశాలను ప్రభావితం చేసే బిల్లు మాత్రం తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లాలి. మరోవైపు తమిళనాడు ప్రభుత్వం పంపిన పలు బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించలేదు. అలాగే అసెంబ్లీ తిరిగి ఆమోదించిన ఈ బిల్లులను తప్పుగా రాష్ట్రపతికి పంపడం న్యాయపరమైన సవాలుకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపిన గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తిరిగి ఆమోదించిన బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన 2023 నవంబర్ 18నుంచి ఆ బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టాలు రెండవ సవరణ, 2022, తమిళనాడు ఫిషరీస్ యూనివర్శిటీ సవరణచట్టం 2020, గతంలో తమిళనాడు డాక్టర్ జే జయలలిత ఫిషరీస్ యూనివర్సిటీగా ఉన్న పేరు మార్పు, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించే అధికారాన్ని గవర్నర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు వంటి చట్టాలను గవర్నర్, రాష్ట్రపతి అనుమతి లేకుండానే ప్రభుత్వ గెజిట్‌లో నోటిఫై చేశారు. ఈ సందర్భంగా డీఎంకే అంటే చరిత్రను సృష్టించడం అని సీఎం ఎంకే స్టాలిన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ‘వనజీవి’ ఇకలేరు..

>> నాటడంతో ఆయన ఇంటిపేరు ‘వనజీవి’గా మారిపోయింది. పుట్టి పెరిగింది ముత్తగూడెం గ్రామం కాగా తన భూములు రెడ్డిపల్లిలో ఉండగా అక్కడే స్థిరపడ్డారు. రామయ్య ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకున్నారు. రామయ్యకు 15 ఏళ్లకే కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జానమ్మతో వివాహం జరిపించారు పెద్దలు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు ఒక్క కుమార్తె. కొద్దికాలం క్రితం రెండో కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఒకవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే 45 ఏళ్లుగా మొక్కల పెంపకాన్నే తన జీవిత ఆశయంగా పెట్టుకుని తన జీవితాన్ని ప్రకృతికి అంకితం చేశాడు రామయ్య.

### ప్రధాని మోదీ, సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సీఎంలు వైఎస్.జగన్, కేసీఆర్‌ల సంతాపం...

పర్యావరణ పేమికులువనజీవి రామయ్య మృతి తీవ్ర పట్ల ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వృక్ష,రక్షతి...రక్షతః అన్ననినాదం వనజీవి సొంతం చేసుకున్నారని మోదీ పేర్కొన్నారు.తన దేహాన్ని కూడా పర్యావరణ పరిరక్షణ కు వినియోగించిన సామాజిక కార్యకర్తని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్,వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజ్ రవిచంద్ర నివాళులర్పించారు.రామయ్య భౌతికాయన్ని సందర్శించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రూ.1510 కోట్ల జిఎస్టీ ఎగవేత

>> అయితే ఇది ప్రస్తుతం విశాఖ కేంద్రంగా పనిచేస్తోంది. గుంటూరు అయితే రాజధాని అమరావతికి దగ్గరగా ఉండటంతోపాటు ఆడిటర్లకు అందుబాటులో ఉంటుందన్న ఆలోచనతో గుంటూరులో స్థలం కొని కార్యాలయం ఏర్పాటు చేయనున్నాం అని ఆనంద్‌కుమార్ తెలిపారు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2682 కోట్ల పన్నును ఎగవేశారని తెలిపారు. . ఏపీ సెంట్రల్ జీఎస్టీ ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల ఆదాయం వచ్చింది. అంతకుముందు సంవత్సరంతో పోల్చితే ఇక ఒక శాతం పెరిగింది. అనంతపురం జిల్లాలో కియా సంస్థ ఉండటం వల్ల అక్కడ ట్యాక్స్ వసూలు ఎక్కువగా ఉంటుంది. విశాఖలో తగ్గడానికి స్టీలుప్లాంటు ఇబ్బందుల్లో ఉండటం ఒక కారణం అని వివరించారు.

## 6 వరుసలుగా విస్తరణ

>> ఇస్తోందని సంబంధిత అధికారులు వివరించారు.ఇందులో భాగంగా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతంనుంచే పోర్టుకు అనుసంధానంపై ప్రస్తుతం దృష్టిపెట్టినట్లుఅధికార వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా ఈ రహదారికి డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్ నుంచి ఫోరంకి, పెనమలూరు, కూడలి, కంకిపాడు, మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కి.మీ మేర ఉన్న మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు. నగర పరిధిలో వాహన రద్దీ ఈ పరిధిలోనే అధికంగా ఉంటుంది.

## సమస్యలుండవు

>> పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయంనుంచే ఖచ్చితంగా క్షేత్ర స్థాయి పర్యటన చేయాలి,పారిశుధ్యం,తాగునీటి పై ప్రత్యేక దృష్టి సారించాలిడ్రైన్ల పూడిక తీత వెంటనే ప్రారంభించాలి నేను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తాను, మెరుగైన పారిశుధ్యం కొరకు అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నాం, క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి తె.5.52, పాడ్యమి పూర్తి
చిత్త రా.9.10
వర్జ్యం రా.3.29 - తె.5.17
దు.సా.4.39-5.29
శుభసమయం : ఉ.6.40-7.10
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వస్తు సేకరణ.

**వృషభం:** రియల్ ఎస్టేట్ రంగంలో ప్రోత్సాహం లభిస్తుంది. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆత్మీయులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కర్కాటకం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. జీవితాశయం నెరవేరుతుంది వాహనయోగం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తులాభం.

**తుల :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలకు హాజరు అవుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతాం

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. క్రయ విక్రయాలలో నిదానం అవసరం.

**ధనుస్సు:** నూతన విషయాలపై దృష్టి సారిస్తారు. కుటుంబంలో శుకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** తండ్రి నుండి ఆస్తిలాభం పొందుతారు. దైవదర్శనాలు, ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మీనం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆధ్యాత్మిక చింతన. వృత్తివ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-04Pg3exHMNWJQE.qxd:13-04Pg3exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1






# జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం లేదు

- ఎన్నికల ఖర్చు కూడా ఆదా
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుపతి,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రాంతీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది అనేది ఉండదని, అది కేవలం అపోహమాత్రమేనని మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలిపారు. ప్రాంతీయ పార్టీలు కేవలం అపోహలు మాత్రమేనని అన్నారు. "ఒకే దేశం-ఒకే ఎన్నిక"పై తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో శనివారం ఉదయం మేదావుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యవక్తగా విచ్చేసిన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలి ఎన్నికలు దేశానికి అవసరం అన్నారు. దీనివల్ల ఎన్నికల ఖర్చుకూడా ఆదా అవుతుందని చెప్పారు. ఎన్నికలను కొన్ని పార్టీ లు వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీలేదని అన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీల నేతలు తట్టుకోలేకపోతున్నారని వక్కాణించారు. పార్టీ ఫిరాయించడం ప్రజాస్వామ్యానికి చేటు అని అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్ళడం సరికాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలకు ఓపిక నశిస్తోందని, ఇష్టం ఉన్నా లేకపోయినా ఒకసారి ప్రజలు తీర్పు ఇచ్చాక ఐదేళ్ళు ప్రతిపక్షంలో కూర్చోవాల్సిందేనని తేల్చి చెప్పారు. చదువుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. మంచి వ్యక్తులను ఎన్నుకుంటే ప్రజలు సంతోషంగా ఉండేందుకు ,ఎన్నో సంక్షేమపథకాలు అందుకునేందుకు వీలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు నిర్వాహక సభాధ్యక్షుడు ఆచార్య మురళి. బిజెపి నేతలు భానుప్రకాశ్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టలో వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవా ర్త** ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. జై శ్రీరామ్ నినాదంతో రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు రావాలి! గురుసాంగత్యం పెరగాలి!: విష్ణుసేవానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త** సమాజంలో మార్పు రావాలని నేడు యువత పాశ్చాత్యమోజులో పడి మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారని దానివల్ల సమాజంలో రుగ్మతలు చోటు చేసుకుంటున్నాయని కరీంనగర్ మలయాళస్వామి గీతాశ్రమాధిపతి విష్ణుసేవానందగిరి స్వామి అన్నారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న 75వ వార్షికోత్సవం సందర్భంగా పీఠాధిపతుల ప్రవచనాలను ఏర్పాటు చేసారు. శనివారం నాటి వేదికను ఆశ్రమానికి చెందిన నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ వ్యవస్థాపకులు ఏన్నో మహోన్నత ఆశయాలతో ఆశ్రమాన్ని 1950లో స్థాపించారన్నారు. ఆయన ఆశయ సాధనకు నేడు పని చేస్తున్నామన్నారు. రోజు రోజుకు సమాజంలో రుగ్మతలు పెరుగుతున్నాయని వాటిని తొలగించుటకు యువతను సన్మార్గంలో నడుపుటకు ప్రతి ఏడాది మహాత్ముల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. శనివారం నాటి ఉదయం సభావేదికపై కరీంనగర్‌కు చెందిన విష్ణుసేవానందగిరి స్వామి ముఖ్యవక్తగా వచ్చారు. మలయాళ స్వామి శిష్యుల్లో ఒకరైన విష్ణుసేవానందగిరి స్వామి సభకు వచ్చిన వారినుద్దేశించి దిశ దెశ నిర్దేశం చేస్తూ నేటి యువతకు 'గురుసాంగత్యం' ఎంతో అవసరమన్నారు. కర్మసిద్దాంతాన్ని విస్మరించి మనిషి వ్యవహారిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మనం చేసే మంచి మన ఖాతాలో దేవుని వద్దనమోదౌతుందన్నారు. ఆశాశ్వతమైన మానవ జన్మపై మమకారం పెంచుకుంటూ శాశ్వతమైన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నారని వివరించారు. మనం ఎంత సంపాదించినా మనతో రాదనే సత్యాన్ని గ్రహించలేక దానికోసం పరుగులు తీస్తూ భగవంతుని విస్మరిస్తున్నామని వివరించారు. మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకొనుటకు 'గురుసాంగత్యం'ను పొందాలన్నారు. హిందూధర్మపరిరక్షణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సమాజంలో రోజు రోజుకు నైతిక విలువలు దిగజారుతున్నాయన్నారు. మన ధర్మంను తెలుసుకోలేక పోతున్నామన్నారు. కర్మ సిద్దాంతాన్ని అవగాహన చేసుకుంటే మనం తప్పులను చేయమన్నారు.

అందుకు గురువు ఉపదేశాలు ఎంతో ముఖ్యమన్నారు. ఆశ్రమాల్లో హిందూధర్మం, కుటుంబం గురించి ప్రేమానురాగాలు, బోధిస్తుందన్నారు. నేడు లక్షలు సంపాదిస్తున్నా కుటుంబంలో సౌఖ్యం లేదంటూ వస్తుంటారు. అయితే మనల్ని నడిపిస్తున్న భగవంతుని విస్మరించి కుటుంబంలో సౌఖ్యం అంటే ఎలా సాధ్యమన్నారు.

# గిరి పుత్రిక: చదువుల్లో దిట్ట ద్వితీయ ఇంటర్‌లో స్టేట్‌ఫస్ట్



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త** చదువుకు కులాలు,మతాలు,వర్గాలుండవు. చదువుపై బాలికలకు శ్రద్ధ ఎక్కువ. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులు తమ సత్తా చాటుతున్నారు. గిరిపుత్రికలు తమ సత్తా చాటి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి తాము చదువుకుంటున్న సంస్థలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తున్నారు. శనివారంఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సిలో చదివిన గిరి పుత్రిక భవాని 982 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. మరో బాలిక 968 కీర్తి మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. గిరి పుత్రికలు మట్టిలో మాణిక్యాలని నిరూపించారు. శ్రీకాళహస్తిలోని గిరిజన గురుకులం కాలేజ్ ఎక్సలెన్సి పాఠశాల మరియు కళాశాల ఉంది. ఇక్కడ చదివే విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం విజేతలుగా ఉంటున్నారు. ఈ కళాశాల నుంచి ద్వితీయ ఇంటర్‌కు 69 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. బైపిసి విభాగంలో 982 మార్కులు సాధించిన భవాని కళాశాల టాపర్‌గా నిలవగా రాష్ట్ర స్థాయి గిరిజన విభాగంలో మొదటి స్థాయిలో నిలిచిందని చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 40గిరిజన కళాశాలల్లో శ్రీకాళహస్తి కళాశాలకు చెందిన భారతి అత్యధిక మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. శ్రీకాళహస్తి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఈ కళాశాల నుంచి పరీక్షలకు హాజరైన వారిలో 25 మందికి 900 మార్కులకు పైగా సాధించారు. కళాశాల పేరు ప్రతిష్టలు సాధించిన విద్యార్థులకు అభినందిస్తూ మిఠాయిలు పంచుకున్నారు. అత్యధిక మార్కులు సాధించిన భవాని మాట్లాడుతూ తాను కదిరి నుంచి ఇక్కడకు వచ్చానన్నారు. ఇక్కడ అధ్యాపకులు మంచి మార్కులు సాధించారన్నారు. తాను ఎంబిబిఎస్ చదవాలన్నది లక్ష్యం అన్నారు. మరో విద్యార్థిని గూడురు నుంచి వచ్చినట్లు వివరించారు. సంబరాల్లో కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమకళాశాల విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించటం గర్వ కారణమన్నారు.

# సీమాంధ్రలో మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 12,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ఆదివారం నుంచి మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖ-కర్నూలు-విశాఖ ప్రత్యేక రైళ్లు :- విశాఖపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 08545ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం రాత్రి 7గంటలకు విశాఖ నుంచి బయలుదేరి బుధవారం 9-35గంటలకు కర్నూలు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08546ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కర్నూలు నుంచి ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4-10గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి గురువారం ఉదయం 8గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ,అనకాపల్లి,తుని,అన్నవరం, సామర్లకోట,రాజమండ్రి,ఏలూరు,విజయవాడ, గుంటూరు,నరసరావుపేట,వినుకొండ,మార్కాపురం,కంభం,గిద్దలూరు,దిగువమెట్ట,నంద్యాల,డోన్ స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :- విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08547ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం రాత్రి 7గంటలకు విశాఖ నుంచి బయలుదేరి,

గురువారం ఉదయం 9-15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08548ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17నుంచి మే 29వరకు ప్రతి గురువారం రాత్రి 9-50గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 11-30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం,సామర్లకోట,రాజమండ్రి,నిడదవోలు, తణుకు, భీమవవరం టౌన్, కైకలూరు, గుడివాడ,విజయవాడ, తెనాలి, చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

# భక్తుల రద్దీతో పోటెత్తిన కాణిపాకం

- సర్వ దర్శనానికి మూడు గంటలు

**కాణిపాకం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం శనివారం పోటెత్తిన భక్తులతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు రెండవ శనివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో పాటు పంగుణి ఫౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలై గిరిప్రదక్షణకు వెళ్ళే భక్తులు ముందుగా కాణిపాకం ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్ధితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

# తిరుమల సమాచారం

## వసంతోత్సవంలో ఉత్సవర్లకు స్నపనం

- శాస్త్రోక్తంగా ముగిసిన వసంతోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో వేసవితాపం నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు ఉపశమనోత్సవం కల్గించడానికి నిర్వహించిన వసంతోత్సవాలు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి, సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి మూడు ఉత్సవర్లను వసంతమండపంలో కొలువుదీర్చారు. ఉత్సవర్లు కొలువుదీరడం మండపానికి ఆద్యంతం నేత్రపర్వంగా మారింది. వసంతమండపంలో మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శ్రీభూసమేత మలయప్పకు,సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తికి, రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామికి వేర్వేరుగా స్నపనతిరుమంజనం ఆలయ అర్చకులు శోభాయమానంగా నిర్వహించారు. ఈ క్రతువులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను ఆగమోక్తంగా స్నపనం జరిపించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు,దివ్యప్రబంధంలోని అనుసంధానం చేసే పాశురాలను పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి,అమ్మవార్లకు అలంకరింపజేశారు. సాయంత్రం వసంతమండపం నుండిముగ్గురు ఉత్సవర్లు బయలుదేరి మాఢవీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రేక్షకుల ముందుకు 'చాంపియన్' - సినీనటుడు రోషన్

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** చాంపియన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సినీనటుడు రోషన్ తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రం 50శాతం చిత్రీకరణ పూర్తయిందన్నారు. జనవరిలో శ్రీవారిని దర్శించుకోవాలని అనుకున్నా గానీ,

హనుమత్‌విజయోత్సవం రోజు శనివారం దేవదేవుడిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామివారి దర్శనం బాగా జరిగిందన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందా అంటూ తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా నిరంతరాయంగా అన్నప్రసాదాలు తయారుచేసి వడ్డిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం మధ్యాహ్నం ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విశాఖపట్నంకు చెందిన మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరావు కోటిరూపాయలు చెక్కు విరాళాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో కలసి ఈ విరాళం అందించారు. కాగా దాత శ్రీనివాస్‌రావు గుంటూరునుండి కాలినడకన 12రోజులు పాదయాత్రగా తిరుమలకు వచ్చి ,శ్రీవారిపై తనకున్న భక్తివిశ్వాసాలను చాటుకున్నారు .గతంలో కూడా దాత శ్రీనివాసరావు పలుమార్లు కోట్లాదిరూపాయలు టిటిడి ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చారు.

## గోవుల సంరక్షణ అద్భుతంగా ఉంది

- సంచలనాలకోసం తప్పుడు ప్రచారం - వైసిపినేతపై టిడిపి నేతలు మండిపాటు



**తిరుపతి,ఏప్రిల్ 12ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడి ఎస్వీ గోశాలలో గోవులను అక్కడి సిబ్బంది దేవతాస్వరూపాలుగా భావించి సేవలందిస్తున్నారని తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి డాక్టర్ సప్తగిరిప్రసాద్, తెలుగుయువత అధికార ప్రతినిధి శేషాద్రి నాయుడు తెలిపారు. పదవులు పోయి ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న మాజీ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ఏదో ఒకసంచలనాలకోసం పాకులాడుతూ టిటిడిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించామన్నారు. 260మంది సిబ్బంది గోశాలలో సేవాభావంతో విధులు నిర్వహిస్తూ, పాలిచ్చే ఆవులకు, పాలివ్వని ఆవులకు ప్రత్యేకంగా దాణా తయారుచేసి అందిస్తున్నారన్నారు. గోవులన్నీ ఆరోగ్యంగా ఉన్నాయని, సిబ్బంది కంటికిరెప్పలా కాపడుకుంటున్నారని తెలిపారు. గోవులకు అందిస్తున్న దాణా, మంచినీరు, వైద్యసేవలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రతి నిత్యం పశువైద్యులు గోవులను జాగ్రత్తగా పరిరక్షిస్తూ, వాటి ఆరోగ్యం,చిన్నపాటి గాయమైనా సకాలంలో వైద్యం అందిస్తుండటం టిటిడికే చెల్లుతుందన్నారు . తప్పుడు ఆరోపణలు చేయడం భూమనకు మంచిదికాదని, వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. తనవారికోసం దిగజారుడు మాటలు అలవాటేనన్నారు.

# విద్యుత్తు డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని విద్యుత్తు డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4470 కోట్లు విడుదల చేసింది. వినియోగదారులకు బదలాయిసున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధుల విడుదలకు పాలనా అనుమతి లభించింది. ప్రజలపై టారిఫ్‌ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిస్కం ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవన్ కోఆర్డినేషన్ కమిటీని ఆదేశించింది.

# దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని బిజెపి నేటి నుంచి 25వ తేది వరకు నిర్వహిస్తుంది

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ జయంతి వేడుకలను ఈనెల 13వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామగ్రామాన నిర్వహిస్తామని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని తాము ప్రజలకు వివరిస్తామని అన్నారు. విజయవాడలో శనివారం ఆమె మీడియాతో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తామని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. కానీ అంబేడ్కర్‌ను, ఆయన రాజ్యాంగాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని విమర్శించారు. నెహ్రూ అయితే అంబేడ్కర్‌ను ఓడించడనికి చాలా కుట్రలు చేశారని ఆరోపించారు. అధికారమే లక్ష్యంగా, ఓట్ల రాజకీయం కోసం రాజ్యాంగానికి కాంగ్రెస్ సవరణలు చేసిందని డీకే అరుణ విమర్శించారు. మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారని డీకే అరుణ చెప్పారు. మోదీ చేసిన సవరణలు దేశం హితం, ప్రజా హితం గురించే చేశారని తెలిపారు. కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేసింది కాబట్టే...ప్రజలు వారికి గుణపాఠం చెప్పారని అన్నారు. దేశం అభివృద్ధి, అన్నివర్గాలు, అన్నిప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా మోదీ పాలన చేస్తున్నారని ఉద్ఘాటించారు. సమాజంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేసేలా బీజేపీ ప్రభుత్వం ఆలోచనలు చేస్తుందని తెలిపారు. బీజేపీ కార్యశాల ద్వారా పార్టీ లక్ష్యాలు, అంబేడ్కర్ ఆశయాలను ప్రజలకు వివరించేలా శిక్షణ ఇస్తామని అన్నారు. ఆదివారం సాయంత్రం అంబేడ్కర్ విగ్రహాలను శుద్ధి చేసి దీపాలు పెడతామని చెప్పారు.

14వ తేదీన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను ఏ విధంగా అవమానించి, పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. బీజేపీ ఏ విధంగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని డీకే అరుణ పేర్కొన్నారు. అంతకు ముంది విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# వాటర్ బేస్ రొయ్యల కంపెనీలో గ్యాస్ లీక్

- పలువురికి అస్వస్థత - ఒకరి పరిస్థితి విషమం

**తోటపల్లిగూడూరు,(నెల్లూరు) ఏప్రిల్ 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న తోటపల్లి గూడూరు మండలంలోని అనంతవరం గ్రామ సమీపంలో వాటర్ బేస్ కంపెనీ ఉంది. ఆ కంపెనీ లో శనివారం ప్రాసెసింగ్ చేస్తు ఉండగా ప్రాసెసింగ్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్ అయింది. అది గమనించని టెక్నీషియన్లు తమ పనులలో నిమగ్నమై ఉండగా ప్రాసెసింగ్ ప్లాంట్లో పెద్ద ఎత్తున లీకేజీలు రావడం మొదలు పెట్టాయి. గ్యాస్ స్మెల్ గుర్తించిన ప్లాంట్లో పని చేస్తున్న కార్మికులు బయటకు పరుగులు తీశారు. గ్యాస్ లీకేజీలను అదుపు చేసేందుకు ఎంత ప్రయత్నించినా టెక్నీషియన్‌లా వల్ల సాధ్యం కాలేదు. ఇంతలో వాటర్ బేస్ కంపెనీ అధికారులు మెయిన్ టెక్నీషియన్లు ఆ అమ్మోనియా గ్యాస్ లీకేజీలను ఆపేందుకు విశ్వప్రయత్నం చేశారు. కాన అప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది. ఈ గ్యాస్ లీకేజీ వల్ల సుమారు ప్రాసెసింగ్ ప్లాంట్‌లో పని చేస్తున్న 9 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మరో వ్యక్తి పూర్తిగా ఆ గ్యాస్ ఊపిరితిత్తుల్లోకి వెళ్లడంతో ప్రాణాపాయ స్థితిలో నెల్లూరులోని ఓ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మొదట ప్రాసెసింగ్ ప్లాంట్‌లో గ్యాస్ లీకేజీ విషయం కొంత మంది కార్మికులు ఆ ప్లాంట్‌లోనే ఉన్న ఒక టెక్నీషియన్‌కు చెప్పినా ఆ టెక్నీషియన్ అదేం కాదు మీ పనులు మీరు చేయండి ఆ వాసన మామూలుగానే వస్తు ఉంటుంది అని కార్మికులకు తెలపడంతో వారు ఆ టెక్నీషియన్ మాటలు నమ్మి అమ్మోనియా గ్యాస్ లీకేజీ విషయాన్ని కార్మికులు పక్కన పెట్టి వారి పనులలో వారు నిమగ్నమయ్యారు. అయితే కొంత సమయానికి కొద్దిగా లీకేజీ వస్తున్న గ్యాస్ కాస్త మెల్లమెల్లగా ఎక్కువ కావడంతో అది గమనించిన కార్మికులు ప్రాసెసింగ్ ప్లాంట్ నుంచి బయటకు పరుగులు తీయడం మొదలు పెట్టారు. ఆ వాటర్ బేస్ కంపెనీలో పని చేస్తున్న వందలాది మంది కార్మికులు ప్రాసెసింగ్ ప్లాంట్ నుంచి బయటకి వస్తున్న కార్మికులను గమనించి ఏమి జరిగిందని మిగతా యూనిట్లలో పని చేస్తున్న కార్మికులు ప్రాసెసింగ్ యూనిట్‌లో చేస్తున్న కార్మికులను ప్రశ్నించారు. ప్రాసెసింగ్ ప్లాంట్‌లోకి వస్తున్న అమ్మోనియం గ్యాస్ పైపులు లీక్ అవుతున్నాయి. అప్రమత్తంగా ఉండాలని మిగతా కార్మికులకు వారు తెలిపారు. దాంతో మిగతా యూనిట్లలో పని చేస్తున్న కార్మికులందరూ హడావుడిగా బయటకు రావడం జరిగింది. తోటపల్లిగూడూరు మండలంలోని అనంతవరం గ్రామం సమీపంలో ఈ వాటర్ బేస్ కంపెనీ ఉంది. అయితే ఈ కంపెనీకి చుట్టు పక్కల 10 గ్రామాలకు పైగా ప్రజలు సుమారు 30 వేల నుంచి 40 వేల మంది ప్రజలు జీవనం సాగిస్తూ ఉంటారు. ఆ వాటర్ బేస్ కంపెనీలో ఏ చిన్న ప్రమాదం జరిగినా కంపెనీలో పని చేసే వారితో పాటుగా చుట్టు పక్కల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ప్రాసెసింగ్ ప్లాంట్‌లో జరిగిన అమ్మోనియా గ్యాస్ లీకేజీ ప్రమాదం వల్ల పది మంది శ్వాస ఆడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉన్నారు.



13- 4pg6exHMNWJQE.qxd:13- 4pg6exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1



# రైతులకు శాపంగా మారుతున్న సోలార్ ఉత్పత్తి కేంద్రాలు



## ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకుడు వి.రాంభూపాల్

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)** సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా మారనున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా...వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నాడు సదస్సు జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో ఆదానికి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. ఒకవేళ కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. రాజస్థాన్‌లో ఈ రకంగా ఏర్పాటైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపై పరిశీలన జరుపగా ఉష్ణోగ్రతల్లో తేడాలున్నాయని తెలిసిందని వివరించారు. ఇక్కడా అటువంటి వాతావరణ మార్పులొస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పవని తెలిపారు. ఇవి చాలావన్నట్టు పంప్డ స్టోరేజీ పద్దతుల్లో నీటి వసతివున్న చోట ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అతి తక్కువగా నీటి వసి ఉన్న అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతుండటం గమనార్హమన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లను వీటికి వినియోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఇప్పటికే ఏర్పాటైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లబించిన దాఖలాలుల కూడా లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్.ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, , సువర్ణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గిరిప్రదక్షణ



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శనివారం చైత్రమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను అధికారులు అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

- సింహవాహనంపై ఆదిదంపతులు:

సకల లోకాలనేలే ఆదిదంపతులు శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు సింహవాహనంపై నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. దుష్టసంహారం కోసం శ్రీ అమ్మవారి వాహనమై, సకలమృగాలకు రాజైన సింహవాహన సేవను సాయం సంధ్యాకాలంలో నిర్వహించారు. ముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రత్యేకపూజలనంతరం చూడముచ్చటగా సిద్దం చేసిన వాహనంపై మంత్రయుక్తంగా వేంచేపు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను రావణవాహనం ప్రారంభమై కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగం చౌక్, మెయిన్‌బజార్ ల మీదుగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో సాగుతుండగా అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు. భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు.

- నేడు పూర్ణాహుతి :

ఏప్రిల్ 13 ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల చైత్రమాస బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అనంతరం ధాన్యకోటోత్సవం, వసంతోత్సవం, అవభృథోత్సవం (పవిత్ర కృష్ణానదిలో), మూకబలి, ధ్వజావరోహణం జరుగుతాయన్నారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లు ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్ళి పవిత్ర కృష్ణానదిలో నదీవిహారం చేస్తారన్నారు.

- పలువురు భక్తుల విరాళాలు :

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎం శ్రీనివాసరావు తమ కుటుంబీకులతో కలిసి రు.1లక్ష 1వెయ్యి, 116లను ను విరాళంగా శనివారం ఆలయాధికారులకు అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన కె విష్ణు వర్ధన దేవి రు1లక్ష విరాళం, హైదరాబాద్‌కు చెందిన వి శ్రీనివాస్ 1లక్ష 1వెయి, 116ల విరాళం అందించారు.

# రాజంపేట నియోజవర్గ నేతలతో సిఎం భేటీ

### జగన్మోహన్ రాజును అభినందించిన చంద్రబాబు



**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ఉమ్మడి కడప జిల్లా పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రాజంపేట నియోజకవర్గ పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న అనంతరం ఇక్కడే విశ్రాంతి తీసుకున్నారు. ఉదయం టిటిడి అతిధి గృహంలో పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చెమట్టి జగన్మోహన్ రాజు సీఎంను కలిశారు. రాజంపేట నియోజకవర్గం లో పార్టీ పరిస్థితులను వివరించారు. అనంతరం ఈ ఆర్గమని ముఖ్య నాయకులు కలిసి ఎందుకు వేచి ఉన్నారని సీఎం వివరించడంతో ఆయన ఒకే అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, ఎద్దుల విజయసాగర్, రాజంపేట మండల గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు టీ.లక్ష్మీనారాయణ ఇంకా పలువురు నాయకులు కలిశారు. పలు సమస్యలను సీఎంకు వివరించారు. పరిపాలనా పరమైన సమస్యల పరిష్కారానికి అక్కడే ఉన్న కడప కలెక్టర్ శ్రీధర్ కు పరిశీలించాలని ఆదేశించారు.

# అపచారం వెనుక నిర్లక్ష్యమెవరిదీ?

### - వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో భద్రత సిబ్బంది లోపం

### - భక్తుల నిశిత తనిఖీల్లో డొల్లతనం,పాదరక్షలతో ఆలయ మహద్వారంవద్దకే


## -13మంది భద్రత సిబ్బంది సస్పెన్షన్

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** 'ఎద్దు ఈనిందంటే గాట్లో కట్టేయండి"అనే రీతిలో ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుమల ఆలయంలో భద్రత విభాగం పనితీరు తయారైంది. మూడంచెల్లో అత్యంత జాగ్రత్తతో భక్తులను నిరంతరం నిశితంగా తనిఖీలు చేసి పంపుతున్నామనే భుజాలు ఎగరేసే భద్రత సిబ్బంది అప్పుడప్పుడు నిర్లక్ష్యంగా ఉంటుండటంతో అపచారాలు, పొరబాట్లు జరిగిపోతుంటాయి. ఇప్పటికే పలుమార్లు భక్తులు రకరకాలుగా టిటిడి నిబంధనలు ఉల్లంఘించి ఆలయంలోనికి నిషేధ వస్తువులతో చుట్టేస్తుండటం జరిగిపోతోంది. గత రెండేళ్ళక్రిందట తెలంగాణ భక్తుడు ఏకంగా సెల్‌ఫోన్‌తో ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభం,బంగారువాకిలి, ఆనందనిలయం పూర్తిగా వీడియోతీసి పెద్ద సంచలనం రేకెత్తించిన ఘటన విదితమే. ఆ భక్తుడు చిత్రీకరించిన ఆనందనిలయాన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసేవరకు గానీ గుర్తించలేకపోయారు. మరీ ఏకంగా 2023లో ఆలయం పరిసరాల్లో డ్రోన్ కెమెరా షూటింగ్ కలకలం రేపింది. ఇలా వరుసగా తప్పిదాలు చోటుచేసుకుంటున్నా టిటిడి నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉందా?అనే అనుమానాలు భక్తులు వ్యక్తంచేస్తున్నారు. మూడునెలల క్రిందట ఏకంగా మద్యం సీసాలతో, మాంసాహార భోజనాలతో తిరుమలకు చేరుకుని భుజించడం తెలిసిందే. నెలన్నరక్రిందట ఓ భక్తుడు ఏకంగా సెల్‌ఫోన్‌తో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో తనిఖీలు దాటుకుని ఆలయంలోపల పడికావలి వరకు రావడం, అక్కడ సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం ,చివరకు మీడియా సమాచారంతో పట్టుకోవడం విదితమే. ఇలా వరుసగా భద్రత లోపాలు తెలుస్తున్నా విమానాశ్రయం తరహా తనిఖీలు చేస్తున్నా తప్పించుకుని రావడంలో నిర్లక్ష్యం ఎవరిదనేది పసిగట్టలేకపోతుండటం అడుగడుగునా చోటుచేసుకున్న నిర్లక్ష్యమేగా తెలుస్తోంది. ఇంకా టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగంలో తిరుపతి,తిరుమలలోనే ఏళ్లతరబడి తిష్టవేసిన సిబ్బంది ఉండటం, హోంగార్డులు సెక్యూరిటీ గార్డులుగా నియమితులై ఇష్టానురీతిలో వ్యవహరిస్తుండటం వీటన్నిటికీ ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. భక్తులు చేతికి ఎలక్ట్రానిక్ గడియారం ధరించి ఉన్నా తీసేసే భద్రత సిబ్బంది తాజాగా ఎంతో పవిత్రమైన శనివారం రోజు మహారాష్ట్రకు చెందిన ముగ్గురు భక్తులు శ్రీవాణి బ్రేక్‌లో ఏకంగా పాదరక్షలు ధరించి వచ్చారు.

# భూమన నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి, ట్రస్ట్ బోర్డు మెంబర్ గా రాజీనామా చేస్తా

### టిటిడి గోశాలపై అసత్య ప్రచారం - మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)** తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన టి టి డీ గోశాలలో ఆవులు చనిపోయినట్లు వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, గోశాల లో 100 ఆవులు చనిపోయినట్లు టీటీడి మాజీ చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి, ట్రస్ట్ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తానని మడకశిర ఎమ్మెల్యే , టీటీడీ సభ్యుడు ఎమ్మెస్ రాజు సవాల్ విసిరారు. భూమున కరుణాకర్ రెడ్డి గోశాలకు వస్తే ఏ విధంగా గోశాలలో ఆవులు గురించి ఎలాంటి శ్రద్ధ తీసుకునేది, జియో ట్యాగ్ గురించి, జనన మరణ రికార్డుల గురించి తెలియజేస్తామన్నారు. శనివారం అనంతపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక భక్తులు ఉన్న టీటీడీ ని అప్రదిష్ట పాలు చేసే విధంగా భూమన అసత్య ప్రచారం చేశారు అని వెల్లడించారు. వైసీపీ హయాంలో టిటిడి చైర్మన్గా ఉన్న భువన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి హయాంలో కొట్లాది రూపాయల దర్శనం టికెట్లను అమ్ముకున్నారని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆదాయ వనరుగా చేసుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ ఉన్నప్పుడు



తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అప్రదర్శన పాలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు, టీటీడీ ట్రస్ట్ చైర్మన్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి భక్తుల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భువన కరుణాకర్ రెడ్డి ప్రస్తుతం టీటీడీ గోశాలపై గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎక్కడో చనిపోయిన గోవులను... టీటీడీ గోశాలలో చనిపోయినట్లు తప్పుడు ప్రచారం చేశారని, ఆ ఫోటోలు చూస్తే అర్థం చేసుకోవచ్చు అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి చూపించిన ఫోటోలు టీటీడీ గోశాలలో ఉన్న గోవులు ఫోటోలు కావు అన్నారు. పరిశుభ్ర వాతవరణంలో టీటీడీ గోశాలలో ఆవులు ఉన్నాయి అని ఆయన వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో ఉన్న ఆవులకు జియో టాగ్ లేవని భూమన కరుణాకర్ రెడ్డి చెబుతున్నాడని,గోవులకు జీయో ట్యాగ్ ఉందో లేదు భూమన వస్తే చూపిస్తాం అన్నారు.మూడు నెలలో 20 నుంచి 25 గోవులు మాత్రమే చనిపోయాయి. వృద్ధాప్యము, అనారోగ్యము, ప్రసవం తదితర కారణాల వల్ల ఆవులు చనిపోయి ఉంటాయని ఆయన తెలిపారు. ఒంటి మిట్ట సీతారాముల కళ్యాణోత్సవాన్ని డైవర్ట్ చేసేందుకే భూమన కరుణాకర్ రెడ్డి ఈ విధంగా ఆరోపణలు చేశారు అని ఎమ్మెస్ రాజు దుయ్యబట్టారు. తిరుమల కొండపై గతంలో భూమన కరుణాకరరెడ్డి అనేక ఆరోపణలు చేశారు అని,భూమనకు వేంకటేశ్వర స్వామి పై భక్తి లేదు అని ఆయన ఆరోపించారు. చిత్తూరు వైసీపీ నాయకులకు ఎర్ర చందనం, టీటీడీ ఆదాయ వనరులుగా గతంలో ఉపయోగించుకున్నారని,టీటీడీ పై వైసిపి నాయకులు నిత్యం కుట్రలు చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

# కూతురును కడతేర్చిన తల్లి అరెస్ట్ : డిఎస్పీ బి.ప్రసాద్

## సిఐ, ఎస్ఐ సహా సిబ్బందికి ఎస్పీ అభినందనలు

**చంద్రగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మాట వినని కుమార్తెకు మరణశిక్ష విధించిన తల్లి ఉదంతం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నరశింగాపురంలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం డిఎస్పీ బేతపూడి ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ రామచంద్రాపురం మండలం, నెత్తకుప్పంకు చెందిన అజయ్, నరశింగాపురం, గాండ్లవీధికి చెందిన చింతగుంట సుజాత పెద్ద కుమార్తె చింతగుంట నిఖిత (16) బాలిక ఇద్దరూ ప్రేమించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చడంతో తల్లి ఫిర్యాదు మేరకు గతంలో నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. అయితే గత కొద్ది రోజుల క్రితం నిందితుడు బెయిల్‌పై విడుదల కావడంతో నిఖిత అతడిని కలుస్తున్నట్లు అనుమానించిన సుజాత తన ఇంట్లో బాలికను కొట్టి, ఊపిరి అందకుండా చేసి హత్య చేసినట్లు తెలిపారు. బాలిక మృతి చెందడంపై గ్రామంలో పలురకాలుగా అనుమానాలు వ్యక్తం కావడంతో విఆర్ఓ ఎం.అశోక్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ పర్యవేక్షణలో సిఐ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ అనిత, సిబ్బంది గోపి, పురంధర్, మునిరత్నం, రవిప్రకాష్ (సిసిఎస్) దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బాలిక మృతిపై గత మూడు రోజులుగా దర్యాప్తు తీవ్రతరం కావడంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుసుకున్న నిందితురాలు సుజాత చంద్రగిరికి చెందిన టిడిపి నాయకుడు సక్కుర్ ధనంజయ రెడ్డిని సంప్రదించి తన కుమార్తె అన్యకులస్థుడిని ప్రేమించినట్లు వివరించింది. దీంతో తాను ఎంత వారించినా తన మాట వినకపోవడంతో ఆవేశాన్ని అదుపుచేసుకోలేక తన కుమార్తెను తానే ఊపిరి అందకుండా చేసి చంపేసినట్లు తెలియజేసింది. దీనిపై పోలీసులకు సమాచారం అందజేసి నిందితురాలిని అప్పగించడంతో పూర్తి స్థాయిలో విచారణ జరిపినట్లు తెలిపారు.

తన కుమార్తె మరణాన్ని సహజ మరణంగా చిత్రీకరించేందుకు యత్నించి విఫలమైన సుజాత ఎట్టకేలకు నేరం అంగీకరించి పోలీసులకు లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతికి చింతిస్తున్నా..

### - ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్యకన్నుమూశారని తెలిసి చింతించానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు."ఎక్స్" వేదికగాను రామయ్య మరణానికి సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య గారు పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య గారు, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య గారికి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు.

రామయ్య గారు స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడంతోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాము.

"వనజీవి రామయ్య గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# నిద్రావస్థలో టిటిడి భద్రత సిబ్బంది

### - కాంగ్రెస్ నేత చిట్టిబాబు

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ భద్రతలో టిటిడి విజిలెన్స్ విభాగం నిద్రావస్థలో ఉందని, అనేక తప్పిదాలు జరిగిపోతున్నాయని తిరుపతి సిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలిపారు. భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సింది పోయి నామమాత్రంగా విధులు నిర్వహిస్తుండటంతో పాదరక్షలతో ఆలయంలోనికి చేరుకునేందుకు భక్తులు రావడం నిదర్శన మన్నారు.పాదరక్షలతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుండి ఆలయ మహద్వారం వరకు వచ్చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుచోట్ల తనిఖీల్లో పాదరక్షలు గుర్తించకపోవడం వెనుక నిర్లక్ష్యం అని మండిపడ్డారు. ఖద్దరు చొక్కాలతో నాయకుల్లా కనిపిస్తే వారివైపు కన్నెత్తికూడా చూడకుండా సిబ్బంది ఉండటం తేటతెల్లమైందన్నారు. పాదరక్షలతో వచ్చిన భక్తులు వారు చేసిన తప్పులుతెలిసేలా తిరిగి వెనక్కు పంపకుండా ఆలయంలోనికి అనుమతించడం దేనికి కారణమన్నారు. తప్పుచేసిన భక్తులకు పవిత్రతకు భంగం కలిగించామనే పశ్చాత్తాపం కలిగించాలన్నారు.ఈ తప్పిదాలకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని చిట్టిబాబు డిమాండ్ చేశారు.భద్రత అధికారులు దారుణంగా విఫలమయ్యారని అన్నారు.

# విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం నిర్వహణ ప్రైవేటుకు :ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల పొడవైన నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతి వనంను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో జిల్లా యంత్రాంగం నిర్వహించాలని యోచిస్తోంది.త్వరలో దీనిలో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. అంబేద్కర్ స్మృతి వనం అభివృద్ధికి త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నట్లు ఆయన చెప్పారు.అత్యంత పర్యాటక ఆకర్షణీయంగా అంబేద్కర్ స్మృతి వనం రూపొందుతుందన్నారు.ఇప్పటికే పర్యాటకుల నుంచి మంచి స్పందన ఉందన్నారు. ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం, నదీ తీరం, కాలువ గట్లుతో పాటు ఇతర పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా, కృష్ణానదిలో బోట్ హౌస్, తేలియాడే రెస్టారెంట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో వ్యవసాయం, ఉద్యానవన ప్రదర్శనలు, సముద్ర ఆహార ఉత్సవాన్ని నిర్వహిస్తామని శ్రీ లక్ష్మీశ శుక్రవారం మీడియాకు తెలిపారు.

అంబేద్కర్ స్మృతి వనంలో థియేటర్, వాణిజ్య సముదాయం, పుస్తక దుకాణాలు, ఆడిటోరియం, ఫుడ్ కోర్టు మరియు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని లక్ష్మీశ తెలిపారు.

# కాపవరంలో విద్యుత్ షాక్ తో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 12( ప్రభాతవార్త):** రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కాపవరం గ్రామ సమీపంలోఉన్న సూర్య మహాలక్షి ్మ రైస్ మిల్లు లో శనివారంఉదయం ధాన్యం లోడ్ చేసే కన్వర్టర్ బెల్ట్ తీసుకెళ్తుండుగా ప్రమాదవశాత్తు 11కేవి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. జాజుల వెంకన్న , ఆకుల నాని , బర్ల సత్యనారాయణ మృతి చెందినట్లు వెల్లడించారు.ఈ విషయం తెలియగానే ఎమ్మెల్యే బలరామకృష్ణ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని తెలియజేస్తూ , మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా ఆ కుటుంబాలకు అన్ని విధాల భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరఫునుంచి మృతుడు కుటుంబానికి ఒక్కొక్కరికి రూ 5లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, అలానే రైస్ మిల్ యాజమాన్యం ద్వారా బాధితు కుటుంబాలకు ఒక్కొక్కరికిరూ 15 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పెద్దల సమక్షంలో నిర్ణయించడం జరిగింది.

### నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడిన రచయిత విశ్వమోహన్

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడిన నిజాయితీ గల రచయిత కొమ్మిరెడ్డి విశ్వమోహన్‌రెడ్డి అని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. జనసాహితి సంస్థ ఆధ్వర్యంలో విశ్వమోహన్‌రెడ్డి రచనలు, జీవిత విశేషాలపై జ్వాలాశిఖ విశ్వమోహన్ పేరు న ప్రచురించిన పుస్తకాన్ని జనసాహితి ప్రధాన కార్యదర్శి అరుణ, శివప్రసాద్ ఆవిష్కరించారు.

## దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతానికి ఎన్నికల సంస్కరణలు అవసరం-సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్



**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతానికి ఎన్నికల సంస్కరణలు అవసరమని ప్రముఖ అభ్యుదయ వాది, ఉద్ఘాటించారు. శనివారం విజయవాడలోని సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు చెన్నుపాటి దివాకర్ బాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో "భారతదేశంలో భాగస్వామ్య ప్రజాస్వామ్యం బలోపేతం కోసం ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత" అనే అంశంపై ప్రశాంత్ భూషణ్ ఉపన్యాసించారు. భారత రాజ్యాంగానికి పునాది ప్రజాస్వామ్యమని, కానీ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం మన దేశ రాజ్యాంగ లక్ష్యాల సాధనలో వెనుకబడిందని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు వారిని ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాకుండా వారి వ్యక్తిగత ఆశక్తుల కోసం మాత్రమే పనిచేస్తు చిన్నారని విమర్శించారు. ఎన్నికల్లో పోలయిన ఓట్లలో ఒకరికి 49 శాతం ఓట్లు వచ్చి ఇంకొకరికి 51 శాతం ఓట్లు వస్తే ఆ 49 శాతం ప్రజల ఓట్లు పొందిన వ్యక్తికి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యమూ లేదన్నారు. ధనం, అధికారం అనే చట్రంలో ఇరుక్కొని ఓటేస్తున్నారు.

# సిఎం చంద్రబాబు పేరుపై నకిలీ సిఫారస్ లేఖలు సృష్టించిన కోఆపరేటివ్ ఉద్యోగిపై క్రిమినల్ కేసు నమోదు

**గుత్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** తాను చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చినట్లుగా సిఫారస్ లేఖలను ఉన్నతాధికారులకు అందించి ఓ కో ఆపరేటివ్ ఉద్యోగి రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను బురిడీ కొట్టించి పోలీసుల పాలు అయిన సంఘటన వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు కేంద్రంగా గుత్తి సబ్ డివిజన్‌లో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా సి.సతీష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన పరిధిలో గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, తదితర మండలాల్లోని కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, సొసైటీలను ఆయన పర్యవేక్షిస్తారు. ఆయన తన విధులకు గైర్హాజరు అవుతూ లాభాలు వస్తాయంటూ ఉద్యోగులను నమ్మించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన ఆయా శాఖల్లో పలువురు ఉద్యోగులను షేర్ మార్కెట్ పట్ల ఆకర్షితులను చేసి లాభాలు వస్తాయంటూ నమ్మబలికాడు. నమ్మిన పలువురు ఉద్యోగులు లక్షలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టి మోసపోయారు. ఒకవేళ ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి నిరాకరిస్తే, వారిపై జిల్లా అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసేవాడు. విసిగి వేసారి పైన ఉద్యోగులు పలువురు అతనిపై రాష్ట్రస్థాయిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైఎస్ఆర్సీపి కుట్ర

### - ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వైఎస్ జగన్‌మోహనరెడ్డి డైరెక్షన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రకు పాల్పడుతోందని, తప్పుడు ప్రచారాలతో టిటిడి గో మరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్యానికి రంగులు అద్దుతున్నారని ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. శనివారం జగ్గయ్యపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అదో నల్లరాయి దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామి వారిపై అనేక విమర్శలు, నిందలు వేసిన కరుణాకర్‌రెడ్డిని జగన్‌రెడ్డి టిటిడి చైర్మన్‌గా గతంలో నియమించారని ఆరోపించారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఏనాడైనా జగన్‌రెడ్డి సతీసమేతంగా శ్రీస్వామివారిని దర్శించుకున్నారా, టిటిడి సంప్రదాయాలను పాటించి రిజిష్టర్‌లో సంతకం చేశారా అంటూ ప్రశ్నించారు.

13-4Pg5exHMNWJQE.qxd:13-4Pg5exHMNWJQE.qxd 1/1/02 5:45 AM Page 1



### చంద్రుడిపై మానవ వ్యర్థాల తొలగింపునకు ఐడియా ఇవ్వండి..

# రూ.25 కోట్ల ప్రైజ్‌మనీ పట్టుకెళ్లండి: నాసా

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** చంద్రుడిపై దాగి ఉన్న పలు విషయాలను తెలుసుకునేందుకు చాలా దేశాలు యేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. దాదాపు 50 యేళ్లుగా అమెరికా అంతరిక్ష సంస్థ నాసా (ఎన్ఎఎస్ఎ) జాబిల్లిపై తమ వ్యోమగాములను పంపుతోంది. దీంతో అక్కడ మానవ వ్యర్థాలు కుప్పగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే నాసా ఓ ఆఫర్ ప్రకటించింది. వాటిని తొలగించేలా లేదా రీసైక్లింగ్ చేసేలా వినూత్న పరిష్కారం చెబితే మూడు మిలియన్ డాలర్ల (దాదాపు 25 కోట్లు) నజరానా అందిస్తామని తెలిపింది. నాసా 1969 నుంచి 1972 మధ్య కాలంలో అపోలో మిషన్ ద్వారా వ్యోమగాములను చంద్రుడిపై పరిశోధనల కోసం పంపించింది. ఆరుసార్లు విజయవంతంగా మిషన్ల ల్యాండింగ్స్ జరిగాయి. వ్యోమగాములు పరిశోధన కోసం జాబిల్లి నుంచి కొంత నమూనా తీసుకువచ్చాయి. అయితే లూనార్ మాడ్యూల్‌లో




నిల్వ ఉంచే పరిమితిని దృష్టిలో ఉంచుకున్న వ్యోమగాములు అనవసరమైన వస్తువులను బయటకు విసిరేసి వచ్చారని నాసా తాజాగా తెలిపింది. వీటిలో మానవ వ్యర్థాలే అధిక మొత్తంలో ఉన్నట్లు వెల్లడించింది. వీటిని చిన్నచిన్న బ్యాగుల్లో ఉంచి జాబిల్లిపై పడేసి వచ్చారని తెలిసింది. ఇలా మొత్తం 96 సంచుల వ్యర్థాలు చంద్రుడిపై ఉన్నాయి. వాటిని అక్కడి నుంచి తొలగించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకున్న నాసా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. లూనార్ సైకిల్ ఛాలెంజ్ పేరిట దీన్ని ప్రారంభించింది. వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఉపాయాలు ఇవ్వాలంటూ ఆహ్వానంపలికింది. ఈ ఛాలెంజ్‌లో గెలిచిన వారికి 3మిలియన్ డాలర్లు అందజేస్తామని ప్రకటించింది. చంద్రుడిపైనే కాక అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు తాము ఉపయోగించిన వస్తువులను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగిస్తుంటారు. అక్కడ ఉండే మానవ సంబంధిత వ్యర్థాలను నిర్మూలించాలన్నా, తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నా సవాళ్లతో కూడుకున్న అంశం. ఈ కోణంలోనూ ఆలోచించిన నాసా తాజాగా ప్రకటన చేసింది. భవిష్యత్తులో చందమామపైకి మానవులను తీసుకెళ్లడం, అక్కడ వారి జీవన విధానాన్ని పెరుగుపరచడంలో ఇప్పుడు ఇచ్చే ఐడియా ఎంతో కీలకమవ్వనున్నట్లు తెలుస్తోంది.



## సుప్రీం తీర్పుపై కేరళ గవర్నర్ అసహనం

**తిరువనంతపురం, ఏప్రిల్ 12:** శాసనసభ ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి నుంచి గవర్నర్ వరకు నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిని న్యాయవ్యవస్థ మితిమీరిన జోక్యంగా ఆయన అభివర్ణించారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన సభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించాలా?వద్దా? అనేది పూర్తిగా పార్లమెంట్ పరిధిలోని విషయమని, ఇది ఏ మాత్రం కోర్టుల పరిధిలోని అంశం కాదని ఆర్లేకర్ పేర్కొన్నారు."బిల్లులపై గవర్నర్ ఎంత కాలపరిమితిలోపు నిర్ణయం తీసుకోవాలి? అనేది రాజ్యాంగంలో లేదు. ఒక వేళ సుప్రీంకోర్టు ఈ కాలపరిమితిని నిర్దేశిస్తే, అది రాజ్యాంగ సవరణకు సమానం అవుతుంది. కానీ కోర్టు అలా చేయడానికి వీలులేదు. ఇది పార్లమెంట్‌కు మాత్రమే ఉన్న అధికారం. సుప్రీంకోర్టు ఆ అధికారం లేదు! సుప్రీంకోర్టు తమిళనాడు, కేరళ సమస్యలు భిన్నమైనవని ఆయన అన్నారు. ఏదేమైనా ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు పంపించకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు."రాజ్యాంగ సవరణలు న్యాయవ్యవస్థ చేస్తుంటే, శాసన సభ, పార్లమెంట్‌లు ఎందుకు? ఇలాంటి అంశాల్లో సవరణలు చేయాలంటే పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉండాలి. అలాంటిది ఇద్దరు న్యాయమూర్తులకు రాజ్యాంగాన్ని మార్చేంత అధికారం ఉంటుందా? ఇది పూర్తిగా న్యాయపరమైన అతిక్రమణ. కోర్టు తీర్పుల్లో జాప్యం ఎందుకు? బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. కానీ అది కేవలం కార్యనిర్వాహక వర్గానికి మాత్రమే పరిమితమైంది కాదు. హైకోర్టులు, సుప్రీంకోర్టులు ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయమూర్తుల వద్ద ఈ జాప్యాలకు తగిన కారణాలు ఉన్నట్లే, గవర్నర్‌లకు కూడా తగిన కారణాలు ఉంటాయి. దానిని అందరూ అంగీకరించాల్సిందే అని ఆర్లేకర్ అన్నారు. గవర్నర్లు బిల్లులు ఆమోదించడానికి తగిన కాలపరిమితి ఉండాలని ప్రజలు భావిస్తే, దానిని పార్లమెంట్‌లో చర్చించి, తరువాత మాత్రమే అమలు చేయాలని ఆర్లేకర్ అన్నారు. ఇది చారిత్రాత్మకం. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు చర్య తీసుకోవడానికి గడువువిధిస్తూ సుప్రీంకోర్ట్ ఆదేశించడాన్ని రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ సమర్థించారు. సుప్రీం తీర్పు సమాఖ్యవాదానికి ఎంతో మంచిదని, చరిత్రాత్మక తీర్పు అని కొనియాడారు. సుప్రీంకోర్ట్ తాజాతీర్పుతో, డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి అది పెద్దవిజయం లభించింది. దేశంలో మొదటిసారి గవర్నర్ ఆమోదం లేకుండానే 10 బిల్లులు చట్టంగా మారాయి.



## కథక్ కళాకారిణి కుముదిని కన్నుమూత

**అహ్మదాబాద్, ఏప్రిల్ 12:** ప్రముఖ కథక్ కళాకారిణి కుముదిని లఖియా 95వ ఏట కన్నుమూసారు. శనివారం ఉదయం అహ్మదాబాద్‌లో ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుముదిని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 1930లో జన్మించారు. ఈ నృత్యకళారూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 1967లో అహ్మదాబాద్‌లో కదంబ సెంటర్‌ఫర్ డ్యాన్స్ సంస్థను స్థాపించారు. ఇందులో ఆమెచేసిన కృషికిగాను 2025లో భారత ప్రభుత్వం ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించింది. అంతకుముందే పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డునుకూడా అందుకున్నారు.

## 21న భారత్‌కు అమెరికా ఉపాధ్యక్షుడు రాక

### ఆయనతోపాటే ఎన్ఎస్ఎ మైఖేల్ వాల్ట్జ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్ట్జ్ ఈనెల 21న భారత్‌కు రానున్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుదేశాలపై ప్రతీకార సుంకాలు విధించి, వాణిజ్య యుద్ధం ప్రారంభించిన నేపథ్యంలో, ఈ ఇరువురు నేతలు భారత్‌కు రానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాన్స్‌కు మోదీ విందు ఏర్పాటుచేస్తారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు వాల్ట్జ్ ఇద్దరూ వేర్వేరుగా భారత్‌లో పర్యటించనున్నట్లు అమెరికా వర్గాలు చెబుతున్నాయి. వాన్స్ తన కుటుంబంతో కలిసి ప్రైవేట్‌గా భారత్‌లో పర్యటన చేయనున్నారు. వాన్స్ భార్య చిలుకూరి ఉష తెలుగు మూలాలున్న అమెరికన్. ఆమె ప్రస్తుతం అమెరికన్ సెకండ్ లేడీగా ఉన్నారు. వారు తమ పిల్లలతో కలిసి వేసవి కాలంలో సిమ్లా, హైదరాబాద్, జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారని సమాచారం. అయితే వాన్స్‌ది ప్రైవేట్ పర్యటన అయినప్పటికీ భారత ప్రధాని నరేంద్ర మోదీ, వారిని విందుకు ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం. 21నుంచి 23 వరకూ వాల్ట్జ్‌ది మాత్రం పూర్తిగా అధికారిక పర్యటన ఆయన ప్రధాని మోదీతో కలిసి ఇండో పసిఫిక్ భద్రతతో సహా పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. అలాగే హై టెక్నాలజీ, ఖనిజాలు, ఎగుమతులు మొదలైన రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. ఈనెల 22 నుంచి రెండు రోజుల పర్యటన కోసం వాన్స్, వాల్ట్జ్ ఇద్దరూ సౌదీ అరేబియాకు వెళ్లనున్నారు. అయితే అంతకు ముందే వారిద్దరూ భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉంది. వాల్ట్జ్ ఎన్ఎస్ఏ అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌లతోనూ చర్చలు జరిపే అవకాశం ఉంది. భారత్‌పై టారిఫ్‌ల భారం తగ్గిస్తారా?డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా మిగతా దేశాలన్నింటికీ 90 రోజుల పాటు టారిఫ్ రిలీఫ్ ప్రకటించారు. దీనితో అప్పటి వరకు భారీ నష్టాల్లో మునిగిపోయిన స్టాక్ మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. అయితే ఇదే సమయంలో చైనా, అగ్రరాజ్యం అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించి వాణిజ్య యుద్ధాన్ని మరింత ఉధృతం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ పర్యటనకు వాన్స్, వాల్ట్జ్‌లు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. బహుశా వాణిజ్య సుంకాల విషయంలో వీరు కీలక చర్చలు జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది.



## అణుఒప్పందంపై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, అమెరికా అడుగులు



**టెహ్రాన్, ఏప్రిల్ 12:** అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలకు తాను సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో న్యూక్లియర్ డీల్‌పై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, యుఎస్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తన అణు కార్యక్రమంపై అమెరికాతో న్యాయమైన ఒప్పందం చేసుకోవడానికే ఎదురుచూస్తోందని.. ఖమేనీ సన్నిహితుడు అలీ షమ్ఖానీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. కెమెరాల ముందు మాట్లాడుతూ, అందరికీ ప్రదర్శనలు ఇవ్వడానికి బదులు టెహ్రాన్ నిజమైన, న్యాయమైన ఒప్పందాన్ని కోరుతోందని ఆయన అన్నారు. ఇందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అమెరికాతో పరోక్ష చర్చల కోసం మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఇరాన్ తమ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిని ఒమన్‌కు పంపుతున్నట్లు షమ్ఖానీ వెల్లడించారు. ఈ విషయంలో వాషింగ్టన్ అసంబద్ధమైన డిమాండ్లను, సమస్యలు లేవనెత్త కుండా అనుకూలంగా వ్యవహరిస్తే.. అగ్రరాజ్యంతో కొత్త అణు ఒప్పందాన్ని కుదుర్చుకునే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం టెహ్రాన్ అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో ఇరాన్, అమెరికా శనివారం ఒమన్‌లో దౌత్యపరమైన చర్చ లు జరపనున్నాయి. ఈ చర్చలకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి, అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ నాయకత్వం వహించను న్నారు. ఈ నేపథ్యంలో అలీ షమ్ఖానీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ తమతో ప్రత్యక్ష చర్చలకు రావాలని అమెరికా కోరుతుండగా.. పరోక్ష చర్చలైతేనే తాము ముందుకు వస్తామని ఖమేనీ స్పష్టం చేశారు. అయితే ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సైనిక చర్యలుతీసుకోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇక ఇరాన్‌తో గతంలో అణు ఒప్పందం చేసుకున్న అమెరికా2018లో ట్రంప్ హయాంలోనే దాని నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

### బెంగాల్‌లో చెలరేగిన ఉద్రిక్తతలు

# ముగ్గురు మృతి, 110 మంది అరెస్టు

**కోల్‌కత్తా, ఏప్రిల్ 11:** వక్ఫ్ (సవరణ) చట్టంకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్‌లో మళ్లీ హింస చెలరేగింది. శుక్రవారం నుంచి కొనసాగుతున్న నిరసనలు మళ్లీ హింసాత్మకంగా మారాయి. శనివారం మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి రోడ్లను దిగ్బంధించారు. ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై నిరసనకారులు రాళ్లు రువ్వడంతో పరిస్థితి హింసాత్మకంగా మారింది. నిరసనలు ఉద్రిక్తతలకు దారితీసిన సంఘటనల్లో ఇప్పటివరకూ ముగ్గురు చనిపోయారని పోలీసులు ప్రకటించారు. ఘర్షణల్లో ఇద్దరు మృతిచెందగా కాల్పుల్లో మరొకరు మృతి చెందారని తెలిపారు. ఆందోళన కారులను అదుపు చేసేందుకు పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ హింసకు కారణమైన 110 మందికిపైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితి ఇప్పటికీ ఉద్రిక్తంగానే ఉందని, హింసాత్మక చర్యలు నెలకొంటున్న నేపథ్యంలో ముర్షిదాబాద్ జిల్లాలో పలు నిషేధాజ్ఞలు విధించామని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశామని అధికారులు తెలిపారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వ్యాప్తిచేస్తున్న వదంతులను పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఘర్షణల్లో గాయపడిన 10 మంది పోలీసులు ఓ యువకుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిందని, ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని, అయితే పశ్చిమబెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. మైనారిటీలు, వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. ఒకప్పుడు బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం కలిసి ఉండేవని, తర్వాత విభజన జరిగిందని అన్నారు. ఇక్కడే ఉండిపోయిన మైనారిటీలకు రక్షణ కల్పించడం మన బాధ్యతని, తాను ఉన్నంతకాలం వారిని, వారి ఆస్తులను రక్షిస్తానని చెప్పారు. కాగా, తాజాగా చోటుచేసుకున్న నిరసనలపై బెంగాల్‌లోని ప్రతిపక్ష బీజేపీ స్పందించింది. పరిస్థితిని అదుపు చేయడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విమర్శలు గుప్పించింది. దీన్ని అదుపులోకి తీసుకురావడానికి అవసరమైతే కేంద్రం సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని, సమాజంలోని ఇతర వర్గాల్లో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి దుష్టశక్తులు చేస్తున్న ప్రయత్నమని మండిపడింది.



## స్యూట్‌కేస్‌లో గర్ల్‌ఫ్రెండ్: జిందాల్ వర్సిటీ విద్యార్థి సాహసకృత్యం



**సోనిపట్(హార్యానా), ఏప్రిల్ 12:** ప్రేమించిన అమ్మాయిని కలవానుకున్న ఒక విద్యార్థి పెద్ద సాహసం చేసాడు. తన గర్ల్‌ఫ్రెండ్‌ను ఎవరికీ తెలియకుండా సూట్‌కేస్‌లో కూర్చోబెట్టి బాయ్స్ హాస్టల్‌కు తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. అయితే యాజమాన్యానికి అనుమానం వచ్చి సూట్‌కేస్ తెరవడంతో అసలు విషయం బయటపడింది. హార్యానాలోని సోనిపట్‌లో ఉన్న జిందాల్ యూని వర్సిటీకి చెందిన ఒక విద్యార్థి పెద్దసూట్‌కేస్‌తో హాస్టల్‌లోకి వచ్చాడు. అందులో ఏమున్నాయని సిబ్బంది అడిగితే దుస్తులు, వస్తువులు ఉన్నట్లు తెలిపాడు. ఆతడి తీరుపై అనుమానం వచ్చిన హాస్టల్ గార్డులు సూట్‌కేస్ తెరవాలనికోరగా నిరాకరించాడు. దీనితో వారు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి సూట్‌కేస్‌ను తెరిస్తే అందులోంచి ఒక అమ్మాయి బయటకు రావడంతో అవాక్కయ్యారు. ఈ సంఘటన మొత్తం మరో విద్యార్థి విడియోతీసి నెట్‌లో అప్‌లోడ్‌చేయడంతో వైరల్ అయింది. ఈ మధ్య సూట్‌కేసులు కూడా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయంటూ నెటిజన్లు ఛలోక్తులు విసురుతున్నారు.

## బిజెపి తమిళనాడు చీఫ్‌గా నైనార్ నాగేంద్రన్



**చెన్నై, ఏప్రిల్ 12:** బిజెపి తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌ఛుగ్‌లు ఈ మేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నికల వెనక కేంద్రమంత్రి అమిత్‌షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి, అన్నాడిఎంకెలు జట్టు కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడి ఎంకెలో ఉన్న ఆయన తర్వాత బిజెపిలో చేరారు. 2020 జూలై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరు సెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభుత్వ పాలన, ప్రజలతో మమేకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు ఉండటంతో అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు విశ్లేషకుల అంచనా. అన్నాడిఎంకె, బిజెపిలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

## చైనాను అతలాకుతలం చేసిన దుమ్ముతుపాను

### 693 విమానసర్వీసులు రద్దు

**బీజింగ్, ఏప్రిల్ 12:** చైనాలో బలమైన గాలులతో పాటు ఇసుక తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. దేశ ప్రజలంతా భయంతో విలవిల్లాడిపోతుండగా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. ఎక్కడ ఉన్న వాళ్లంతా అక్కడే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దంటూ ప్రజలకు సూచనలు జారీ చేసింది. అలాగే వందలాది విమాన సర్వీసులను, రైళ్ల రాకపోకలను రద్దు చేసింది. అంతేకాకుండా దేశంలో జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లు సహా ఇతర ముఖ్య కార్యక్రమాలను సైతం నిలిపి వేసింది. డ్రాగన్‌దేశంలో శనివారం రోజు ఉదయం నుంచే బలమైన గాలులు వీస్తున్నాయి. దీనికి తోడు ఇసుక తుఫాను కూడా వస్తుండటంతో దేశం అంతా అల్లకల్లోలంగా మారిపోతోంది. దేశ రాజధాని బీజింగ్‌లో అయితే పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. భారీ గాలులకు అనేక చెట్లు నేలకొరిగాయి. ఎత్తైన స్తంభాలు సైతం పడిపోయాయి. మనుషులు సైతం గాలికి కొట్టుకుపోతుండడం, తీవ్రంగా ఇసుక గాల్లో కలిసి మనుషులపైకి దూసుకొస్తుండడంతో అక్కడి సర్కారు అప్రమత్తమైంది. బీజింగ్, డాక్సింగ్‌లో మధ్యాహ్నం వరకే వందలాది విమాన, రైల్వే సర్వీసులను రద్దు చేసింది. ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తంగా 693 విమాన సర్వీసులను రద్దు చేసింది. అలాగే స్థానికంగా ఉన్న పార్కులను తాత్కాలికంగా మూసేశారు. అంతేకాకుండా ఫుట్‌బాల్ మ్యాచ్‌లు , ఇతర ముఖ్యమైన కార్యక్రమాలను సైతం నిలిపి వేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ గాలులు, ఇసుక తుఫాను ప్రభావం కొనసాగుతుండగా 75ఏళ్లలో ఎన్నడూ ఇంత శక్తివంతంగా గాలులు వీచలేదని సర్కారు చెబుతోంది. ముఖ్యంగా చైనా ఉత్తర, తీర ప్రాంతాల్లో ప్రమాదకర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజలు ఎక్కడ ఉన్నవారక్కడే ఉండాలని, బయటకు రావద్దని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఎలాంటి అత్యవసరం ఎదు రయినా అధికారుల సాయం తీసుకోవాలని చెప్పారు.

## పపువా న్యూగినియాలో భూకంపం: రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.2

**పోర్ట్‌మోర్స్‌బే, ఏప్రిల్ 12:** పపువా న్యూగినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.2గా నమోదైంది. శనివారం కోకోపో పట్టణానికి 115 కి.మీ. దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. దాదాపు ఒక నిమిషం పాటు భూమి కంపించిందని స్థానికంగా ఉన్న ఒక రిసార్ట్ నిర్వాహకుడు తెలిపారు. అయితే, తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. పపువా న్యూ గినియాలో భూకంపాలు సర్వసాధారణమే. అయినప్పటికీ ఈ ప్రకృతి విపత్తు కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇక, ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లలో 7.7 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. దీని కారణంగా ఒక్క మయన్మార్‌లోనే మూడువేల మందికిపైగా చనిపోయారు. వేల సంఖ్యలో గాయపడగా పలువురు గల్లంతయ్యారు.

## పాకిస్తాన్‌లో భూకంపం: జమ్ముకాశ్మీర్‌లోను ప్రకంపనలు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 12:** పొరుగుదేశం పాకిస్తాన్ లో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. పాక్ రాజధాని ఇస్లామాబాద్ సమీపంలో శనివారం మధ్యాహ్నం 1 గంట స్థానిక కాలమానం ప్రకారం సమయంలో భూప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి జమ్ము కశ్మీర్‌లోనూ భూమి కంపించింది.



## చట్టంచేసిన కేంద్రాన్నే ప్రశ్నించండి

### వక్ఫ్‌చట్టం బెంగాల్‌లో అమలుచేయం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 12:** వక్ఫ్‌చట్టం అమలు పరంగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి తన వైఖరిని స్పష్టంచేసారు. బెంగాల్‌లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన నేపథ్యంలో ఈస్పందన వచ్చింది. వక్ఫ్‌చట్టం మంగళవారంనుంచి అమ లులోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర మైనార్టీ వ్యవహారాలశాఖ నోటిఫికేషన్‌జారీచేసింది. దీనితో శనివారం బెంగాల్‌లోని ముర్షిదాబాద్, మాల్దా, సౌత్ 24 పరగణాలు, హుగ్లీజిల్లాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిరోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులుచేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీనితో 110 మందికిపైగా నిరసనకారులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసారు. ఈక్రమంలో మమతా ఎక్స్‌వేదికగా స్పందించారు. ప్రతిజీవితంఎంతో విలువైందని రాజకీయాలకోసం అల్లర్లకు పాల్పడవద్దని అలాంటి వారు సమాజానికే ప్రమాదకారులని అన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధికోసం మతాన్ని దుర్వినియోగంచేసేప్రయత్నాలుచేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగిపోవద్దని పిలుపునిచ్చారు. మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్య అని శాంతిసామరాస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. మీరంతా వ్యతిరేకిస్తున్న చట్టం చేసింది మేం కాదని, కేంద్రం అని మీకు కావాల్సిన సమాధానాలు అడగాల్సింది కేంద్రాన్ని అని స్పష్టంచేసారు. ఆ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయబోం అని సీఎం స్పష్టంచేసారు.



## రద్దీరోడ్డుపై గోవుకు రొట్టెవిసిరిన వ్యక్తికి ఢిల్లీ సిఎం క్లాస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** రాజధాని ఢిల్లీముఖ్యమంత్రి రేఖా గుప్తా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించిన వాహనదారుడికి గౌరవప్రదంగా క్లాస్ తీసుకున్నారు. ఆమె వెళుతున్న మార్గంలో ఒక వ్యక్తి రద్దీగా ఉన్న రోడ్డుపై ఆవుకు ఆహారం విసిరివేయడాన్ని చూసారు. దీనితో వెంటనే కాన్వాయ్ ఆపి ఆ వ్యక్తివద్దకు వెళ్లి మాట్లాడారు. తాను ముఖ్యమంత్రినని పరిచయం చేసుకున్న ఆమె ఇంకోసారి అలాచేయవద్దనిచేతులు జోడించి రిక్వెస్ట్ చేసారు. ఇలాంటి చర్యలవల్ల మూగజీవాలతో పాటు వాహనదారులకూ ప్రమాదమేనని చెప్పారు. ఈ విడియోను ఆమె స్వయంగా తన ఎక్స్‌ఖాతాలో షేర్‌చేసారు. శనివారం ఢిల్లీ వీధుల్లో వెళుతుండగా ఒక వ్యక్తి కారు లోనుంచి ఆవుకు రొట్టెముక్క విసరడంచూసా. వెంటనే కారు ఆపి ఆయనవద్దకువెళ్లా. ఇలాంటివిఇంకోసారి చేయొద్దనిచెప్పా. రొట్టె కేవలం ఆహారం మాత్రమే కాదు. మన సంస్కృతి సాంప్రదాయాలు విశ్వాసాలకు ప్రతీక. ఇలా రద్దీగా ఉన్న రోడ్లపైకి ఆహారాన్ని విసిరివేయడంవల్ల ముప్పు వాటిల్లుతుంది. వాహనదారులు, రోడ్లపైనడిచేవారికికూడాప్రమాదమే. ఆహారాన్ని ఇలా అగౌరవపరచకూడదని, జంతువులకు ఆహారం పెట్టాలనుకుంటే గోశాలల వంటిప్రాంతాలకువెళ్లండి అదే మన విలువలు, బాధ్యతలను చాటిచెబుతుంది. ఢిల్లీ వాసులందరికీ నా అభ్యర్థన ఒక్కటే. రోడ్లపై ఆహారానిన విసరొద్దు. మూగజీవులను ప్రేమించండి. మన సంస్కృతిని గౌరవించండి రహదారి భద్రతను పాటించండి అని సిఎం రేఖాగుప్తా రాసుకొచ్చారు. నగరంలోని హైదర్‌పుర్ ఫ్లై ఓవర్‌పై శనివారం ఈసంఘటన జరిగింద. ఇ సుమారు 15 నిమిషాలపాటు సీఎం తన కాన్వాయ్‌ను నిలిపేసి వాహనదారులతో మాట్లాడారు.

## ఏఎస్ఆర్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో 14న అంబేద్కర్ జయంతి వేడుకలు

### బీజేపీ జిల్లా అంబెడ్కర్ వేడుకల త్రీ మాన్ కమిటీ ఇంచార్జి రవికుమార్ పెనుమాక

పాడేరు, ఏప్రిల్12,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా ఈ నెల 14వ తేదీన ఘనంగా నిర్వహించటకు బీజేపీ కేంద్ర రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు ఆదేశాలు మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మఠం శాంతకుమారి ఆదేశాలు మేరకు ఏఎస్ ఆర్ జిల్లాలో, రంపచోడవరం, అరకు వేలి పాడేరు లో 13 తేదీ రేపు సాయంత్రం అన్ని బూత్‌ల్లో, మండల కేంద్రంల్లో ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ని శుభ్రపరచి ఆ ప్రాంతంలో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని చెయ్యాలి 14న డా.బి.ఆర్ అంబెద్కర్ విగ్రహాన్నికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలి అని రవికుమార్ అన్నారు. 14వ తేదీ ఉదయం 10గంటలకు పాత బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు చేసి తదుపరి అంబెద్కర్ విశిష్టతను తెలిపే ఉపన్యాసాలు చేయాలని తెలియచేస్తూ ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాడేరులో ఉన్న ప్రతి బీజేపీ క్రియాశీలక కార్యకర్తలు మీ బూత్‌లో కూడా కార్యక్రమంలో పాల్గొనాలి, మండల జిల్లా స్తాయిలో జరిగే కార్యక్రమంలో హాజరు కావాలని కోరుతూ మీ ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ రవికుమార్ పెనుమాక డా.బి.ఆర్ అంబెద్కర్ జయంతి జిల్లా త్రీ మాన్ కమిటీ ఇంచార్జీ తెలిపారు.

## ఉపాధ్యాయుడు(భాష వాలంటీర్) అదృశ్యం



హుకుంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

హుకుంపేటమండలం మత్య పురం పంచాయతీ బంగారు మెట్ట గ్రామానికి చెందిన మర్రి బుజ్జిబాబు అనే గిరిజన యువకుడు అదృశ్యం అయ్యాడు కుటుంబీకులు కథనం ప్రకారం 10వ తేదీ గురువారం అర్ధరాత్రి ఒంటిగంట నుండి రెండు గంటల సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఇంటి వద్ద ఉన్న వ్యక్తిని దౌర్జన్యంగా తీసుకువెళ్లిపోయారని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ ఇప్పటివరకు పోలీసుల నుండిఎటువంటి సమాచారం లేదని తెలిపారు. ఈ సంఘటన జరిగిన నుండి సాయంత్రం ఐదు దాటితే ఇంటి నుంచి బయటకు వెళ్లడానికి భయాందోళనకు గురవుతున్నామని గ్రామస్తులు వాపోయారు. అదృశ్యమైన మర్రి బుజ్జిబాబు భార్య మాట్లాడుతూ నా భర్తకి ఎవరితో తగాదా లు లేదని ఎటువంటి విభేదాలు కూడా లేవన్నారు భాషా వాలంటరీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ అందరితో కలిసిమెలిసి ఉంటారని నేడు ఆయనను అపహరించుకుపోవడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన క్షేమంగా ఉన్నారా లేదా తెలియడం లేదని కన్నీటి పర్యం అవుతూ నా భర్త సంపాదనతోనే నేను జీవనం సాగిస్తున్నామని నేడు ఆయన ఎక్కడ ఉన్నారో తెలియక నేను మా పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నామని దయచేసి పోలీస్ అధికారులు వేగవంతంగా నా భర్తను వెతికి మాకు అప్పజెప్పాలని కోరారు.

## ఎంపీ తనూజారాణితో మండల వైసీపీ అధ్యక్షుడు భేటీ

కొయ్యూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త



అరకు పార్లమెంట్ సభ్యురాలు డా.గుమ్మా తనుజ రాణితో పార్టీ క్యాంపు కార్యాలయంలో డౌనూరు ఎంపిటిసి, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు శనివారం భేటీ అయ్యారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితు లైనందున పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ గుమ్మా తనూజ రాణి, వినయ్ దంపతుల చేతుల మీదుగా సన్మానించడంతో దీనికి బిడిజన అప్పారావు ప్రత్యేక దన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మండలంలోని 33 పంచాయితీల్లోని వివిధ గ్రామాలలోని త్రాగునీరు, తదితర సమస్యలను ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు, గాంధీ, రాంమూర్తి, మాజీ సర్పంచ్ యస్.లోవరాజు పాల్గొన్నారు.

## వర్షతాకిడికి ఎగిరిపోయిన గొర్రెలమెట్ట ఎంపీపీ పాఠశాల పైకప్పు



కొయ్యూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని బూదరాళ్ల పంచాయితీ గొర్రెల మెట్ట ఎంపీపీ స్కూల్ భవన పైకప్పు శనివారం కురిసిన గాలి వానకు పూర్తిగా ఎగిరిపోయి ధ్వంసం అయ్యాయి. దీనితో పాఠశాలలో విద్యార్థులకు ఇక్కట్లు తప్పవని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని బూదరాళ్ల పంచాయితీ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో బాసర జూనియర్ కాలేజీ ప్రభంజనం

తగరపువలస ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బాసర జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వీరిలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో కే. ధనలక్ష్మి 1000/988, ఎం.మేఘన 1000/987 ఎంపీసీలో కే.అలేఖ్య 987, ఈ వర్షిని 987, పి.ఝాన్సీ 987, ఏ.రవితేజ 987 ఇలా 120 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. అదేవిధంగా ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఎంపీసీ ఫలితాల్లో అల్లు. హాసిని 465, షేక్. అమీనా 464, సీఈసీలో 487 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో ప్రథమ ద్వితీయ సంవత్సరాల్లో ప్రతిభ కనబరిచి తమ కళాశాలకు మంచి పేరును తెచ్చిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వి.వి.రమేష్, కళాశాల అధ్యాపకులు తదితరులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో 'శశి' విద్యార్థుల ప్రభంజనం

తగరపువలస, ఏప్రిల్ 12, ప్రభాతవార్త




ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో భాగంగా శనివారం విడుదలైన ఫలితాల్లో సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాలు రెండింటా తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని శశి విద్యా సంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి. వేణుగోపాల కృష్ణ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో పరీక్షకు హాజరైన 699 మంది విద్యార్థులలో 697 మంది ఉత్తీర్ణులై 99.7% ఉత్తీర్ణత సాధించారని, అత్యధికంగా 991 మార్కులతో పాటు 985 పైన మార్కులు 46 మంది, 980 పైన మార్కులు 121 మంది, 950 పైన మార్కులు 388 మంది, 900 పైన మార్కులు 578 మంది విద్యార్థులు, సీనియర్ బైపిసి విభాగంలో పరీక్షకు హాజరైన 122 మంది విద్యార్థులలో 122 మంది ఉత్తీర్ణులై 100% ఉ త్తీర్ణతతో పాటు అత్యధికంగా 988 మార్కులతో పాటు 980 పైన మార్కులు 15 మంది 950 పైన మార్కులు 64 మంది 900 పైన మార్కులు104మంది సాధించినట్లు శశి విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో పరీక్షకు హాజరైన 535 మంది విద్యార్థులలో 525 మంది ఉత్తీర్ణులై 98.1% ఉత్తీర్ణత సాధించారని, 470 మార్కులకు గాను 465 పైన మార్కులు 17 మంది విద్యార్థులు, 460 పైన మార్కులు 125 మంది విద్యార్థులు, 450 పైన మార్కులు 243 మంది విద్యార్థులు పరీక్షకు హజరైన మొత్తం విద్యార్థులలో 90% మార్కులు పైన 375 మంది విద్యార్థులు సాధించారని, జూనియర్ బైపిసి విభాగంలో పరీక్షకు హజరైన 137 మంది విద్యార్థులలో 100% ఉత్తీర్ణ సాధించారని అత్యధికంగా 436 మార్కులతో పాటు 101 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థులను శశి విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, సెక్రటరీ, కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ ఇంటర్ ఫలితాలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో గిరి గ్రామాలు అభివృద్ధి

### -రాష్ట్ర జీసీసీ ఛైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ -గిరిజన గ్రామాల్లో కిడారికి సాదర స్వాగతం

అనంతగిరి,ఏప్రిల్12, ప్రభాతవార్త



మండలంలో జీనాబాడు, పినకోట, పెదకోట పంచాయతీలల్లో మాజీమంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా జినా బాడు గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలను సందర్శించారు. విద్యార్థినిలతో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూగిరిజన గ్రామాలను అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రధానంగా తాగునీటి, రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర సౌకర్యాలపై దృష్టి సారిస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పించేలా కృషి చేస్తానని చెప్పారు. వెనుకబడిన వర్గాల శ్రేయస్సు కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మండల అధ్యక్షుడు బుజ్జి బాబు మాజీ జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ అప్పారావు క్లస్టర్ ఇంచార్జీ జోగులు మాజీ సర్పంచ్ దొన్ను యూనిట్ ఇంచార్జిలు బిడ్డ లక్ష్మణరావు సమర్ధి దొన్ను సుందరరావు మాజీ సర్పంచ్ దేముడు మాజీ ఎంపిటిసి నూకరాజు టీడీపీ నాయకులు సురేష్ చంటి ఆనంద్ శ్యామ్ వాసు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌కు గేదె అడ్డురావడంతో ప్రమాదం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో దూసరపాము జంక్షన్ సమీపంలో జాతీయ రహదారి పై వెళుతున్న మోటార్ బైక్‌కు గేదె అడ్డురావడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రాజమండ్రికి చెందిన మాడా సత్యనారాయణ, భార్య శోభ కు గాయాలు కాగా రాజవొమ్మంగి పి.హెచ్.సికి తరలించారు. పి.హెచ్.సిలో వైద్య సేవలు అనంతరం రిఫర్ చేశారు. రాజమండ్రి నుండి రేవళ్ళ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

## ఇంటర్‌లో రిషిత ఉత్తమ ప్రతిభ.. వెల్లువెత్తుతున్న అభినందనలు

అరకులోయ, ఏప్రిల్12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉదయం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో దుంబ్రిగుడ మండలం పాడి గ్రామానికి చెందిన బలోర్ద రిషిత ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విద్య నభ్యసిస్తున్న రిషిత మొత్తం 440 మార్కులకు గాను 423 సాధించి ప్రతిభ కనబరిచింది. పదవ తరగతి అరకులోయ సెయింట్ జోసెఫ్ కాన్వెంట్‌లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులు అయింది. ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడం కోసం విజయవాడలోని ఓ ప్రభుత్వ కళాశాలలో చేరింది. ఇంటర్‌లో చేరినప్పటి నుండి మంచి మార్కులే లక్ష్యంగా విద్యను అభ్యసిస్తూ వచ్చింది. ఇటీవల పరీక్షలు ముగిసిన తర్వాత తాను ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవుతానని తల్లిదండ్రులకు తెలియజేసింది.దీంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ తమ పాప మంచి ర్యాంక్ సాధించాలని కోరుకున్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో రిషిత మంచి మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఎంతగానో ఆనందించారు. తమ పాప పట్టుదల కృషి వలనే ప్రథమ సంవత్సరం ఫలితాలలో మంచి మార్కులు సాధించిందని, తల్లిదండ్రులు లక్ష్మణ్, కాంతమ్మ సంతోషం వ్యక్తం చేశారు. కాగా రిషిత ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావడంతో లక్ష్మణ్ మిత్రులు, బంధువులు, సహచరులు రిషిత తో పాటు తల్లిదండ్రులను కూడా అభినందనలతో ముంచెత్తుతున్నారు. రిషిత మంచి మార్కులు సాధించిందని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కూడా మంచి మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంకు పొందాలని బంధువులు, సహచరులు, ఆకాంక్షిస్తున్నారు.

## సంగోడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర శివాలయంలో ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ఠ

### పాల్గొన్న జనసేన ఇంచార్జి డా.గంగులయ్య

పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త




పాడేరుమండలం, మినుములూరు పంచాయతీ, సంగోడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర శివాలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డా.గంగులయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.వంపూరు గంగులయ్య మీడియాతో మాట్లాడుతూ బ్రమ్మకుమారిస్ (ఓం శాంతి), గ్రామపెద్దల ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక హోమం, అనేక పూజలు నిర్వహించారని వేద పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టింప చేశారన్నారు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమానికి నాకు ఆహ్వానించడం నా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నానన్నారు.ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు అందరూ కృషి చెయ్యాలని అయన పిలుపు నిచ్చారు..సంగమేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా రాష్ట్ర ప్రజలపై గిరిజన ప్రాంత ప్రజలపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర స్వామి వారినీ మనస్పూర్తిగా కోరామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, బ్రహ్మకుమారిస్(ఓం శాంతి) సభ్యులు జనసేన పార్టీ మండల నాయకులు మాదేల.నాగేశ్వర్రావు, మజ్జి సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

## టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం

### మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర, తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు: మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త



కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం అని జి సి సి చైర్మన్ కి డా రి శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఖండించారు. అల్లూరి జిల్లా అరకు నియోజక వర్గం అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ పర్యటనలో ఉన్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్ర చారానికి తెరలేపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం.గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుం టాయి. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది. ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగింది. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయి నట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవు సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతుంది. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించు కోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుంది. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదు.. అంటూ అర్థరహిత విమర్శలు చేస్తున్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుందన్నారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లేగదూడలను పసిబిడ్డలుగా భావిస్తూ గోశాల సిబ్బంది సేవలందిస్తున్నారు అని అన్నారు. కూటమి ప్రభుత్వం మీద గానీ టీటీడీ దేవస్థానం మీద తప్పుడు ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మండల అధ్యక్షుడు బుజ్జి బాబు మాజీ జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ అప్పారావు మాజీ సర్పంచ్ దొన్ను, క్లస్టర్ ఇంచార్జ్ జోగులు, యూనిట్ ఇంచార్జిలు సమర్ధిదొన్ను,లక్ష్మణ్ ,దేముడు, నూకరాజు ,సుందర్ రావు, టీడీపీ నాయకులు చంటి, సురేష్ ,ఆనంద్, శ్యామ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో కళాశాల టాపర్‌గా నజీర్ భాషా

### ఏపీఆర్ కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం

చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ఏపీఆర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి, స్థానిక తెదేపా నాయకుడు, దివంగత షేక్ నాజర్ వల్లి మనుమడు షేక్ నజీర్ భాషా 1000 మార్కులకు గాను 914 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచినట్లు ఆ కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 149 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 145 మంది ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో షేక్ నజీర్ భాషా 914 మార్కులతో టాపర్ గా నిలిచాడన్నారు. అదే క్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు 156 మంది పరీక్షలకు హాజరు కాగా 126 మంది ఉత్తీర్ణులు అయ్యారని, 422 మార్కులతో మొదటి సంవత్సరవిద్యార్థి పాంగి ఇస్సాకు టాపర్ గా నిలిచాడని తెలిపారు. షేక్ నజీర్ భాషాకు 97.32%, పాంగి ఇస్సాకు 81 శాతం మార్కులతో కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకొని, ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## డి ఎం హెచ్ ఓ డాక్టర్. డి మహేశ్వర రావు సేవలు అభినందనీయం

### పాడేరు డిఎంహెచ్వో డాక్టర్ జమాల్ భాషా



చింతపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త

స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన పశ్చిమ గోదావరి జిల్లా డి.ఎం.హెచ్.ఓ. డా.డి. మహేశ్వర రావు సేవలు అభినందనీయమని పాడేరు డిఎంహెచ్వో డా.జమాల్ భాషా అన్నారు. శనివారం లోతుగడ్డ జంక్షన్‌లో రిటైర్డ్ డిఎంహెచ్ఓ ఏర్పాటుచేసిన క్లినిక్ వద్ద ఆయనకు పాడేరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. హేమలతా దేవి, చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిం డెంట్ డా.ఇందిరా ప్రియాంకతో కలిసి సన్మానం చేశారు. పాడేరు డిఎంహెచ్వో మాట్లాడుతూ లంబసింగి పంచాయతీ లబ్బంగి గ్రామానికి చెందిన డా.మహేశ్వరరావు తోటి ఆదివాసీలకు సేవ చేయాలనే సంకల్పంతో మన్యంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించారు అన్నారు. లోతు గడ్డ, కోరుకొండ, లంబసింగి, తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారిగాను, ఐదేళ్లపాటు చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గాను పనిచేశారన్నారు. అనంతరం పశ్చిమగోదావరి డిఎంహెచ్వోగా విశిష్ట సేవలందించారన్నారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన ఆయన గిరిజనులకు అత్యంత ఆత్మీయుడయ్యార న్నారు. వ్యక్తిగత కారణాలవల్ల స్వచ్ఛంద పదవీ విరమణ పొందినప్పటికీ ఆయన స్వగ్రామానికి సమీపంలో నున్న లోతు గడ్డ గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో క్లినిక్ ను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆదిత్య కీర్తి ,ఏరియా ఆసుపత్రి నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి, ఆప్తో మెట్రిక్స్ జగన్ ఎల్‌టి అనిల్ పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల హవా...!

### ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన కూనవరం ప్రభుత్వ కళాశాలలు - ద్వితీయ ఇంటర్ మండల టాపర్ గా వడ్లపాటి ఉదయ్ కుమార్

కూనవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల హవా కొనసాగుతోంది. ఇంటర్మీడియట్లో కూనవరం ప్రభుత్వ కళాశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని 3 ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణతా శాతం పెరిగి ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్లో 40 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం ఇంటర్లో 75 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇదే కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం(ఎంపీసీ గ్రూప్) విద్యార్థి వడ్లపాటి ఉదయ్ కుమార్ 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అలాగే పసుపులేటి దివ్య 933 మార్కులు, సొందె ఇందు 910 మార్కులు సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. తర్వాత మండలంలోని కోతుల గుట్ట వద్ద నున్న ఏపిటిడబ్ల్యూఆర్ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్లో 66 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం ఇంటర్లో 98 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ఇదే కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్లో బైపీసీ కి చెందిన విద్యార్థిని బండారు వర్షిత 440 మార్కులకు గాను 416 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. ఈ కళాశాల మండలంలో మంచి ఫలితాలను సాధించిందని చెప్పవచ్చు. తర్వాత కోతుల గుట్ట వద్ద నున్న కేజీబీవీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 41 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ ఇంటర్లో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని మూడు కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో 88% ఉత్తీర్ణత

సబ్బవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండలంలోని ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల డా.అంబేద్కర్ గురుకులం కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి వికసించిన విద్యా కుసుమాలుగా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్‌కి చెందిన విద్యార్థులు 79 మంది హాజరుకాగా 71 మంది ఉత్తీర్ణత సాధించి తొంబై శాతం ఫలితాలను అందించారని ప్రిన్సిపాల్ పి మురళీధర్ తెలిపారు ఒకేషనల్ గ్రూపులకు చెందిన 170 మంది విద్యార్థులు హాజరుకాగా 150 మంది ఉత్తీర్ణత సాధించి 88% ఫలితాలను సాధించినట్లు ఆయన తెలిపారు ద్వితీయ సంవత్సరం 249 మంది హాజరు కాగా 221 మంది ఉత్తీర్ణత సాధించి 88% ఫలితాలను అందించినట్లు ఆయన తెలిపారు అలాగే ఈ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఇంటర్మీడియట్ బైపిసి కి చెందిన కె జైశ్రీ వెయ్య మార్కులకు గాను 943 మార్కులు సాధించి రికార్డు నెలకొల్ప అన్నారు ఒకేషనల్ గ్రూపులో ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులకు చెందిన పి శ్రావణి 959 మార్కులు సాధించినట్లు తెలిపారు అలాగే ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలలో జనరల్ గ్రూపులకు చెందిన 67 మంది విద్యార్థులు హాజరుకాగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 70% ఫలితాలు అందించాలని ఒకేషనల్ గ్రూపులకు చెందిన 173 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 134 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 72% అన్నారుగా ఓవరాల్ గా 240 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో పరీక్షలు హాజరైతే 1 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 71% ఫలితాలను సాధించినట్లు ఆయన తెలిపారు ప్రథమ సంవత్సరం ఫలితాలలో బైపిసి కి చెందిన ఎస్ రోహిణి 440 మార్కులకు 410 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని అలాగే ఒకేషనల్ గ్రూప్ కి చెందిన జి లావణ్య 500 మార్కులకు 485 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా కాలేజీ ను ఆయన సిబ్బంది అభినందించారు అలాగే బాలయోగి గురుకులం పాఠశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 16 మంది పరీక్షలు 16 మంది ఉత్తీర్ణత సాధించి శత శాతం ఫలితాలను అందించినట్లు ప్రిన్సిపాల్ ఎన్ రామకృష్ణ తెలిపారు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 33 మంది పరీక్షలు హాజరుకాగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94% ఫలితాలను అందించినట్లు ఆయన తెలిపారు ప్రథమ సంవత్సరములు యలమల లోకేష్ ఎం ఇ సి గ్రూపులకి చెందిన విద్యార్థి 500 మార్కులు గాను 456 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని అన్నారు ఘోర ఆదిత్య సిఇసి 500 మార్కులు గాను 429 మార్కులు సాధించారని అన్నారు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో సిఈసి గ్రూప్ కి చెందిన కొటాను జగదీష్ 1000 మార్కులకు గాను 915 మార్కులు సాధించాలని ఎంఈసి గ్రూపు కి చెందిన సార్ కి జస్వంత్ 1000 మార్కులకు గాను 836 మార్కులు సాధించాలని ఒక ఆకాశ 1000 మార్కులకు గాను 836 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా టాపర్ను ఆయన అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



అనకాపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో అనకా పల్లి నారాయణ జూనియర్ కళాశాల విద్యా ర్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి టాపర్లు గా నిలి చారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో ప్రథమ సంవత్సరం 98 శాతం, ద్వితీయ సంవత్సరం 95 శాతం తో అనకాపల్లి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. శరగడం యశస్విని 470/464, బుద్ధ రిష్మిత 470/464, చిత్ర పూర్ణ భాస్కర్ 470/464, మంత్రి కావ్యశ్రీ 440/428, శ్రీకృతి 440/425, ఎం.ఇందు శ్రీ 1000/987, పూసర్ల లలితాదేవి 1000/986, పి. అనూష 1000/972, జె. రేష్మా 1000/959 సాధించారు. వీరు కాకుండా ఎంపీసీ లో 460 మార్కులు పైబడి సాధించిన వారు 14 మంది, 450 మార్కులకు పైబడి సాధించిన వారు 47 మంది ఉన్నారని కళాశాల యాజమాన్యం తెలిపారు. కాగా అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను శనివారం సాయంత్రం కళాశాలలో ప్రిన్సిపాల్ కోన విశ్వేశ్వరరావు, డీజీఎం హనుమంతరావు, అసిస్టెంట్ డీజీఎం బి. నాగేశ్వరరావు, ఏజీఎం బి. నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, సహ విద్యార్థులు అభినందించారు.





8లో

## వైభవంగా శ్రీరామరక్ష రథయాత్ర ప్రారంభం..

శ్రీరామరక్ష యాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

# బాలికలదే పై చేయి



8లో

కృష్ణా జిల్లా ఫస్ట్, అల్లూరి, చిత్తూరు జిల్లా లాస్ట్ -ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల -ఫస్ట్ఇయర్ 70 శాతం ఉత్తీర్ణత -సెకండ్ ఇయర్ 83శాతం

## సత్యనారాయణ స్వామి శిఖర కలశం పున: ప్రతిష్టలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



8లో

## మట్టి రోడ్డు లేకుండా నర్సీపట్నం మున్సిపాలిటీ



8లో



తిప్పల వంశీ రెడ్డి, గాజువాక మాజీ ఎమ్మెల్యే కుమారుడు జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్ జనసేనలో కొణతాల రామకృష్ణ నాయకత్వంలో త్వరలో పవన్ కళ్యాణ్ సమక్షంలో తీర్థం పుచ్చుకోనున్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## సినీ హబ్‌గా విశాఖి

స్టూడియో స్థాపనకు అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ల ఆసక్తి -ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కి భూమి కేటాయిస్తాం : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

## ఏపీ ప్రభుత్వం ఎస్‌సి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అమలుకు ఆమోదం



8లో

## ఓపీ రోగులకు వారం రోజుల వరకే మందులు

కేజీహెచ్ అధికారులపై మండిపడుతున్న దీర్ఘకాలిక వ్యాధుల రోగులు



8లో



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు బెటర్ టాయ్ లెట్స్ అందుబాటులోకి రావడంతో భీమిలి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో చదువుల సరస్వతులు ఆనందంతో శనివారం ఆయనతో తీసుకున్న గ్రూప్ దిగిన దృశ్యం ( విశాఖపట్నం - ప్రభాతవార్త)

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

పాల్గొన్న అనకాపల్లి ఎంపీ డా.సి.ఎం రమేష్





8లో

## టీడీడీ చైర్మన్ ముసుగులో కరుణాకర్ రెడ్డి ఆస్తులు దోచుకున్నారు

టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



8లో

## అనకాపల్లిలో ఈదురు గాలులతో వడగళ్ల వాన



8లో

విరిగి పడిన విద్యుత్ స్తంభాలు, నేలకొరిగిన వృక్షాలు

## ఇంటర్ ఫలితాలలో శ్రీ విశ్వ విద్యార్థుల విజయభేరి

అత్యధిక మార్కులు సాధించిన ఘనత



8లో

# వైభవంగా శ్రీరామరక్ష రథయాత్ర ప్రారంభం..

ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

రామాలయం వద్ద శనివారం శ్రీరామనామంతో మారుమోగిపోయింది. వందలాది మంది భక్తుల సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామకుమారి శ్రీరామరక్ష రథయాత్రను ప్రారంభించారు. బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశాను సారం విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఈ రథయాత్ర నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. శనివారం ఈ మేరకు రథయాత్ర ప్రారంభానికి ముందు గంటపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రథయాత్రను రామాకుమారి ప్రారంభించారు. రథంలోని సీతారాముల ఉత్సవ విగ్రహాలను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తులసీ నగర్ నుండి ప్రారంభమైన రథం ప్రధాన వీధుల గుండా తులసి చిత్రం మందిర్ ప్రాంతానికి చేరుకుంది. ఇక్కడ నుండి విశాఖపట్నంలోని హనుమాన్ శోభాయాత్రలోని ఈ ఈ రథం పాల్గొంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని 20 రోజులపాటు ఈ రథయాత్ర కొనసాగుతుందని, రోజుకు 10 గ్రామాలలో రథయాత్ర ఉంటుందని భక్తులంద పాల్గొని రథయాత్రను విజయవంతం చేయాలని చైర్పర్సన్ రామాకుమారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు .ఎల్లపు అయోధ్య నాగరాజు, మల్ల కొండబాబు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి శిఖర కలశ..

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

బలిఘట్టం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో జరిగిన పునః కలశ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని ఆహ్వానించారు. అనంతరం సత్య దేవుడుని దర్శించుకున్న కుటుంబ సభ్యులు విషయ పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ,నర్సీపట్నం పరిధిలో గత ఐదేళ్ల పాలనలో ఆలయాలన్నీ నిర్వీర్యమయ్యాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో నర్సీపట్నంలో పండుగలు, జాతరలు నిర్వహించకుండా పోలీసులను ఉసిగొల్పారని విమర్శించారు.

నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి అయ్యన్న కుటుంబం తన స్వంత నిధుల నుండి రూ. 10 లక్షలు చెల్లించినా, వాటిని తామే ఇచ్చినట్టు అప్పటి పాలకులు చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. అంతేగాక, ఇదే ఆలయానికి సీఎంఆర్ రమణ రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చినప్పుడు లెక్క, పత్రం లేకుండా దాన్ని కూడా కాజేశారని ఆరోపించారు. 91వ సంవత్సరం తుఫానుతో నష్టపోయిన బలిఘట్టం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయాన్ని, అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఉన్న సమయంలో అన్నవరం సత్యదేవుని దేవస్థానం ద్వారా నిధులు తెచ్చి పునర్నిర్మించారని చెప్పారు. కానీ, గత ఐదేళ్లుగా ఆలయాన్ని నిర్లక్ష్యం చేసి, నిరుపయోగంగా వదిలేశారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ ఆలయాన్ని అన్నవరం దేవస్థానం దత్తత తీసు కోవడంతో ప్రతి రోజు పూజా కార్యక్రమాలు సజావుగా నిర్వహిస్తున్నట్లు, కల్యాణ మండపం నిర్మాణం, ఆధునిక వసతుల కల్పనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో సుబ్బారావు మాట్లాడుతూ, 2023 డిసెంబరు 6న బలిఘట్టం రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అన్నవరం దేవస్థానం దత్తత తీసుకున్నదని తెలిపారు. అప్పటి నుండి అన్ని కార్యక్రమాలు అన్నవరం ఆలయ పరిపాలనలోనే జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం బలిపీఠం యంత్రస్థాపనతో పాటు కలశ పునఃప్రతిష్ఠ, నవగ్రహాల ఆరాధన, హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఆలయ చైర్మన్, అయ్యన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు అందరూ అనేకం సహకరిం చారని ఈవో చెప్పారు. మే 4న ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలలో కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆలయ చైర్మన్ శెట్టి మోహన్, అన్నవరం ఆలయ సూపరింటెం డెంట్ ఎం.వి.కె. సుబ్రహ్మణ్యం, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు రామం, పాల్గొన్నారు.

# మట్టి రోడ్డు లేకుండా నర్సీపట్నం మున్సిపాలిటీ

విశాఖపట్నం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మట్టి రహిత ప్రాంతంగా నర్సీపట్నం మున్సిపాలిటీలో అన్ని సిమెంటు రోడ్లు నిర్మించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చర్యలు తీసుకుంటున్నారని, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో వార్డుల పర్యటనలో భాగంగా, వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి శనివారం పెదబొడ్డేపల్లి ప్రాంతంలోని 10, 11, 12, 14, 15వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, గతంలో అయ్యన్నపాత్రుడు చేపట్టిన పాదయాత్రకు స్థానికులు బ్రహ్మరథం పట్టారని, ఆ సమయంలో యువత భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. పెదబొడ్డేపల్లిలో మౌలిక సదుపాయాల కల్పనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.55 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణా ళికలు సిద్ధం చేశామని వివరించారు. పెదబొడ్డేపల్లి ప్రాంతం ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నదని, అయితే ఇటీవల కొంతమంది యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం ఉందని, దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ వ్యవస్థ ద్వారా ఇటువంటి కార్యకలాపాలపై నిర్లక్ష్యంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజలు తమ జీవిత శైలిని మంచిగా మార్చుకోవాలని సూచించారు. అదే విధంగా, పెదబొడ్డేపల్లి లోని అమ్మవారి గుడి నిర్మాణానికి అయ్యన్నపాత్రుడు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు శంకుస్థాపన జరిపినట్లు తెలిపారు. మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ గుడిబాద రాజునాయుడు, 11వ వార్డ్ ఇంచార్జ్ రెడ్డి రాజు, చల్ల పోతురాజు, 12వ వార్డ్ యాదగిరిదాస్, జల్లూరి రాజా, 14వ వార్డ్ జోగిపాలెం కౌన్సిలర్ జటుమబెద్ది వరహా లమ్మ, సత్తిబాబు, 15వ వార్డ్ రెడ్డి అప్పలనాయుడు, ఇతర వార్డ్ కౌన్సిలర్లు, ప్రజలు, పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం ఎస్సి నిరుద్యోగ యువతకు ..

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఏపీ ప్రభుత్వం వారు 2025 –26 ఆర్థిక సంవత్సరమునకు ఎస్ సి నిరుద్యోగ యువతకు రూ. 16.88కోట్ల రూపాయల విలువ గల 326రకాల వివిధ స్వయం ఉపాధి పథకం అమలు చేయుటకు ఆమోదం తెలుపుతూ ఏపీ ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ (హెచ్‌టిటిపిఎస్://ఏపిఓబిఎంఎంఎస్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్) వెబ్ సైట్ నందు త్వరితగతిన దరఖాస్తు నమోదు చేసుకొనుటకు ఈనెల 14నుంచి మే 10 తారీఖునరకు అవకాశం కల్పించడం జరిగింది. దరఖాస్తు చేయు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50సంవత్సరాల లోపు ఉండవలెను ట్రాన్స్ పోర్టు సెక్టార్‌కి దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగియుండాలి మొత్తం 406 యూనిట్లకు గాను రూ. 16.88కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అందులో రూ. 6.68కోట్ల రూపాయలు సబ్సిడీ గాను బ్యాంకు లోను రూ.9.35కోట్లు గాను లబ్ధిదారుని వాటా రూ. 0.84కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది ఇందులో కనీసం రూ. 1.00 లక్ష నుంచి గరిష్టంగా రూ. 4.00లక్షలకు సబ్సిడీ తో కూడిన 158సెక్టార్, ట్రాన్స్ పోర్టు సెక్టార్, అగ్రికల్చర్ సెక్టార్ పథకములకు మంజూరు చేయటం జరిగింది.

### పథకముల వివరాలు..

షవర్ బోకే మేకింగ్ డెకరేషన్ వెర్క్, కంపోస్టింగ్ ఆర్గానిక్ మాన్యుర్, వెబ్ సైట్ డెవలప్మెంట్ ఐ.టి. సర్వీసెస్ ఎల్ఈడి బల్బ్ ఎనర్జీ సెవింగ్ డివైజ్ అసెంబ్లింగ్ ప్లంబింగ్ ఎలక్ట్రిషియన్ సర్వీసెస్ వాటర్ బాటిల్ రీఫిల్ ప్యూరిఫికేషన్ కియోస్క్ వాటర్ ప్లేసెంగ్ బిజినెస్ మొబైల్ రిపేరింగ్ ఎలక్ట్రానిక్ సర్వీసెస్ షాప్, డిటర్జెంట్ మేకింగ్ ఫిష్ ఫార్మింగ్ (అగ్రికల్చర్) అడ్వెంచర్ టూరిజమ్ (లెక్సింగ్ క్యాంపింగ్) మొబైల్ కార్ వాష్, సర్వీస్ బేకరీ కన్ఫెక్షనరీ యూనిట్ (బ్రిక్స్ అండ్ టైల్స్ ప్రొడక్షన్ , సిల్క్ ప్రొడక్షన్, వాటర్ ప్యూరిఫికేషన్ వెల్డింగ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్, జూట్ బ్యాగ్ ఈకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్ అంబ్ వీడియోగ్రఫీ ఆయుర్వేదిక్ క్లినిక్ జెనరిక్ మెడికల్ షాప్ బ్యూటీ పార్లర్ మెడికల్ ల్యాబ్ ఈవి బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్ పాసింజర్ ఆటో (3వీలర్ (ఇ–ఆటో) పాసింజర్ ఆటో (4వీలర్) ప్యాసింజర్ కార్స్ (4వీలర్) గూడ్స్ (ట్రక్ ట్రాన్స్ ఫర్ అగ్రికల్చర్ పర్పస్ (గ్రూప్ ఆక్టివిటీ) తదితర వివరాలను జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ విశాఖ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

విశాఖపట్నం, ఏప్రిల్12, ప్రభాతవార్త

విశాఖపట్నం బీచ్ రోడ్డులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభా యాత్రలో భక్తులతో కలిసి శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు. విశాఖ పార్క్ హోటల్ నుండి కాళీమాత గుడి వరకు భక్తులతో రామనామ సంకీర్తనలతో దారి పొడుగునా భక్తులతో కలిసి జైశ్రీరామ్, జై భజరంగబలి నినాదాలతో ఉల్లాసంగా బీచ్ రోడ్ లో పర్యటనలు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ శోభాయాత్రలో భాగంగా హనుమంతుడి శక్తి, భక్తి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే అనేక కార్యక్రమాలు దారిపొడుగునా కనువిందు చేశాయి అని ఈ పవిత్రమైన రోజున వేలాది హిందూ భక్తులతో భాగస్వామ్యం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నిన్నటి రోజున ఒంటిమిట్ట రాములు వారి కళ్యాణోత్సవంలో పాల్గొని నేడు విశాఖపట్నంలో స్వామివారి శోభాయాత్రలో పాల్గొనడం దేవుడిచ్చిన అవకాశంగా గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఉన్న హిందూ బంధువులందరికి శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు లభించాలని ప్రతి పట్టణంలో ఘనంగా ఇటువంటి ఆధ్యాత్మిక శోభాయాత్రలో నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫలితాలలో ..

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇంటర్ పరీక్షా ఫలితాలు విడుదల్కెన నేపథ్యంలో విశాఖ కు చెందిన విద్యాసంస్థ శ్రీ విశ్వ జూఇయర్ కాలేజ్ విద్యార్థులు ఉత్తరాంధ్రలోనే అత్యధిక మార్కులు సాధించి, విజయకేతనం ఎగురవేశారు. ఉత్తరాంధ్రలోనే ఎంపిసి లో 470 మార్కులకు 465 మార్కులు సాధించిన విద్యార్థులు లూపింట్ తనుస్కు, వి శ్రీలయ, సిహెచ్ శరత్‌కుమార్, బి. జహ్నవి, జి కౌసిక్, సిహెచ్ ఎస్ సంయుక్త, జి మీనాక్షి, ఏ భవ్యశ్రీ, బ్కెపీసి లో 440 మార్కులకు 435 మార్కులు సాధించిన విద్యార్థులు మెకా లక్ష్మి ప్రసన్న, 434 మార్కులు సాధించిన విద్యార్థులు పి డి జ్యోతి మానవితా, ఎస్ పూజా క్రిష్ణవేణి, 433 మార్కులు సాధించిన విద్యార్థులు గోందు భార్గవి, విశ్వ విద్యార్థులు ఎంపిసి నందు 464 కి పైగామార్కులు సాధించిన విద్యార్థులు 43, 460 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సాధించిన విద్యార్థులు 374, బ్కెపిసి 430కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 15, 420కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 34 మంది ఉన్నారు.అదే విధంగా సీనియర్ ఎంపిసిలో వేయి మార్కులకు 989 మార్కులు సాధించిన విద్యార్థులు బి రోహిత్ , కె నవ్యశ్రీ, పి మేఘన 988మార్కులు సాధించిన విద్యార్థులు ఎం హసీనా, మంగభాను, డి పల్లవి, బ్కెపిసి లో వేయి మార్కులకు 984మార్కులు సాధించిన విద్యార్థులు రెడ్డి రేష్మ, ఎంపిసీ నందు 980 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 94, 950కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 484 మంది ఉన్నారు.రాష్ట్ర స్థాయిలో ఇంటర్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ విశ్వ విద్యాసంస్థల చ్కెర్మన్ కె ఎస్ హెచ్ ఆర్ కె ధర్మరాజు, డ్కెరెక్టర్ పి.సూర్యనారాయణ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

# ఓపీ రోగులకు వారం రోజుల వరకే మందులు

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయని కేజీహెచ్‌లో ఎప్పడు ఎలాంటి నిర్ణయాలు అమలవుతుంటా యెఆ అధికారులకే తెలియడం లేదు. ఓపీకి వచ్చే రోడులకు కేవలం వారం రోజుల వరకే మందులు రాయాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు రావడం ఇప్పుడు కలకలం సృష్టిస్తోంది. కేజీహెచ్‌లో చికిత్స అంటేనే సుదూర ప్రాంతాల రోగులకు హడలు పుడుతుంటుంది. ప్రస్తుతం ఇక్కడ కొచ్చే రోగులకు నెలకు సరిపడా మందుల్ని ఉచితంగా ఇస్తుఆన్నరు 25ఏళ్లగా ఇదే నడుస్తోంది. తాజాగా ఇకపై రోగులకు రాసే మందుల చీటీలో కేవలం వారం రోజులకు సరిపడా మందులే రాయాలని ఆసుపత్రి పర్యవేక్షణాధికారి నుంచి శుక్రవారం అదేశాలందాయి. ఫ్యాకల్టీ సీనియఅ& రెసిడెంట్స్‌స పోస్ట్ గ్రాడ్యుయేట్స్ హౌస్ సర్జన్స్ ఈ సూచనలను కచ్చితంగా పాటించాల్సిందేనని ఓపీ రోగులకు కేవలం వారం రోజులకే మందులు రాయాలంటూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ మెడిసన్ ఆంధ్ర మెడికల్ కళాశాల నుంచి అంటూ ఆ ఉత్తర్వులు కాపీని వైద్య సిబ్బందికి పంపించారు. ఈ ఆదేశాలపై అన్ని వర్గాలూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### దీర్ఘకాళిక వ్యాధిగ్రస్తుల పరిస్థితేంటి?...

విశాఖ వాసులే కాకుండా ఏపీ, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా రోగులోస్తుంటారు. వీరిలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కూడా ఉంటారు ఈనేపథ్యంలో రోగులు ఏనెలనెలా వారి వెంట సహాయకుల్ని కూడా తీసుకువస్తుంటారు. అయితే కేవలం వారం రోజులకు సరిపడా మందులే ఇవ్వాలని నిర్ణయిస్తే మరి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మాటేంటంటూ రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత మందుల కోసం నెలకు నాలుగు వారాలూ రావాలన్నా తమ వెంట సహాయకుల్ని తీసుకు రావాలన్నా వ్యయప్రాయాసలతో కూడుకున్న ప్రహసనమేనంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తొలుత ఓపీలో చీటీ రాయించుకోవాలన్నా, ఆతర్వాత వైద్యుడ్ని సంప్రదించి మందులు తెచ్చుకోవాలన్నా ఇక్కడ కష్టంతో కూడుకున్న పనే అని ఆందోళన చెందుతున్నారు. ఒక్కొసారిచీటీలో రాసిన వాటిలో సగం మందులు దొరకవు, అదేమంటే స్టాకు లేదనో , బయటే కొనుగోలు చేసుకోవాలనో సిబ్బంది చెప్పేస్తుంటారు.

### మందుల కొరతా... ప్రభుత్వ నిర్ణయమా?

తాజా నిర్ణయంపై వైద్య వర్గాలు కూడా మండిపడుతున్నాయి. మందుల నిల్వలు నిండుకున్నాయా.., లేదంటే ఇది ప్రభుత్వ నిర్ణయమా అన్నద అర్థం కావడం లేదని రోగులూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మందుల కోసం అంత దూరం ఎవరెళ్తారనుకుంటూ ప్రత్యామ్నా యాలు చూసుకుంటే ప్రభుత్వానికి మందుల ఖర్చు కూడా తగ్గుతుందంటూ ఎద్దేవా చేస్తున్నారు. కేవలం వారం రోజులకు సరిపడా మందులిస్తే మిగతా మూడు వారాలూ బమిగిలిపోతాయన్న భ్రమలో అధికారులున్నాట్టున్నారంటూ రోగుల సహాయకులూ నిందిస్తున్నారు. కేజీహెచ్‌కు నిత్యం కనీసం 2వేల మంది ఓపీకి వస్తుంటారు. వీరికి భారీ స్థాయిలోనే మందులు అవసరమవుతుంటాయి. అత్యవసర వ్యాధులకు సంబంధించి మందులు బయట కొనుగోలు చేయాలంట్కె అది ఖరిద్కెన వ్యవహారమే దీంతో రోగుల పరిస్థితేంటో తెలియాలంటే కొన్నాళ్లాగాల్సిందే.

# అనకాపల్లిలో ఈదురు గాలులతో వడగళ్ల వాన

అనకాపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అనకాపల్లిలో శనివారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. అంతవరకూ వేడితో ఉక్కిరిబిక్కిరి అయిన వాతావరణం హఠాత్తుగా మారిపోయింది. పెనుగాలులు, వడగళ్లతో కూడిన కుండపోత వర్షం కురవడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఈదురుగాలులకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. అలాగే గాలులకు పెద్ద పెద్ద చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. కొన్ని చోట్ల వృక్షాలు రహదారులపై పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లక్ష్మీదేవి పేటలో రెండు విద్యుత్ స్తంభాలు, గవరపాలెంలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగి ఇళ్లపై పడ్డాయి. విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ సిబ్బంది స్పందించకపోవడంతో స్థానికులే కష్టపడి ఇళ్లపై పడ్డ స్తంభాలు తొలగించుకున్నారు. ఈదురుగాలులకు పట్టణంలో హోర్డింగులు నేలకూలాయి. శ్రీ నూకాంబిక అమ్మవారి రాష్ట్ర జాతర సందర్భంగా మున్సిపల్ స్టేడియం వద్ద సుమారు 50 అడుగులతో ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ హోర్డింగు నేలకూలింది. చాలాకాలంగా అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కురవనందున చాలామంది కురుస్తున్న వడగళ్ల ను ఏరుకోవడం కనిపించింది. విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగింది. అనకాపల్లి, మునగపాక రోడ్ లో విద్యుత్ స్తంభాలు, కొబ్బరి చెట్లు పడిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది.

# టీడీడీ చైర్మన్ ముసుగులో ..

విశాఖపట్నం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా ఉన్న సమయంలో ఎన్ని ఆస్తులు దోచుకున్నారో అందరికి తెలుసు అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొందరలో ప్రతిఫలం అనుభవించడానికి సిద్ధంగా ఉండాలి. గోవుల సంరక్షణకు టీటీడీ లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతుంది అని అన్నారు. టీటీడీ గోవుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. టిటిడీలో గతంలో దోచుకున్న డబ్బులు బయటకు తీయడానికి బోర్డు ఆలోచన చేస్తుందని చెప్పారు. కరుణాకర్ రెడ్డి దోపిడీలు బయటపడతాయని భయపడి ఎదురుదాడి చేస్తున్నారు అని అన్నారు టిటిడిలో జరుగుతున్న అభివృద్ధి ని చూసి కరుణాకర్ రెడ్డి ఓర్వలేకపోతున్నారు అని ఎద్దేవా చేశారు. టీటీడీలో గోవుల సంరక్షణ ఎలా జరుగుతుందో కరుణాకర్ రెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించాలి.భక్తులకు టీటీడీ అన్ని వసతులు కల్పిస్తుంది అని అన్నారు కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ ముసుగులో ఆస్తులు దోచుకున్నారు. వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలి అని హెచ్చరించారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక తో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్ని అరాచకాలు జరిగాయో ప్రజలకు తెలుసు.అన్ని త్వరలో బయటకు వస్తాయి అని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

# సినీ హబ్‌గా విశాఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

సినిమా పరిశ్రమను తరలించడం ద్వారా విశాఖను సినీ హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. హైదరాబాద్ లో సినీ పరిశ్రమ కు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయడం కూడా దీనికి ఒక కారణంగా పేర్కొన్నారు. కేవలం ఒక క్లబ్ గానే కాకుండా సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడ శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని తెలిపారు. తిమ్మాపురం సమీపంలోని ఫిల్మ్ నగర్ సెంటర్ ను శనివారం సందర్శించిన ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేకమంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. అల్లు అరవింద్ వంటి స్టార్ట్ ప్రొడ్యూసర్ లు స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ క్లబ్‌లో లేని విధంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోర్ కమిటీ సభ్యుల తదనంతరం వారి వారసులు ఆ పదవుల్లో ఉండేలా నిబంధనలు మార్చుకున్నారని విమర్శించారు. విశాఖలో ప్రతిష్టాకరమైన వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, సెంచరీ క్లబ్ వంటి క్లబ్‌లు అనేక ఏళ్లుగా నడుస్తున్నా, ఫిల్మ్ నగర్ సెంటర్ లా ఎప్పుడూ వివాదాస్పదం కాలేదన్నారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం గతంలో తొట్లకొండపై ప్రభుత్వమిచ్చిన 10 ఎకరాల భూమిపై పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తపరచడంతో వెనక్కి తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ పరిశ్రమకు చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి సెంటర్ కు అవసరమైన భూమిని కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.

### వైసీపీ హయంలో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారు

వైసీపీ హయంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా తయారు చేశారని గంటా మండిపడ్డారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా తనపై ఉందన్నారు. మధ్యతరగతికి సైతం అందుబాటులో ఉండేలా సభ్యత్వ రుసుం నిర్ణయించిన సెంటర్ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండాలనే ఆలోచనతో పాత కమిటీని రద్దు చేసి, కొత్తగా ఎన్నికలకు వెళ్లాల ని సభ్యులు నిర్ణయించారని వివరించారు. రాజకీయాలకు, గ్రూపులకు తావు లేకుండా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ విశాఖ అధ్యక్షుడిగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌ను ఉన్నతమైన క్లబ్‌గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు.

# బాలికలదే పై చేయి

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలు విడుదల చేశారు. దీనిలో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 70శాతం ఉత్తీర్ణత, సెంకడియర్‌లో 83 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు. ఈ సంవవత్ర ఇంటర్మీడియేట్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమెఆద్కెనందుకు ఆనందంగా మంత్రి ఆరాలోకేష్ ఉందన్నారు. మెఉదటి సంవత్సరం విద్యార్థులకు 70 శాతం, రెండో సంవత్సరం విద్యార్థులకు 83 శాతం ఉతీర్ణత నమెఆదయ్యింది. ప్రభుత్వ ధ్వర్యంలోని సంస్థలలో మెరుగుదల ప్రత్యేకంగా కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళావాలలో రెండో సవవత్సరం ఉత్తీర్ణత శాతం 69 శాతంగా నమెఆదుకాగా, ఇది గత 10 ఏళ్ళలో అత&ధికం. మెఉదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్నత శాతం 47 శాతంగా ఉంది. ఇది గత పదేశ్ళలో రెండొ అత్యధిక శాతం. ఈ వియానికి విద్యార్థులు, జూనియర్ అధ్యాపకులు, విద్యా పురోగతికి కృషిచేసిన త్రి ఒక్కరి కఠినమైన శ్రమే కారణంగా పేర్కొన్నారు. ఇంటర్ రెగ్యులర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 4,87,295 మంది విద్యార్థులు, ఇంటర్ రెగ్యులర్ సెకండియర్ పరీక్షలకు 4,22,030 మంది విద్యార్థులు హాజరుకాగా, మెఉత్తం రెగ్యులర్ విద్యార్థుల సంఖ్య 9,09,325గా ఉంది. ఒకేషనల్ విద్యార్థుల ఫస్టియర్‌లో 38,553 మంది, సెకండియర్‌లో 33,289 మంది కలిపి మెఉత్తం 71,842 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ప్రైవేట్‌గా పరీక్షలు రాసిని విద్యారుధలు 35,935మంది, మెఉత&ంగా ఇంటర్ ఫస్టియరలో 5,25,848 మంది, సెకండియర్‌లో 4,91,254 మంది విద్యార్థులు కలుపుకొని 10,17,102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అయితే, రెగ్యులర్ ఇంటర్ 3,51,521 మంది అంటే 83 శాతం మంది, ఫస్టియర్‌లో 3,42,979 మంది అంటే 70 శాతం, సెకండియర్‌లో 62శాతం మంది, ఫస్టి యర్‌లో 5,25,848 మంది, సెకండియర్‌లో 4,91,254 మంది విద్యార్థులు కలుపుకొని 10,17,102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అయితే, రెగ్యులర్ ఇంటర్ 3,51,521 మంది అంటే 83శాతం మంది, ఫస్టియర్‌లో 3,42,979 మంది అంటే 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీరణత సాధించారు. ఒకేషన్ ఫస్టియర్‌లో 77శాతం, సెకండియర్‌లో బాలుర ఉత్తీర్ణత శాతం 80 శాతంగా ఉంటే బాలికలు 86 శాతంతోపై చేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో బాలురు 66శాతం ఉత్తీర&ఉణ్లక్కెతే, బాలికల్లో 76శాతంతో ముందు వరుసలో నిలిచారు. ఒకేషన్ సెకండియర్‌లో బాలురు 67శాతం , బాలికలు 84 శాతం ఫస్టియర్‌లో బాలురు 50శాతం, బాలికలు 71శాతం పాస్ అయ్యారు.మరో వైపు ఇంటర్ ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లా మెఉదటి స్థాంలో నిలవగా గుంటూరు 91 శాతంలో రెండో స్థానంలో ఎన్టీఆర్ జిల్లా 89 శాతం ఉత్తీరణత సాధించగా, 73శాతం ఉత్తీరణతతో అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి చివరి స్థానంలో నలిచాయి. ఇంటర్ ఫస్ట్ఇయర్ ఫలితాల్లో 85శాతం, 81శాతం, 79 శాతంలో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా, విశాఖపట్నం నిలిచాయి. ఇక 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానానికి పరిమితమైంది. వచ్చేనెల 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. మరోవైపు విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలి.

### ఉత్తీర్ణత కానివారు నిరాశపడవద్దు..

ఉత్తీర్ణత కాని వారు నిరాశపడవద్దు, రెట్టించిన ఉత్సామంతో మళ్ళీ పరీక్షలు రాయాలని మంత్రి లోకేష్ సూచించారు. ప్రభుత్వ కాలేజీలలో మంచి ఫలితాలు వచ్చాయని మంత్రి నారాలోకేష్ ఆనందాన్ని వ్యక్తం చేసారు.

# రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహ స్వామి హెూమం



నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈరోజు నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహ స్వామి హెూమం నిర్వహిం చారు. హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సభ్యులతో హెూమంలో పాల్గొని, వివిధ శాస్త్రోక్తంగా పూజా క్రతువులు నిర్వహిం చారు. అనంతరం వేద పండితులు ఆశీర్వ చనం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలిచిన గ్రామీణ ప్రాంతపు విద్యార్థిని పలువురు అభినందనలు



నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, జానకయ్య పేట గ్రామానికి చెందిన "కురందాసు శ్రీజ" ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యధికంగా ఎంపీసీ 992/1000 మార్కులు సాధించి ఉత్తరాంధ్ర జోన్ టాపర్ గా నిలిచి పలువురిచే అభినందనలు అందుకున్నారు. తండ్రి నాగేశ్వరరావు జెసిబి డ్రైవర్ గా పనిచేసి కుమార్తెను చదివిస్తున్నారు. చదువు మీద పట్టుదల తో కృషి గా చదివి ఇంత అత్యధిక మార్కులు సాధించిన శ్రీజ ప్రతిభను చూసి తల్లి దండ్రులు కురందాసు నాగేశ్వర రావు, లక్ష్మీ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన కురందాసు శ్రీజ ను జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, గ్రామ సర్పంచ్ కె.సింహాచలం, జానకయ్య పేట గ్రామ ప్రజలు, యువకులు శ్రీజ ను అభినందించారు.

# గురుకులాల్లో ఇంటర్ ఫలితాల్లో భేష్

పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన పలేపు కృష్ణ ఆశ్రిత్ (సి.ఎస్.ఈ గ్రూపులో 982 మార్కులు) 12పీడీఆర్ 21బి మారికవలస ఏపిటీడబ్ల్యూఆర్ ఎస్ఈఈ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు మొదటి సంవత్సరంలో 5,645 మందికి 3,153 మంది ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 5,190 మందిలో 3,786 మంది ఉత్తీర్ణత సాధించారు. అల్లూరి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు తీవ్ర నిరాశపర్చాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 46 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 14వ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 63 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులై చివరి 26వ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల కంటే ఇంటర్మీడియెట్ పరీక్షల్లో గిరిజన గురుకులాల్లో మెరుగైన ఉత్తీర్ణత ఫలితాలు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల కొరత తదితర కారణాలు ఉత్తీర్ణత శాతంపై తీవ్రంగా ప్రభావం చూపాయి. జిల్లా వ్యాప్తంగా 22 మండలాలు ఉన్నాయి. వీటిలో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇంటర్మీడియట్ బోర్డు విద్యా సంవత్సరం అరంభం నుంచి ప్రధాన సమస్యలపై దృష్టి సారించి సిదిద్ది ఉంటే ఇంత దారుణంగా ఫలితాలు ఉండేవి కావని పలువురు అధ్యాపకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో ఉన్న ఎనిమిది గురుకులాల ఇంటర్మీడిట్ కళాశాలలతో పాటు ఒక సీఓఈ/ ఎస్ఈ (మహిళ) కళాశాల్లో ప్రథమ సంవత్సరంలో 1274 మందికి గాన 1046 మంది ఉత్తీర్ణత సాధించగా 228 మంది ఫెయిలయ్యారు. 82.1 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 1317 మందికి గాను 1217 మంది ఉత్తీర్ణులయ్యారు. వంద మంది ఫయిలయ్యారు. 924 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో స్కూల్ ఆప్ ఎక్సెన్స్/కాలేజి అప్ ఎక్సెన్స్ విశాఖ మరికవలసలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాడేరు, గూడెం కొత్తవీధి బాలికల గురుకుల కళాశాలలో 90 శాతం ఉత్తీర్ణులయ్యారు. విశాఖ మారికవలస ఏపీటీడబ్ల్యూఆర్ ఎసఈ బాలికల కళాశాలో చదువుతున్న ప్రథమ సంవత్సరంలో నాలుగురు, ద్వితీయ సంవత్సరంలో నలుగురుఉత్తమ మార్కులు సాధించినందుకు అధికారులు అభినందిస్తున్నారు. గత ఏడాదిలోలో మొదటి సంవత్సరంలో 82 902 శాతం స్వీకరించడంతో వారి సబ్జెక్టును పిల్లలకు బోధించేందుకు సమయం దొరకని పరిస్థితి. ఒక్కో కళాశాలలో పరిమితికి మించి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం,పాఠ్యపుస్తకాలు సకాలంలో అందినప్పటికి ఆపై వారికి బోధించేందుకు అధ్యాపకులు లేకపోవడంతో సిలబస్ పూర్తి చేయలేదు. గత ఏడాదిలోలో మొదటి సంవత్సరంలో 82.902 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 91.766 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధి%శీ%చారు పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 302 మంది విద్యార్థులకు గాను 184 మంది ఉత్వీర్ణత సాధించి 60.93 శాతం ఉత్తీర్ణత పొందారు. ది" సంవత్సరంలో 388 మందిలో 296 మంది ఉత్తీర్ణులై 76.29 శాతం ఉతీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు పలేపు కృష్ణ ఆశ్రిత్ సి.ఎస్.ఇ గ్రూపులో 982 ఉత్తీర్ణులై కళాశాలలో ప్రథమ స్థానం సాధించారని పేర్కొన్నారు.



## ఈనాం భూముల్లో రైతులకు విద్యుత్ సౌకర్యం



గొలుగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇనాం భూముల రైతులకు వ్యవసాయ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ డివిజన్ రెవెన్యూ అధికారి వివి రమణను కలిసామని కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు తెలిపారు. ఈనాం సాగుదారులు వ్యవసాయ సాగుకు విద్యుత్ మోటార్ బిగించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారని ఆ మేరకు ఆర్డీఓను కలిసామన్నారు. ఇప్పటికే రైతులు బోర్లు తవ్వించి విద్యుత్ కనెక్షన్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ విషయంపై స్పీకర్ స్పందించి రెవెన్యూ అధికారులకు సిఫార్సు చేశారని తెలిపార.ు రైతులు విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ఇందుకు సంబంధించిన ఫామ్ 3 మంజూరు చేసేందుకు అంగీకరించారని సందర్భంగా తెలిపారు. కొత్త ఎల్లవరం రెవెన్యూ పరిధిలో ఉన్న వాళ్ళు ఏనా భూముల రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాట్లను వ్యతిరేకిస్తూ రాజయ్య పేటలో భారీ ర్యాలీ

నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయు తలపెట్టిన బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయవద్దని కోరుతూ శని వారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాజయ్య పేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజులు మాట్లాడుతూ విదేశాలలో నిషేధించినట్టి, అదేవిధంగా కాకినాడ జిల్లా యూ.కొత్తపల్లి, తొండంగి ప్రాంతాలలో ప్రజలు వ్యతిరేకించి నటువంటి ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి మత్స్యకారుల ఉపాధికి నష్టం కలిగించే అత్యంత ప్రమాదకర మైన బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం అత్యంత దారుణమని, వెంటనే ప్రభుత్వం నిర్ణయం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాల్లో ఉన్న రసాయనిక పరిశ్రమలు విడుదల చేసే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో కలిసి మత్స్య సంపద నశించిపోయి మత్స్యకారులు ఉపాధి కోల్పోయి వలసలు పోతున్నారు అన్నారు. క్యాన్సర్, ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు భారిన పడుతుంటే మరల ప్రభుత్వం మత్స్యకారులకి శాశ్వతంగా ఉపాధి లేకుండా చేయాలని, ఈ ప్రాంతంలో నివసించే అవకాశమే లేకుండా చేయాలని విదేశాలకు చెందినటువంటి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలతో చేతులు కలిపి వారి లాభాల కోసం ఇక్కడ నివసిస్తున్నటువంటి ప్రజల జీవితాలను చిందరవందర చేయడం కోసం పూనుకుందని, ఒక విధంగా చెప్పాలంటే మత్స్యకారులపై యుద్ధం ప్రకటించిందని చెప్పవచ్చునన్నారు. ఇక్కడ బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయడానికి సంబంధించి గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా జనవరి 8న స్వయానా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయడం అత్యంత దారుణమైనటువంటి పరిస్థితని విమర్శించారు. ఈ విధంగా చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీ, లాభాల కోసం మత్స్యకారులు, కూలీలు, రజకులు కల్లు గీత కార్మికుల పొట్టలు కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే రాజయ్యపేటలో మత్స్యకారుల వేట కోసం ఫిషింగ్ జెట్టి ఏర్పాటు చేసి మత్యకారుల ఉపాధిని కాపాడాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్, సిపిఎం శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు, విద్య కమిటీ చైర్మన్ కోడా కాశీరావు, మాజీ ఎంపీటీసీ పి.తాతీలు, జనసేన నాయకులు పి.స్వామి, మత్స్యకార నాయకులు జి.సోమేశ్వరరావు, బి.నూకరాజు, బి.అప్పలరాజు, ఎం.నరేష్, జీ.అంజీ, సిహెచ్ తాతాజీ, ఎం.బాపూజీ, సిహెచ్, రాజు, పి.ఏడుకొండలు, కె.భూలోక, పి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన విమాన సర్వీసులను పునరుద్ధరించాలి




అనకాపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

విశాఖ నుంచి రద్దు చేసిన ఇంటర్నేషనల్ సర్వీసులను తిరిగి పునరుద్దరించాలని తెలుగు దేశం పార్టీ జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ఇంటర్నేషనల్ విమానాశ్రయం ఒక్క విశాఖపట్నంలోనే గత పది సంవత్సరాల నుండి ఎయిర్ ఏషియా థాయిలాండ్ దేశానికి విశాఖపట్నం నుండి నడపడం వల్ల కనెక్టివిటీగా కాంబోడియా వియత్నాం, హాంగ్ కాంగ్, మకవ్, సంఘన చైనా ఇండోనేషియా, ఫిలిప్పిన్ దేశాలకు పర్యాటక రంగానికి ఆంధ్రప్రదేశ్ నుండి అధిక సంఖ్యలో టూర్లు వెళ్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి రద్దు చేసిన విమాన సర్వీసులను పునరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. గత జనవరిలో ఎయిర్ ఏషియా నిలుపుదల చేసిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు మాట్లాడిన తర్వాత విశాఖపట్నం నుండి మలేషియా థాయిలాండ్ దేశాలకు వారానికి రెండు రోజులు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల 8500 మంది ప్రయాణ సౌకర్యం ఈ మూడున్నర మాసాల్లోనే ప్రయాణం చేశారని, సర్వీస్ కి 85% ఆక్యుపెన్సీ ఉన్నట్లుగా రూఢీ అవుతుందని, ఎయిర్ ఏషియా వారు గతంలో 12 కోట్లు నష్టం వచ్చిందని, ఆ కారణంగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారని, కానీ ఇప్పుడు ఏ కారణం చేత నిలుపుదల చేశారో ప్రకటన రాకపోవడం వల్ల ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ వేసవి కాలంలో సెలవు రోజుల్లో అనేకమంది ప్రయాణాలు చేయడానికి మలేషియా థాయిలాండ్ దేశాలకు ఎయిర్ ఏషియా ద్వారా టిక్కెట్లు బుకింగ్ చేసుకుని ఉన్నారని, ఇప్పుడు సడన్‌గా రద్దు చేయడం వల్ల ప్రయాణికులు గందరగోళంలో ఉన్నారని, 2016లో భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నిర్మించడానికి ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని, ఇప్పుడు ఇంటర్నేషనల్ సర్వీసులు దుబాయ్, మలేషియా, థాయిలాండ్ దేశాలకు విశాఖపట్నం నుండి శాశ్వతంగా రద్దు చేసినట్లయితే, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం పరిస్థితి ఏంటని ప్రజలు ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఫిలిప్పిన్ దేశంలో అనేకమంది డాక్టర్ చదవడానికి వెళుతున్నారని, దీనికి విశాఖపట్నం నుండి మలేషియా కనెక్టివిటీగా ఫిలిప్పైన్స్ వెళ్తున్నారని, అలాగే విశాఖ హైటీ హబ్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఇంటర్నేషనల్ సర్వీసులు రద్దు వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బందులకు గురవు తాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ఆంధ్రప్రదేశ్‌కి తలమానికంగా ఉన్న విశాఖపట్నం వైభవానికి ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని అన్నారు. శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, బిజెపి నాయకులు బొడ్డేడ అప్పల నరసయ్య పాల్గొన్నారు.


## స్టడీ మెటీరియల్ పంపిణీ

నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరులో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్లో ఉన్న విద్యార్థులందరికీ పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్‌ను రాజ్ కమల్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో పిఆర్‌టియు ఎస్.రాయవరం మండల శాఖ ఉచితంగా అందజేసింది. సుమారు 110 మంది విద్యార్థులు గత వారం రోజుల నుండి శిక్షణ పొందుతున్నారు. పాయకరావుపేట, ఎలమంచిలి, కోటవురట్ల నియోజకవర్గాల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి పేద విద్యార్థులు భరోసాగా రాజకమల్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ఉంటుందని వ్యవస్థాపకులు ఎల్ మల్లి జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు భద్రరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోచింగ్ ఉన్నతమైన భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమానంతరం వింగ్స్ ఫౌండేషన్ సెక్రటరీ జయప్రకాష్ పిఆర్‌టియు మండలశాఖ సత్కరించారు. సమన్వయకర్త సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉద్యోగి నారాయణరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్మల, స్వర్ణ గౌరీలు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌తో డైరెక్టర్ బోడపాటి



నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట మెహర్ సీతారాం సుధీర్ తో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు కడప జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. రాష్ట్ర వేర్ హౌస్ మైంటెన్ చేస్తున్న సివిల్ సప్లైస్ స్టాక్ బఫర్ గోడౌన్‌లో ఎంఎల్ఎస్ పాయింట్‌లో చైర్మన్ సుధీర్ తో కలిసి ఆకస్మిక నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంలో కడప డీఎం కార్యాలయంలో జిల్లా ఎమ్ ఎల్ ఎస్ పాయింట్లు బాధ్యులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. వారు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి వినతలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌డబ్ల్యూసి గోడౌన్ నుంచి స్టాక్ పాయింట్‌కి లూస్ బ్యాగ్స్ రాకుండా చర్యలు తీసుకోవాలని, గోడౌన్లో స్టాకింగ్ (స్ప్రేయింగ్ సరిగ్గా లేనందున తక్షణమే నిబంధనల పాటించాలని, సంబంధితులతో సిబ్బందికి హెచ్చరించారు.

## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం రద్దు : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఏప్రిల్ 14న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినందున ఏప్రిల్ 14వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఘన సన్మానం..



ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

నియోజకవర్గ అచ్యుతాపురంలోని శిల్ప గెస్ట్‌హౌస్ నందు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ ధూళి రంగనాయకులు చేతులమీదుగా ఎలమంచిలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన కర్ణం రవికుమార్ ను ఘనంగా సన్మానించారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం కార్యకర్తలు సైనికుల పనిచేస్తున్నారని వారిని అన్ని విధాల ఆదుకుంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాజాన రమేష్, నియోజవర్గం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి మాడుగులలో వాలీబాల్ డప్పుల పోటీలు

వి.మాడుగుల,ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని మాడుగులలో వాలీబాల్, డప్పులు పోటీలు నిర్వహిస్తు న్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ కాలనీ ఏబికే యూత్ ఆధ్వర్యంలో మాడుగుల నియోజకవర్గ స్థాయిలో డప్పుల, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యూత్ తెలియజేసింది. డప్పుల పోటీకి గాను రూ.4000 మొదటి బహుమతి, రెండవ బహుమతి రూ.3000, మూడవ బహుమతి రూ.2000 ఏర్పాటు చేశామన్నారు. ఈ డప్పుల పోటీల్లో పాల్గొనేవారు రూ.100లు నామినేషన్ ఫీజు చెల్లించి చెల్లించి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని నిర్వాహకులు తెలిపారు. అలాగే వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి రూ.10,000, 2వ 8000,3వ 6000, 4వ 4000, 5వ 2000 రూ.లుగా నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోటీలో పాల్గొనే వారు ఈ ఫోన్ నెం.సంప్రదించాలని 9985312990, 8498892845, 81065842396 ఆహ్వానాన్ని తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

### డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ద్వితీయ సంవత్సరం 100% ఉత్తీర్ణత

ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ ప్లస్ జూనియర్ కళాశాలలో, డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు కళాశాలల ప్రిన్సిపల్ తెలియజేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 68 మంది విద్యార్థులు పరీక్షలు 68 మంది పుట్టినరోజు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. 100% ఫలితాలు రావడం చాలా ఆనందదాయకమని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో 92% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బాలిక ఉన్నత పాఠశాల ప్లస్ టులో మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం తెలిపి 82 మంది విద్యార్థులు హాజరుకాగా 51 మంది విద్యార్థులు పుట్టింది సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 97 మంది రెండవ సంవత్సరం 186 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో గీతాంజలి కళాశాల విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ...

ఎలమంచిలి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



పట్టణములోని స్థానిక గీతాంజలి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని కళాశాల డైరెక్టర్ పీవీ తేజశ్రీ తెలిపారు. శనివారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో గీతాంజలి కళాశాలకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎల్లపు ప్రశాంతి 447/470 (ఎంపీసీ) మార్కులు, పిల్లా కావ్య 443/470 (ఎంపీసీ) మార్పులు సాధించినట్లు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివారని, సామాన్య రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధించడం పట్ల కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రభంజనం

పాయకరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తెలిపారు తమ కళాశాల నుండి 15 మంది పైగా విద్యార్థులు 980 కంటే ఎక్కువ మార్కులు సాధించారని తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలు మొదటి సంవత్సర ఫలితాలు ఎంపీసీ నందు ఆర్.ఎస్.ఎన్.నగేష్ 464/470, జి.అనూష 460/470, బైపీసీ నందు ఆర్.నాగసూర్యభవ్య 429/440, ద్వితీయ సంవత్సర ఫలితాలు ఎంపీసీ నందు ఏ.హర్షిత 988/1000, ఎస్.మేఘన 986/1000 బైపీసీ నందు ఎం.సత్య అక్షయ్ 986/1000, సిహెచ్ పూర్ణ శివాని 984/1000 ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్ వి.కె.నరసింహారావు, ప్రిన్సిపల్ వి.వి.ఎస్.బి.భానుమూర్తి, అకాడమిక్ ఇంచార్జి డి.శ్రీలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు

### అగ్రగామిగా నిలిచిన వృత్తి విద్యా విద్యార్థులు -వెనుకబడ్డ జనరల్ విద్యార్థులు

చోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు శనివారం వెలువడిన నేపథ్యంలో చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష ఫలితాలు వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఉమా తెలిపారు. ఈ మొత్తం ఫలితాలలో వృత్తి విద్య విద్యార్థులు ముం దంజలో ఉండగా, సాధారణ ఇంటర్ విద్యార్థులు వెనుకబడ్డారని చెప్పాలి. సెకండ్ ఇంటర్లో మొత్తం 147 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 53 మంది ఉత్తీర్ణత సాధించి 36% ఫలితాలు పొందారు. అలాగే గుర్తి విద్య కోర్సుల్లో 143 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 92 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ ఇంటర్లో 133 మంది విద్యార్థులు పరీక్షలు133 హాజరుకాగా, 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 17 శాతం ఫలితం సాధించారు. అలాగే మొదటి సంవత్సరం వృత్తి విద్య కోర్సుల్లో మంది విద్యార్థులు159 హాజరుకాగా, 81మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 51శాతం ఫలితం సాధించారు. ఈ పరీక్షల్లో సెకండ్ ఇయర్‌లో టాపర్లుగా కాకినాడ వినయ్ 919 మార్కులు, సి.కోమలి 912, ద్వారపురెడ్డి సందీప్ 867, పి.శివ 838, ఎం.అప్పారావు 774 మార్కులు సాధించారన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో టీ.నాగవర్షిని 410 మార్కులు, ఏ పవన్ కుమార్ 384, సిహెచ్ రిషిత 333 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే ఉత్తి విద్య కోర్సుల్లో మొదటి సంవత్సరంలో కే అప్పలరాజు వై యమునా ఎన్ సుజాత కే.హిమదీప్ జి.గంగ భవాని వరుసగా ఐదు స్థానాలు పొందగా, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో వి.పద్మశ్రీ, కే.పద్మ, పి.గణేష్, జె నీరజ్ నాలుగు స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

## నిధులను రప్పించి గోవాడ ఫ్యాక్టరీని ఆదుకోండి

### నారాయణను కలిసిన జిల్లా కమ్యూనిస్టు నాయకులు



చోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి చోడవరం సహకార చక్కర కర్మాగారం (గోవాడ) కార్మిక, కర్షకులను ఆదుకోవాల్సిందిగా ఏ.పీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు జాతీయ కార్యదర్శి నారాయణను శనివారం కలసి వినతిపత్రం సమర్పించారు. నర్సీపట్నంలో సదస్సు కు వచ్చిన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణను అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జిల్లా సిపిఐ కార్యవర్గం కలిశారు. ఈ సందర్భంగా కార్మిక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ చోడవరంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ పూర్తిగా నష్టాలు బాటలో ఉందని అక్కడ ఉన్న యాజమాన్యం పూర్తిగా రైతుకు, కార్మికులకు బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నారన్నారు. కనీసం క్రషింగ్ చేయడానికి సరైన సామర్థ్యం లేకుండా నిరంతరం ఫ్యాక్టరీ ఆగిపోయిన పరిస్థితికి తీసుకొచ్చిన మేనేజింగ్ డైరెక్టర్ తీరుపై స్పందించి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టి, షుగర్ ఫ్యాక్టరీ కి పెట్టుబడి సహాయం కింద 32 కోట్లు విడుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అధికార ప్రభుత్వం నుండి నిధులు వచ్చే విధంగా చర్యలు చేపట్టి, చెరకు రైతులు,కార్మికులు, కాపాడాలని కోరారు. చోడవరం మాడుగుల నియోజకవర్గంలోని సుమారు లక్ష మందికి పైగా కార్మికులు కర్షకులు చోడవరం సదస్సు పై ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశారు చోడవరం చక్కెర కర్మాగారాన్ని వ్యవసాయ కార్మికులను కాపాడాలని కోరారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణను కలిసి, వినతి పత్రం అందజేసిన వారిలో రెడ్డిపల్లి అప్పలరాజు తో పాటు అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు, రైతు సంఘం నాయకులు సీత బెనం నాయుడు. కన్నయ్య దొర, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.

## సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తి దారుల సంస్థ గురించి అవగాహన సదస్సు



వి.మాడుగుల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కేజే పురంలో సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తి దారుల సంస్థ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం కేజే పురం గ్రామ సచివాలయంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల పాడి రైతులకు సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తి దారుల సంస్థ గురించి అవగాహన కల్పించడానికి, సభ్యులుగా నమోదు చేయించడం సదస్సును ఏర్పాటు చేశారు. సంఘమిత్ర ఫార్డర్ ప్రొడ్యూసర్స్ అండ్ గ్రోవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ నుంచి చిట్టెమ్మ (ప్రెసిడెంట్), అప్పలనాయుడు (వైస్ ప్రెసిడెంట్) ఆ సొసైటీ మెంబర్లు ఈ కార్య క్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం మాడుగుల పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. డా.వి.చిట్టి నాయుడు ఈ కార్యక్రమం గూర్చి మాట్లాడుతూ మన మండలంలోని 45 మంది రైతులను మెంబర్లుగా నమోదు కావలసినదిగా కోరారు. ఈఎఫ్‌పిఓలో మెంబర్లుగా జాయిన్ అవ్వడం వల్ల పాడి రైతులకి కలిగే ఉపయోగాలను గూర్చి వివరించారు. సభ్యులుగా చేరాలంటే కనీసం రూ. 500 నుండి రూ.2000 వరకు షేర్ ధనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం పూర్తయ్యేసరికి 13 మంది పాడి రైతులు మెంబర్లుగా నమోదయ్యారు. మండలంలోని పాడి రైతులు ఇంకా ఎవరికైనా ఆసక్తి ఉంటే వారు కూడా మెంబర్లుగా నమోదు అవ్వడానికి సంబంధిత సచివాలయంలోని పశుసంవర్ధకశాఖ సహాయకులను సంప్రదించవలసినదిగా కోరడమైనది. కేజె.పురం, ఎం.కోడూరు పశు వైద్యాధికార్లు డా.మణిలక్ష్మణ్, డా.అరుణ కిరణ్ హాజరయ్యారు. సభ్యులుగా చేరడానికి కావలసిన డాక్యుమెంట్లు ఆధార కార్డు జిరాక్స్, 3 పాస్ పోర్ట్ ఫొటోలు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, 1బి లాండ్ జెరాక్స్, నామినీ ఎవరైనా /వారి బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కలిగి ఉండాలని తెలిపారు.

## మద్యం వ్యసనానికి దూరంగా ఉండేందుకు ఉచిత చికిత్స



అనకాపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

నాటుసారా వంటి మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఆల్కహాల్ వ్యసనం నుండి విముక్తి పొందడానికి ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న జిల్లా డి.అడిక్షన్ కేంద్రంలో ఉచితంగా చికిత్స అందించబడుతుందని జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి వి.సుధీర్ తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా, ఆల్క హాల్ వంటి మత్తు పదార్థాలుకు సంబంధించి అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన 'కమిటీ ఆన్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ సభ్యులు శనివారం మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న ఆర్‌హెచ్‌ఐ మాగ్నిజిట్ ఇండియా పరిశ్రమలోని కార్మికులకు ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి వి.సుధీర్ మాట్లాడుతూ నాటుసారా వంటి మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఆల్కహాల్ వ్యసనం నుండి విముక్తి పొందడానికి ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న జిల్లా డి అడిక్షన్ కేంద్రంలో చేరితే ఉచిత భోజనం, వసతి సౌకర్యంతో 30 రోజుల పాటు ఉచితంగా చికిత్స అంది స్తున్నామని తెలిపారు. కేర్ కమిటీ సభ్యులు సీడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి సన్యాసిరావు మాట్లాడుతూ ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గూర్చి పారిశ్రామిక కార్మికులకు వివరించి ఆరోగ్యంను కాపాడుకోవాలని సూచించారు. ఏఇఎస్ రాజశేఖర్, అనకాపల్లి ఎక్సైజ్ సీఐ వై.లక్ష్మీనాయుడు, ఆర్‌హెచ్‌ఐ కంపెనీ ప్లాంట్ హేడ్ నాగేశ్వరరావు, కంపెనీ ప్రతినిధులు శంకర్, వెంకట సత్యం, ఎక్సైజ్ ఎస్ఐ గణేష్, సర్వే జనో ఐక్య వేదిక ఎన్‌జిఒ అధ్యక్షుడు కోరిబిల్లి పరమేష్, కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## 14న అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవం

### సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జనార్దన్ రావు

పాడేరు, ఏప్రిల్12, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాన్ని ఈ నెల 14వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు జనార్దన్ రావు తెలిపారు. ఆ రోజు ఉదయం 10గం.కు పాత బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకరణ, పబ్లిక్ మీటింగు ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రూ.36.08 లక్షలతో నాలుగు సాగునీటి పథకాలు పనులు : ఏఇ హరి



రాజవొమ్మంగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో రూ.36.08 లక్షల ఐ.టి.డిఏ నిధులతో నాలుగు సాగునీటి పథకాల మరమ్మత్తులు, పూడికతీత పనులను నీటి సం ఘాలు ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందని చిన్న తరహా నీటి పారుదలశాఖ ఏ.ఇ హరి తెలిపారు. జడ్డంగి మదేరు అనకట్ట రూ.9.98 లక్షలు, దొనేలపాలెంలో గల దాటు గొమ్మి కాలువకు రూ. 9.20 లక్షలు, ఊర్లకులపాడు గ్రామ బండరాయి కొండ రిజర్వాయర్ రూ.6.92 లక్షలు, రాజవొమ్మంగి అప్పలరాజు పేట సమీప వట్టిగడ్డ రిజర్వాయర్ రూ.9.98 లక్షలుతో అభివృద్ధి పనులను చేయనున్నట్లు వివరించారు.

## ఇంటర్లో 92 శాతం

దుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 92శాతం ఉతీర్ణత నమోదయ్యిందని ప్రిన్సిపల్ ఎంవీఎస్ నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదల అయిన ఇంటన్ ఫలితాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పస్టియర్లో 190మంది పరీక్షకు హాజరుకాగా 115 మంది ఉతీర్ణత సాధించగా 60శాతం వచ్చిందన్నారు. ఇంటర్ సెకెండ్ ఇయర్లో 180మందికి 171మంది ఉతీర్ణత సాధించగా 92 శాతం వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

### కేజీబీవీలో 100శాతం..

స్థానిక కస్తుర్బా గాంధీ గురుకుల విద్యాలయ కళాశాలలో 100శాతం ఉతీర్ణత వచ్చిందని ప్రత్యేక అధికారిని భవాని తెలిపారు. పస్టియర్లో 38కి 34మంది ఉతీర్ణత సాధించగా, సెకెండ్ ఇయర్‌లో 37 మందికి 37మంది ఉతీర్ణత సాధించారని ఆమె పేర్కొన్నారు.

## సీతంలో కళాశాలలో "కెరీర్ మార్గదర్శకత్వం" పై ఉపన్యాసం

మాధవధార, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో సీతం కళాశాలలో శనివారం కెరీర్ మార్గదర్శకత్వం అనే అంశంపై టెక్ మహీంద్ర కంపెనీలో సీనియర్ క్యూ.ఏ లీడ్ గా చేస్తున్న ఆరాధ్యుల.మాధవి అతిథి ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే కంప్యూటర్ సైన్స్ పాఠ్యాంశాల్లో అవగాహన పెంచుకోవాలని, పలు ఆఫీస్ లలో జరిగే అవగాహన సదస్సులకు వెళ్లి కంప్యూటర్ సైన్స్ లో ప్రావీణ్యం పెంచుకోవాలని పిలుపునిచ్చారు.వీటి ద్వారా కొత్తగా వస్తున్న టెక్నాలజీ లో,సాంకేతికతతో కూడుకున్న ప్రావీణ్యం పెరుగుతుందని,అలాగే సమయపాలన పాటించాలని,దానివలన విజయం సాధిస్తారన్నారు.ఇందులో భాగంగా కంప్యూటర్ సైన్స్ లో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మజ్జి.శశిభూషణ రావు మాట్లాడుతూ అనుభవజ్ఞులు అందించిన ఉపన్యాసమును భవిష్యత్తుకు ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి,మొదటి సంవత్సర విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలత,ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో శనివారం పనిచేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

### కక్షి దారులకు వెంటనే దస్తావేజులు అందజేత

అనందపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండో శనివారం ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పనిచేసింది. ఈ మేరకు సిబ్బంది కక్షిదారులతో స్నేహ పూర్వకంగా మెలిగి రిజిస్ట్రేషన్లు చేశారు. ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ సాయికుమార్ రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులను కక్షి దారులకు వెంటనే అందజేశారు. రెండో శనివారం కార్యాలయం పనిచేయడం ఉద్యోగులకు ఉపకరించింది. దీంతో రిజిస్ట్రేషన్లకు వచ్చినవారు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇంటర్‌లో కేజీబీవి విద్యార్థుల ప్రతిభ



ఆనందపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని నేలేరులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్ లావణ్య విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎన్. వసంత 1000 మార్కులకు 975 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, కే.హేమలత 958 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎల్. శ్రీ యామిని 470 మార్కులకు 452 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోను, ఎన్.వాసవి 470 మార్కులకు 432 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. నలుగురు విద్యార్దులు 900 కు పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎస్.లావణ్య తెలిపారు.

## శ్రీశ్రీ సిద్ధి సంగమేశ్వర స్వామి జీవ ధ్వజస్తంభ ప్రతిష్టలో టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి



పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు పంచాయతీ సంగోడి గ్రామంలో శివాలయం దేవస్థానంలో శనివారం శ్రీశ్రీ శ్రీ పార్వతి సమేత సిద్ధి సంగమేశ్వర స్వామి వారి జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేద పండితులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొని శివునికి అభిషేకం అనంతరం జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి మాట్లాడుతూ జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని దైవ సన్నిధికి వెళ్ళటం దైవ అనుగ్రహం కావాలని కోరుతున్న ఈ పరిస్థితుల్లో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని సనాతన ధర్మాన్ని కాపాడుతూ భక్తి భావంతో వేలాదిమంది సంగోడి గ్రామంలో ఉన్న ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేయటం దేవుని ఆశీర్వాదాలు పొందటం శివుని నామాన్ని స్మరిస్తూ అనేకమంది భక్తులు వెళ్ళటం ఎంతో ఆనందింప చేస్తుందని ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి వేద పండితులు రావటం హెూం శాంతి వారు ఆధ్యాత్మికంగా సన్నిధిని నడపడం అది గిరిజన ప్రాంతంలో ఉండటం ఎంతో మంచిదని హెూం శాంతి వారికి సేవ భావం ఉంటుందని ప్రేమ ఆప్యాయత పంచే గుణం ఓం శాంతి వారికి ఉంటుందని వారి ద్వారా అనేక విషయాలు నేర్చుకోగలుగుతున్నామని వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ చేయటం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న ఓం శాంతి వారిని అభినందిస్తున్నామని ధ్వజస్తంభ మహోత్సవానికి వచ్చిన పండితుల ఆశీర్వాదం పొందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని సంగోడి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమం లో హెూం శాంతి ప్రతినిధులు, వేద పండితులు, టిడిపి నాయకులు మురళి మహేష్ మాజీ సర్పంచ్ వెంకట్రావు వందల సంఖ్యలో భక్తులు వందలాదిమంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రతిభను చాటిన గురుకుల గిరిజన విద్యార్ధినులు





రాజవొమ్మంగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

శనివారం వెలువడిన ఇంటర్మీడి యట్ రెండు సంవత్సరాల్లో రాజ వొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు ప్రతిభను చాటారు. ఫలితాల్లో మం డలంలో ప్రధమస్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, సంతోషి కుమారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరం లో 132 మంది పరీక్షలను వ్రాయగా 77 మంది ఉత్తీర్ణతను సాధించారు. రెండో సంవత్సరంలో 132 మందికి 77 మంది ఉత్తీర్ణతను పొందారు. రెండో సంవత్సరంలో ఎంపిసి 909 మార్కులు, బైపిసి గ్రూపులో 900, హెచ్.ఇ.సి గ్రూపులో 807 మార్కులను పొందారన్నారు. మొదట సంవత్సరంలో యం.పి.సి గ్రూపులో 385 మార్కులు, బై.పి.సి గ్రూపులో 407 మార్కులు, హెచ్.ఇ.సిలో 403 మార్కులను పొందారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం వివరిం చారు. రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదట సంవత్సరంలో 136 మంది పరీక్షలను వ్రాయగా 69 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రావి శిరీష అన్నారు. రెండో సంవత్సరంలో అన్ని గ్రూపులు కలిపి 122 మంది పరీక్షలను వ్రాయగా 61 మంది ఉత్తీర్ణతను పొందారన్నారు. సి.ఎస్.ఇ ఒకేష నల్లో 14 మందికి ఒక్కరూ పాస్ కాలేదు. రెండో సంవత్సరంలో 16 మంది 13 మంది ఉత్తీర్ణతను సాధిం చారు. రెండో సంవత్సరంలో యం.పి.సిలో హేమంత్ 800 మార్కులు, శుభాష్ చంద్ర 774, వై.లిఖిత 754 మార్కులు, బైపి.సి కె.ఇందిర ప్రియదర్శిని 860, ఎన్.సత్య గాయిత్రీ 762, డి.రేవతి దుర్గాదేవి 757 మార్కు లు, సి.ఇ.సి గ్రూపులో జె.శివ ప్రియదర్శిని 632, పి.పార్వతి 557 మార్కులు, హెచ్.ఇ.సి గ్రూపులో యం. ఎన్.డి.ఆర్ ప్రసాద్ 605 మార్కులు, కె.కల్యాణి 660 మార్కులు, సి.ఎస్.సి ఒకేషనల్ గ్రూపులో సి.హెచ్. శివకుమార్ 779మార్కులు, కె.దివ్యశ్రీ 733 మార్కులను సాధించారని అన్నారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి సంవత్సరంలో 12 మంది పరీక్షలకు హాజరు కాగా, ఆరుగురు ఉత్తీర్ణత పొందారని ప్రిన్సిపాల్ డి.వి. గోపాలకృష్ణ తెలిపారు. రెండవ సంత్సర ముగ్గురు(3) విద్యార్థినులు పరీక్షలను వ్రాయగా ముగ్గురు ఉత్తీర్ణతను సాదించారని ప్రిన్సిపాల్ డివి గోపాలకృష్ణ వెల్లడించారు. అధ్యాపకులు ఆశాప్రిక్కిల, బొజ్జియ్య,హరినాద్, తేజశ్విని, లోవరాజు పాల్గొన్నారు.


## గడుఓకుర్తి సచివాలయ కార్యదర్శిగా విజయలక్ష్మి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలో గల గడుఓకుర్తి సచివాలయ పంచాయతీ కార్యదర్శిగా వి.చంద్రవిజయలక్ష్మి విధుల్లోకి చేరినట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. కాకినాడ జిల్లా సర్పవరం.. 2 సచివాలయం నుండి బదిలీపై వచ్చినట్లు విజయలక్ష్మి అన్నారు.

## రైతు గుర్తింపు కార్డు ఆన్లైన్ నమోదు ప్రారంభం

### మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు



చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని రైతులకు రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రారంభించామని చింతపల్లి వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిరాయితీ పట్టాతో పాటు రోఫర్ పట్టా కలిగిన రైతులకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. ఇందులో పీఎం కిసాన్ లబ్దిదారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ద్వారా రైతులకు వ్యవసాయ అనుబంధ శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ పథకాలు పొందవచ్చు అన్నారు. విత్తనాలు వ్యవసాయ పరికరాలు అన్నదాత సుఖీభవ అంటే పథకాలకు ఈ ఆన్లైన్ నమోదు తప్పనిసరి అన్నారు. రైతులందరూ విధిగా మీ రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఆన్లైన్ నమోదు చేయించుకోవాలని కోరారు. భూమి ఉన్న కవులు కౌలు రైతులు, భూమిలేని కౌలు రైతులు కౌలు కార్డుల నిమిత్తం ముందుగా మీ రైతు సేవా కేంద్రంలో సాగు వివరాలు తెలియచేస్తూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కౌలు చట్టం 2024 ప్రకారం గ్రామసభ పెట్టి బహిరంగ విచారణ ద్వారా కౌలు రైతులను గుర్తించి వారికి కౌలు కార్డులను అందించడంతోపాటు వ్యవసాయ అనుబంధ శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను పొందవచ్చునని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## బాలారంను గ్రామ సచివాలయంగా మార్పు చేయాలి

### జిల్లా కలెక్టర్ను కోరిన పంచాయతీ సర్పంచ్ అప్పన అప్పలనరస


కొయ్యూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



బాలారం గ్రామపంచాయతీని గ్రామ సచివా లయంగా మార్పు చేయాలని, లేదంటే కంట్రోల్ గ్రామ సచివాలయం పరిధిలోకి తీసుకు రావాలని బాలారం పంచాయతీ సర్పంచ్ అప్పన అప్పల నరస నేతృత్వంలో పంచాయతీ వాసులు జిల్లా కలెక్టర్ కి వినతిని అంద చేశారు. ఇంతవరకు బాలారం గ్రామపంచాయతీని 7 కి.మీ.దూరం లో ఉన్న బకులూరు సచివాలయ పరిధిలో ఉంచారని, తాజాగా జరిగిన రేషనలైజేషన్లో భాగంగా 8కి.మీ. దూరంలో ఉన్న ఆడాకుల గ్రామసచివాలయంలో విలీనం చేశారని, దీనివలన పంచాయతీ పరిధిలోని బాలారం, పాతబాలారం, బెజ్జంగి, డి.మల్లవరం గ్రామాల సుమారు 2500మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం గ్రామ సచివాలయానికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్కు వివరించారు. బాలారం ప్రత్యేక గ్రామ సచివాలయంగా ఉంచాలని, లేదంటే 1కి.మీ. దూరంలో ఉన్న కంటారం గ్రామ సచివాలయంలో కలపాలని సర్పంచ్ అప్పన అప్పలనరస కోరారు.

## శ్రీ హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ

గాజువాక,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ విజయోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ గాజువాక వంటిల్లు కూడలి నుండి కార్యక్రమ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్, టిడిపి నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, జనసేన నాయకులు గంధం వెంకటరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కల్యాణార్ధం ప్రతి ఏటా నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర పది వేల మంది భక్తులతో బీచ్ రోడ్డు పార్కు హోటల్ నుండి ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వరకు మేలతాళాలతో పండుగ వాతావరణంలో కొనసాగిందని అన్నారు. విశాఖ నలుమూలల నుండి భక్తులు తరలి వచ్చారని అన్నారు. గాజువాక ప్రాంతంలో ఉన్న హిందువులంతా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, సిరసపల్లి సూరరాజు,వాసు,ముసలయ్య ,సంతోష్, కృష్ణారెడ్డి గాంధీ,గోవింద్ ,జిలకర్ర రమణ,భువనేశ్వరి, గోశానిగ్,అప్పలరాజు, అప్పలరెడ్డి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో సోవ్వా

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా పంచాయతీలో శుక్రవారం రాత్రి నుంచి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రాంతం గిరిజనులు అందాకారంలో ఉన్నారు. రెండు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేకపోయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అఆ ప్రాంత గిరిజనులు వాపోతున్నారు. వెంటనే స్పందించి విద్యుత్ సౌకర్యం కలిపించాలని గిరిజనులు కోరుతున్నారు.

## ఆసుపత్రులలోనే ప్రసవం పొందాలి : వైద్యాధికారిణి డీ.కే.హిమబిందు



చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

గర్భిణులు విధిగా ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలని ధార కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందుఅన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో వైద్యుల సూచన మేరకు చింతపల్లి ఏరియా హాస్పిటల్కి వెళ్లి స్కానింగ్ చేయించుకోవాలన్నారు. స్కానింగ్ చేయించుకోవడం వల్ల ప్రమాదకరమైన ప్రసవాలను ముందుగా గుర్తించవచ్చునన్నారు. గర్భిణులు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ పోషకాహారం తీసుకోవాలన్నారు. పురిటినొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా ఆస్పత్రిలో చేరాలన్నారు. చింతపల్లి, గూడెంకొత్త వీధిలో గర్భిణుల వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయని, పురిటి నొప్పులు వచ్చేవరకు ఈ వసతి గృహాల్లో వైద్యుల పర్యవేక్షణలో బస చేయాలన్నారు. గర్భిణుల కు వసతి గృహంలో పూర్తి స్థాయి సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులోనున్నాయన్నారు. గర్భిణు లు, సహాయకులకు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ వసతి గృహం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహాల్లో ప్రసవం పొందడం తల్లి బిడ్డ ఆరోగ్యానికి క్షేమకరం కాదని ఎట్టి పరిస్థితుల్లో ఆసుపత్రులలోని ప్రసవం పొందాలని ఆమె తెలిపారు.

## ఇంటర్ ఫస్టియర్ 94శాతం సెకండ్ ఇయర్ 98 శాతం ఉత్తీర్ణత

### కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథరావు

కొయ్యూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ప్రథమ సంవత్సర ఇంటర్మీడియట్ విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణత పొందగా, ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ విద్యార్థులు 98శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కాకరపాడు గురు కుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జగన్నాథరావు తెలిపారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 108 మంది పరీక్ష రాయగా వారిలో 106 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత పొందినట్టు, అలాగే ప్రథమ సంవత్సర ఇంటర్మీడియట్ విద్యా ర్థులు 93 మంది పరీక్ష రాయగా, వారిలో 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్టు ప్రిన్సిపాల్ జగన్నాథరావు వివరించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులలో ఎం.అయ్యప్ప స్వామి(బైపిసి) 864 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, ప్రథమ సంవత్సరం విద్యార్థులలో కె.సంతోష్(ఎంపీసీ) 389 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్టు ప్రిన్సిపాల్ జగన్నాథరావు వివరించారు.

## అంతర్లలో వాహనాల తనిఖీ : చింతపల్లి ఎస్ఐ వెంకట రమణ



చింతపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఏఎస్ పి నవజ్యోతి మిశ్రా, సీఐ వినోద్బాబు ఆదేశాలతో మండలంలోని అంతర్ల గ్రామంలోని జాతీయ రహదారి 512పై వెళ్లే వాహనాలను శనివారం స్థానిక ఎస్సై వెంకటరమణ తనిఖీని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వాహనాల కు సంబంధించిన పేపర్లు, వాహనదారునికి సంబంధించిన లైసెన్సు అలాగే శిరస్రానం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా రోడ్లను బాగా వెడల్పు చేశారని దీనితో చాలామంది యువత అధిక వేగంగా వెళుతున్నారని అన్నారు. దీనివలన సక్రమ మార్గంలో వచ్చిన ప్పటికీ అధిక స్పీడ్తో వచ్చిన వారు చేసిన ప్రమాదం వల్ల అవతల వాళ్ళు సర్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. నిదానమైన ప్రయాణం చేయాలని మన కోసం భార్య బిడ్డలు కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందన్నారు. క్షేమంగా ఇంటికి చేరినప్పుడు అందరికీ ఆనందంగా ఉంటుందన్నారు. అలాగే గంజాయి వంటి మత్తుపదార్థాల సాగుకు, రవాణాకు, వాటిని సేవించడానికి యువత దూరంగా ఉండాలన్నారు. చాలామంది మైనర్ బాలలకు డ్రైవింగ్ లైసెన్స్లు ఉండవని, శిరస్త్రాణం ధరించారని అటువంటివారు ప్రమాదంలో మరణించినప్పటికీ ఏ విధమైన భీమ డబ్బులు రావు అన్నారు. కాబట్టి అందరూ తప్పనిసరిగా శిరస్రానం ధరించాలని, నియమిత వేగంతో ప్రయాణించి గమ్యాలను చేరుకోవాలని ఎస్సై సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతాడ పంచాయితీలో 'పల్లెకు పోదాం'

### ముఖ్య అతిథిగా రాష్ట ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు



కొయ్యూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

బిజెపి అధినాయకత్వం పిలుపుమేరకు మండలం లోని అంతాడ పంచాయతీ గంపరాయి, ఎద్దు మామడి, సింగధార, గ్రామాలలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా బిజెపి పాడేరు అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు హాజరవగా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సెగ్గే సన్యాసిరావు,జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెలరాజు,కార్యదర్శి వరుణ్ రాజు ,జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు రీమెల చంద్రావు, అన్నపూర్ణ, జీకే వీధి మండల ప్రధాన కార్యదర్శి అచ్యుత్ పాల్గొని గ్రామంలో ఉన్న పీవీ టిజి కుటుంబాల యొక్క సమస్యల పైనా మంచినీరు, రోడ్లు, ఇప్పుడు జరుగుతున్నటువంటి జన్మన్ హౌసింగ్ పైన, పర్యవేక్షణ, చేసారు, అలాగే స్థానిక సమస్యలు స్కూలు, అంగనవాడి, రోడ్డు సమస్య, అంతాడ నుండి మెయిన్ రోడ్డు రంపులు మీదుగా 8 కి.మీ. రోడ్డు సమస్య ఉన్నాయని గ్రామస్తులు, పెద్దలు బిజెపి నేతల దృష్టికి తీసుకువచ్చారు.

## 4, 200 రైతు రిజిస్ట్రేషన్లు పూర్తి : ఏ.ఓ చక్రధర్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో 4200 మంది రైతులు వివరాలను రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యిందని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు. 6,644 మంది రైతులు ఉన్నారన్నారు. ఇంకా 2, 444 మంది రైతులు వివరాలల్లో కొండ పోడు, ప్రభుత్వ భూములు వలన రిజిస్ట్రేషన్ జరగలేదన్నారు.

## ఆఫీసర్స్ క్లబ్లో రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గాజువాక,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:

1974-1975 సంవత్సరంలో హిందుస్థాన్ షిప్ యార్డ్,గాంధీ గ్రామ్ హై స్కూల్లో 10వతరగతి చదివిన విద్యార్థులందరికీ 2025 సంవత్సరం నాటికి 50 సంవత్సరములు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని 10వ తరగతి బి సెక్షన్ విద్యార్థి బోగ విల్లి నాగభూషణం శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సిరిపురం జంక్షన్, రేడియో స్టేషన్ ఎదురుగా, ఆఫీసర్స్ క్లబ్లో లో ఉదయము 9: 00 నుండి సాయంత్రం 4-00 వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగునని పై కార్యక్రమమునకు అమెరికా నుండి పీలా ప్రకాష్ అనే పూర్వ విద్యార్థి తో పాటు బెంగళూరు,ముంబై, మద్రాస్,హైదరాబాద్ మొదలగు ప్రాంతాలనుంచి కూడా పూర్వ విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఇంకా ఈ విషయం తెలియనివంటి వారు ఏదైనా సమాచారం కొరకు దయచేసి ఈ నెం ను 82973 89916 సంప్రదించాలని భూషణం తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజలు

ఆరిలోవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



అయ్యప్ప స్వామి వారి జన్మదిన సందర్భంగా స్థానిక 9వ వార్డ్ పరిధిలోగల విశాలాక్షి నగర్ శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ భక్త తుకారాం రామాలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజలు చేశారు. ఆలయంలో ఉదయం నుండే విశేష పూజలు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన పడిపూజ లో గాయకుడు దుర్గాప్రసాద్ పాండా పాడిన అయ్యప్ప భక్తి గీతాలు అందరినీ అలరించాయి. శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ వ్యవస్థాపకులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత బైపల్లి సోమేశ్ గురుస్వామి, గోపి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు.

## తీవ్ర మనస్థాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య...

భీమునిపట్నం ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

ఇంటర్ పరీక్షల ఫలితాలలో ఫెయిల్ అయ్యానని మనస్థాపం చెందిన ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భీమునిపట్నం తగరపువలస లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు కొండపేట ప్రాంతానికి చెందిన గుండు. చరణ్ తేజ (18) ఇంటర్మీడియట్ తగరపువలస శశి కళాశాలలో చదువుతున్నాడు. మార్చి నెలలో రాసిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు ఈ నేల 12 వ తేది శనివారం విడుదల అయ్యాయి. ఆ పరీక్ష ఫలితాలలో చరణ్ తేజ ఫెయిల్ అవ్వడంతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## అత్యంత వైభవంగా.. శ్రీ సిద్ధి సంగమేశ్వర స్వామి వారి జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ



పాడేరు, ఏప్రిల్12, ప్రభాతవార్త

పాడేరు మండలం సంగోడి గ్రామంలో బ్రహ్మకుమారీస్ (ఓం శాంతి), సంగోడి శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం గం.7:25 నిము షాలకు శ్రీ పార్వతీ సమేత సిద్ధి సంగమేశ్వర స్వామి వారి జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా నవగ్రహములు, కాలభైరవుడు, ఛండీశ్వరుడు, దక్షిణామూర్తి, జంట నాగులు మొదలైన నూతన విగ్రహముల ప్రతిష్ఠ అత్యంత భక్తి శ్రద్ధలతో శైవాగమ విధి విధానాలతో తెనాలి నుండి విచ్చేసిన 500 ఆలయాలకు పైగా ప్రతిష్ఠ చేయించిన శ్రీ మామిళ్లపల్లి వెంకట సుబ్బరాయ శర్మ ప్రధాన అర్చకత్వమున 10 మంది శైవాగమ పండితులచే అతి వైభవంగా ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిమిత్తం కాకినాడ, కోనసీమ, రాజమండ్రి, అల్లూరి జిల్లాల బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రాల సబ్ జోనల్ ఇంచార్జి రాజయోగిని రజని దీదీ, పూజ్యపాద శ్రీ సత్యానంద గిరి స్వామీజీ, శ్రీ సద్గురు గీతాశ్రమాధిపతులు, అంబేద్కర్ కోనసీమ జిల్లా. వీరిద్దరి దివ్య కర కమలాలచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది గ్రామస్తులు, పుర ప్రముఖులు హాజరయ్యారు.జనసేన పార్టీ అధ్యక్షులు డా.వంపూరి గంగుల య్య, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, దారెల సర్పంచ్ పాండు రంగస్వామి, రాములపుట్టు సర్పంచ్ చిట్టిబాబు, మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ, విశ్వేష్, పాడేరు నుండి కొట్టగుల్లి. శ్రీ ఉమానీలకంటేస్వర స్వామి ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు, కొట్టగుల్లి రామారావు, మండల విద్యాశాఖ అధికారి సరస్వతి దేవి, రాజుబాబు, ప్రభాకర్, దంపతులు తదితరులు హాజరై దర్శించుకున్నారు. ఉప్పల వెంకట రత్నం, వైదేహి దంపతులు వెండి ధ్వజస్తంభ నమూనాని ప్రతిష్ఠ సందర్భంగా అందించారు. పాడేరు తహశీల్దార్ వంజంగి త్రినాధ్ నాయుడు,దంపతులు,మాజీ జిల్లా ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ పాల్గొన్నారు. రిటైర్డు ఎట చిరంజీవి పడాలు దంపతులు, నవగ్రహాలలో శని విగ్రహాన్ని అందించి మూడు రోజుల పూజలో పాల్గొన్నారు. సంగోడి గ్రామంలోని దంపతులు పీటలు మీద మూడు రోజులపాటు కూర్చు న్నారు. సంగోడి గ్రామస్తులు, మినుములూరు, రాములపుట్టు, గెడ్డంపుట్టు, కుమ్మరిపుట్టు మొదలైన గ్రామాలు నుండి భక్తులు అనేకమంది పాల్గొని ఈ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి స్వామి వారి అనుగ్రహము పొంది అన్నప్రసాదం స్వీకరించారు. బ్రహ్మకుమారీస్ (ఓంశాంతి), సంగోడి శాఖ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చింతూరు మన్యంలో పట్టుకు ప్రాణం పోస్తున్న ఐటీడీఏ

### పైడిగూడెం కేంద్రంగా పట్టు చీరల తయారీకి శ్రీకారం -వన్ధన్ యోజన ద్వారా గిరిజనులకు లబ్ధి ఎంఎస్పిల ద్వారా జీవనోపాధి కల్పనే లక్ష్యం



చింతూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

చింతూరు మన్యంలోని ఆదివాసీల ద్వారా పట్టుచీరల తయారీ, ఉత్పత్తికి చింతూరు ఐటీడీఏ శ్రీకారం చుడుతుంది. కూనవరం మండలం పైడిగూడెం కేంద్రంగా యూనిట్ను నెలకొల్పి పట్టుకు ప్రాణం పోస్తుంది. తద్వారా గిరిజన గ్రామాల్లో పట్టుగూళ్ల పెంపకం చేపట్టే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఇక్కడ పండించిన పట్టు కాయల ద్వారా ఇక్కడే దారాన్ని తీసి పట్టు ఉత్పత్తుల తయారీకి ఐటీడీఏ శ్రీకారం చుడుతుంది. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పైడిగూడెం ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి శనివారం ట్రైలర్ కు శ్రీకారం చుట్టారు. పైడిగూడెం తస్సార్ సిల్క్ సమీప భవిష్యత్తులో వేలమంది యువతీ యువకులకు జీవనోపాధి కల్పించడంతో పాటు వారి కాళ్లపై వారే నిలబడేలా చేసి ఆర్థికంగా వారిని అభివృద్ధి చేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలను సహకారం చేయనుంది. చింతూరు ఐటీడీఏ పరిధిలోని చింతూరు, కూనవరం, విఆర్ పురం మండలాల్లోని అన్ని గిరిజన గ్రామాలు దట్టమైన అడవులను ఆనుకొని ఉన్నాయి. ఏపీలో సెరికల్చర్లో భాగంగా అడవుల్లోని మద్ది చెట్లపై పట్టుపురుగుల పెంపకానికి చింతూరు ఏజెన్సీ అనువైనదిగా ఇప్పటికే ఏపీ ప్రభుత్వం గుర్తించింది. మద్ది చెట్ల మీద పట్టుపురుగులు పెంచి పట్టు కాయలు తయారు చేయడానికి చింతూరు ఐటిడిఏ పరిధిలోని చింతూరు, కూనవరం,విఆర్ పురం మండలాలు అనువుగా ఉన్నాయి. దానితో ఈ మూడు మండలాల్లోని దాదాపు 32 గ్రామాల్లో పట్టుపురుగుల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించి సుమారు 1600 మంది గిరిజన రైతులు పైసా పెట్టుబడి లేకుండా ఒక్కో సీజన్లో ఒక్కో రైతు సుమారు రూ.30,000 నుంచి రూ.80000 వరకు ఆదాయాన్ని పొందుతున్నారు. ఇప్పటికే దాదాపు 10 గ్రామాల్లో ఐటీడీఏ ద్వారా పట్టు దారాన్ని తీసే యంత్రాలను అందజేయడంతో పాటు పట్టు దారాన్ని తీసే విధానంపై అనేకమందికి శిక్షణ ఇవ్వడంతో ఈ ప్రాంతంలో ఇప్పటికే పట్టు గుళ్ళతో పట్టు దారాన్ని తయారు చేస్తున్నారు. దీనికోసం సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా ప్రతి ఏడాది జూన్ నుంచి డిసెంబర్ వరకు మూడు సీజన్లో కావడంతో 1600 మంది రైతులకు ఒక్కో రైతుకు 100 గుడ్ల చొప్పున అందజేస్తున్నారు. వీటి ద్వారా ఒక్కో రైతుకు సుమారు రూ.1600 ఖర్చు అవుతున్నా దాని ప్రభుత్వమే భరించి, పూర్తి ఉచితంగా ఇక్కడ రైతులకు పట్టు గుడ్లను అందజేస్తున్నారు. ఈ గుడ్ల ద్వారా ఒక్కో గుడ్డు నుండి సుమారు 150 నుండి 180 వరకు పట్టుపురుగులు జన్మిస్తాయి. వీటిని పుట్టినప్పుడు కాస్త జాగ్రత్త వహించి వాటిని మద్ది చెట్లపై వదులుతారు. అవి మద్ది ఆకులను తిని అదే చెట్లకు కాయల రూపంలో గూళ్లు కట్టుకుంటాయి. వీటిని గిరిజన రైతులు సేకరించి చింతూరు కేంద్రంగా ఉన్న సెరికల్చర్ యూనిట్ కు తరలిస్తారు. ఇక్కడ ఉన్న యూనిట్లో హీట్ ఛాంబర్లో వేడి చేసి గ్రేడింగ్ చేసి రైతుల వారిగా కాయల నాణ్యతను బట్టి పేర్లు నమోదు చేస్తారు. ఇలా వచ్చిన కాయలను ఆరబోసి లెక్కించి బ్యాగులో నింపి అక్షన్ ద్వారా అమ్మకాలను జరుపుతున్నారు. ఇది ఇప్పటివరకు జరుగుతున్న ప్రక్రియ. సుమారు ఒక్కో కాయకు రూ నాలుగు రూపాయల వరకు ధర పలుకుతుంది. ఇలా గిరిజన రైతులు రూపాయి పెట్టుబడి లేకుండా శారీరక శ్రమ పెట్టుబడిగా ఇక్కడ పట్టుగూళ్ల ఉత్పత్తికి ఐటీడీఏ శ్రీకారం చుట్టింది. ఇది ఒక భాగమైతే ఇక్కడ ఉత్పత్తి అవుతున్న పట్టుగూళ్ల నుంచి ఇక్కడే దారం తీసి ఇక్కడే పట్టు వస్త్రాలు తయారీకి శ్రీకారం చుట్టి పైడిగూడెం కేంద్రంగా యూనిట్ను నెలకొల్పింది, చింతూరు ఐటీడీఏ. ఈ యూనిట్ ద్వారా పట్టు వస్త్రాలు తయారీకి అవసరమైన 15 యంత్రాలను కొనుగోలు చేసి ఇప్పటికే బిగించారు. ఛత్తీస్గఢ్ బిలాస్పూర్కు చెందిన అస్తిత్వ మహిళా సమితి వారితో చింతూరు ఐటిడి ఎంఓయుని చేసుకుంది. సుమారు 11 మంది సభ్యులతో కూడిన ఈ బృందం నాలుగు మండలాలకు చెందిన 50 మంది గిరిజన యువతి, యువకులకు పట్టుచీర, పట్టు వస్త్రాల తయారీపై శిక్షణ కార్యక్రమం 6 నెలల పాటు నిర్వహించనుంది. వస్త్రాల తయారీ మార్కెట్ చేయడం వంటి అంశాలపై వారికి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా వారి కాళ్లపై వారే నిలబడేలా తీర్చి దిద్దిట మే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఇప్పటికే వి.డి.వి.కె ( వందన్ వికాస్ కేంద్ర) కార్యక్రమం ద్వారా వందన యోజన కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల్లో ఉండే గిరిజలకు జీవనోపాధి కల్పించి వారిని వ్యాపార సామ్రా జ్యంలో మెలుకులు నేర్పి వారిని వ్యాపారులుగా తీర్చిదిద్ది, వారి జీవితాల్లో వెలుగులు నింప డమే లక్ష్యంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తున్నాయి. దీనికోసం గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా అటవీ సంరక్షణతో పాటు ఎంఎఫ్పిల ద్వారా ఆదాయాన్ని అర్జించటమే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయడమే దీని లక్ష్యం. ఇక్కడ గిరిజను రైతులు వ్యవసాయంతో పాటు పట్టుపురుగుల పెంపకం ద్వారా పట్టుగూళ్ళను తయారుచేసి చింతూరు కేంద్రంగా ఉన్న సెరికల్చర్ యూనిట్ ద్వారా అమ్మ కాలు జరిపి లాభాలు అర్థిస్తున్నారు. పట్టుగుళ్ల పెంపకానికి అనువైన అవకాశం ఉన్న ఈ ప్రాంతంలో పండిం చిన పట్టుగుళ్ళు ఎక్కడికో తరలిపోయి దారాన్ని తీసి పట్టు వస్త్రాలుగా మారుతున్నాయి. ఇక్కడ పండించిన పట్టుగూళ్ల ద్వారా ఇక్కడే దారాన్ని తీసి ఇక్కడే పట్టు వస్త్రాలను తయారు చేసి మార్కెట్ చేసి వాటిపై వచ్చే లాభంతో గిరిజనులకు ఆర్థిక సావాలంబన కల్పించలన్న లక్ష్యంతో చింతూరు ఐటీడీఏ ద్వారా ఏపీ ప్రభుత్వం పైడిగూడెం కేంద్రంగా తస్సార్ సిల్కకు శ్రీకారం చుట్టింది. ఈ యూనిట్ ద్వారా శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు శిక్షణ కాలంలో భృతిగా రోజువారిగా రూ.200 అందజేస్తారు. ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో విజయవంతం చేసి పైడిగూడెం కేంద్రంగా పట్టు ఉత్పత్తి, వస్త్రాలు మార్కెట్లోకి విడుదలయితే పట్టు గుళ్ల పెంపకంపై దృష్టి సారించిన గిరిజన రైతులతో పాటు దా రాన్ని తీస్తున్న రైతులకు, పట్టు వస్త్రాలు తయరీపై శిక్షణ తీసుకుంటున్న కుటుంబాల్లో సిరి సంపాదనలు కురిసినట్టే. ఏపీ ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా తస్సార్ సిల్కను ఏర్పాటు చేసి గిరిజనులను భాగస్వాములు చేసి వారి అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. అరకు కాఫీ లాగానే చింతూరు ఐటీడిఏ ద్వారా ఏర్పాటు చేసిన తస్సార్ సిల్క్ కూడా దేశ విదేశాల్లో మంచి పేరు ప్రతిష్టలతో పాటు ఆదాయ మార్గాలు కలగాలని ఆశిస్తూ ప్రభాతవార్త అందిస్తున్న ఈ ప్రత్యేక కథనం.

## కేజీహెచ్కు ప్రత్యామ్నాయంగా విమ్స్

### లివర్ మార్పిడి ఒక చరిత్ర -విమ్స్ డే వేడుకల్లో కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్

ఆరిలోవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తున్న కేజీహెచ్ కు ప్రత్యామ్నాయంగా విమ్స్ సేవలను అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు విమ్స్ ఆస్పత్రిలో వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విమ్స్ ఆస్పత్రిలో రోగుల సంఖ్య గణనీయంగా పెరగటం వలన కేజీహెచ్ పై ఒత్తిడి తగ్గిందన్నారు ,వివిధ విభాగాల ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో విమ్స్ ఆస్పత్రి ముందుంది అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రిలో తొలిసారిగా కాలేయ మార్పిడి చేసి విమ్స్ ఆస్పత్రి చరిత్రకు ఎక్కిందన్నారు. ఇటువంటి అరుదైన ఘనతలను మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు విమ్స్ అభివృద్ధికి ముఖ్యంగా జీవన్ దాన్ కార్యక్రమం అవగాహన కల్పించడంపై విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు మాట్లాడుతూ విమ్స్ లో అందిస్తున్న సేవలు కోసం వివరించారు. అలాగే ఇప్పటివరకు విమ్స్ ఆస్పత్రి ఎలా అభివృద్ధి చెందిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ డాక్టర్ మాజీ విసి టీవీ రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కే జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్, కే జి హెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్. ఐ ఓ సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ బద్రీనాథ్ పాల్గొన్నారు.

## ఉరుసు చందనోత్సవంలో పాల్గొన్న బుద్ధ



అనకాపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో హజరత్ ఆన్సర్ మద్నీ ఔలియా ఊరస్ చందనోత్సవం కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు బాబర్, అనకాపల్లి పట్టణం బాలకృష్ణ ఫాన్స్ అధ్యక్షులు పొలిమేర నాయుడు, టిడిపి నాయకులు వేగి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో వికసించిన విద్యార్థి లోకం.. పలువురు అభినందనలు!

నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త







ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మండలంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు ఊహించిన ఫలితాలు సాధించి శభాష్ అనిపించుకు న్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ కళాశాల, ప్రభుత్వ జూని యర్ కళాశాలలు నువ్వా నేను అన్నట్లు ఫలితాలు దక్కించుకున్నాయి. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అనకాపల్లి జిల్లాలో ఫలితాల్లోని రెండో స్థానం దక్కించుకుంది. వచ్చిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు ఆయా కళాశాలలో రావడం పట్ల ప్రిన్సిపాల్ లు సువర్ణ కుమారి ,శ్రీదేవి, సలీమా లతోపాటు అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. నక్కపల్లి కస్తూరిబా గాంధీ కళాశాల లో పాయకరావుపేట మండలం రాజవరం గ్రామానికి చెందిన ఫిర్యాదులు భవాని 982 /1000 మార్కులు ద్వితీయ సంవత్సరం బైపిసి లో సాధించింది.! అదే కళాశాలలో మొదటి సంవత్సరంలో 412/ 440 మార్కులు బైపిసి లో సాధించి మరో విద్యార్థిని ఉత్తమ ఫలితాలు వైపు అడుగులు వేశారు. మొదటి సంవత్సరంలో 26 మంది పరీక్షలకు హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణులు అయ్యారని, ద్వితీయ సంవత్సరం 30 మంది పరీక్షలు వ్రాయిగా 29 మంది విజయం సాధించారని ,97% ఫలితాలకు చేరుకోగలిగామని ప్రిన్సిపాల్ సలీమా సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానంగా అంబేద్కర్ గురుకుల పాఠశాల ఊహించిన ఫలితాలు సాధించారు. గోరింట స్పందన ఎంపీసీలో 956/ 1000 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉండగా, జె .సిరి 895/1,000 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. బైపీసీలో 954/ 1000 మార్కులు పూజారి ప్రేమావతి, రెండో స్థానంలో కే. దివ్యశ్రీ 925 /1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో సిహెచ్ .సరస్వతి 453/ 470, పి. దుర్గా 433/ 470 మార్కులు సాధించి అడుగులు వేశారు. కళాశాలకు ద్వితీయ సంవత్సరంలో నూటికి నూరు శాతం విజయం సాధించారని, మొదటి సంవత్సరంలో 60 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు తప్పారని ప్రిన్సిపల్ సువర్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి జూనియర్ కళాశాలలో ఊహించిన ఫలితాలు వారి సొంతం చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో అర్జిల శ్రావణి ఎంపీసీలో 961,/1000, నమ్మి జానకి బైపీసీలో 944 /1000, సీఈసీలో బొంది దావీదు 875, కారే గాయత్రి హెచ్ఈసిలో 788, మార్కులు సాధించారు. ఇదే కాకుండా ఎలమంచిలి శ్రీకర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 445 బైపిసిలో, కోరుకొండ హేమని 405, బొంది దివ్య 430 సిఇసిలో, మన బాల మమత హెచ్ఇసిలో 414 మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అడ్డురోడ్డు ఆదర్శ టాప్.!




నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు కేంద్రంగా ఉన్న ఆదర్శ కళాశాల ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటు కుంది.! కళాశాల కరస్పాండెంట్ నల్లల రామరాజు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని లను అభినందించారు. ఎంపీసీలో ఎన్ .పూజిత 981/ 1000, జి.పూజిత 979/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో ఎం.రమణమ్మ 464 /470,ఎన్. నందిని 464/470 బైపిసిలో, జి.రేణుక 434 /440మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు.

## ఊహించిన మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు!





నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో నక్కపల్లి అంబేద్కర్ గురుకుల కళాశాల నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఊహించని ఫలితాలు సాధించిన విద్యార్థులు బైపిసి ఎంపీసీ సీఈసీహెచ్ఈసి గ్రూపుల్లో ఊహించిన మార్కులు వారి సొంతం చేసుకున్నారు వారిని ప్రిన్సిపాల్‌లు సువర్ణ కుమారి శ్రీదేవిలు అభినందించారు.

## ఘనంగా ముగిసిన శివయ్య కల్యాణోత్సవాలు

నక్కపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాకలో శివ, పార్వతుల వార్షిక కల్యాణోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 8న స్వామివారి కల్యాణోత్సవం ఘనం గా జరిగింది. శనివారం ఆలయంలో అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోశ్ ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. రాత్రికి శివ, పార్వతుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, పుష్పయాగోత్సవాన్ని నిర్వహించారు. ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో ఈ ఏడాది స్వామివారి కల్యాణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. పుష్పయాగోత్సవాల అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో నర్సీపట్నం ఏబిఎం విద్యాసంస్థల విజయకేతనం



నర్సీపట్నం,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:

ఇంటర్ 2025 ఫలితాల్లో నర్సీపట్నం ఏబిఎం జూనియర్, ఒకేషనల్ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతంతో విజయం సాధించారు. ఒకేషనల్ ఎల్ఎంఅండ్ డీ విభాగంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ.జాహ్నవి 970/1000, జి.చిన్ని 961/1000 సాధించి టౌన్ టాపర్లుగా నిలిచారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో కే. కామాక్షి 934/1000, సీహెచ్.వెంకట్ 922/1000 సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఎం.ప్రశాంతి 390/470, ప్రథమ సంవత్సరం ఎల్ఎంఅండ్ డీ విభాగంలో పి. శ్రావణ్ 431/500 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను కరస్పాండెంట్ ఎ.గిరిబాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్, ఒకేషనల్ ప్రిన్సిపాల్ ఎన్. రామకృష్ణ అధ్యాపకులు అభినందించారు.

## బాందేవుపురం గ్రామ ప్రారంభంలో అలమండ రోడ్డులో కల్వర్టును నిర్మించండి

పద్మనాభం, ఏప్రిల్ 12 ,ప్రభాతవార్త

మండలంలో బాందేవుపురం గ్రామ ప్రారంభంలో ప్రాథమిక పాఠశాల వద్ద అలమండ రోడ్డులో కల్వర్టును నిర్మించాలని గ్రామ ప్రజలతో పాటు ప్రయాణికులు కోరుతున్నారు. అయితే గతంలో ఉన్న కాజువే గత పది సంవత్సరాల క్రితం పూర్తిగా శిథిలమైంది. దీంతో ఇక్కడ తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు గుండా నిత్యం అలమండ, జామి, భీమశింగు ,ఎస్.కోట తదితర ప్రాంతాలకు నిత్యం వాహనాలు ప్రయాణిస్తాయి.పాలకులు నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులు ఈ కాజువే వద్దకు వచ్చేసరికి గుండె గుబేలమంటుంది. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కల్వర్టును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

## గిరిజన సంప్రదాయంగా పాత పాడేరులో బడ్డునార కార్యక్రమం



పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త

గిరిజనుల పూర్వకాలం నుంచి సంప్రదాయంగా వస్తున్న ఇటుకలు పండుగ సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాత పాడేరు గ్రామంలో ఇటుకలు పండుగ సంబరాలు గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు. పూర్వకాలం నుంచి గిరిజన సంప్రదాయ ఆచారంగా వస్తున్న ఇటుకలు పండుగను గ్రామంలో ఉన్న పెద్దలు, చిన్నలు, వృద్దులు సైతం ఈ సంబరాల్లో పాల్గొంటారు.ఇటుకలు పండుగ పురస్కరించుకొని పాతపాడేరు గ్రామంలో రెండు రోజులు పండుగను నిర్వహిస్తారు.ఇందులో భాగంగా శనివారం నాడు పాతపాడేరు సావడి వద్ద బడ్డు నారను ఏర్పాటు చేసి ఆ బడ్డు నారకు గ్రామ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదమ్ములు, బావ మరుదులు చెరొక వైపు ఉండి డప్పు వాయిద్యాలు, థింసా నృత్యాలు నడుమ బడ్డును లాగుతారు. ఎవరు వైపు బడ్డు వస్తుందో వారిని విజేతలుగా గ్రామ పెద్దలు ప్రకటిస్తారు. అయితే బడ్డు లాగే సమయంలో ఒకరివైపు ఒకరు పడుతూ ఎంతో ఉత్కంఠగా సాగుతుంది.అన్నదమ్ములకు కొంతమంది బావ మరుదులవైపు కొంత మంది ప్రోత్సఇస్తూ అందరూ ఉత్సహంగా మొదటి రోజు ఇటుకలు పండుగ నిర్వహించారు.ఆదివారం అంటే నేడు గిరిజన మహిళలతో బడ్డు లాగే ప్రక్రియ ఉంటుంది. మహిళలు బడ్డు లాగే ముందు థింసా నృత్యాలు,పలు వేష దారణ లతో మహిళలు వచ్చి అందర్నీ ఆకట్టుకుంటారు.

## ఎక్సైజ్ అధికారుల దాడుల్లో ముగ్గురు మహిళలు అరెస్ట్

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అధికారుల దాడుల్లో శుక్రవారం ముగ్గురు మహిళలు అరెస్ట్ అయ్యారు. ఇందుకు సంబంధించి ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పలు అనుమానిత ప్రాంతాలలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పెట్రోలింగ్ నిర్వాహిస్తూ ఉండగా వెంకటనగరం గ్రామానికి చెందిన ఒక మహిళ 10 లీటర్లు నాటుసారతోనూ, రాజానగరం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు 4 లీటర్లు నాటుసారతోనూ పట్టుబడ్డారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం యలమంచిలి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు పంపించామని ఇన్స్పెక్టర్ శ్రీనివాసు తెలిపారు. ఈ దాడుల్లో పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వివిఎల్ ప్రశాంతి, హెడ్ కానిస్టేబుల్ కె నాయుడు బాబు, కానిస్టేబుల్ ఆర్ జగన్నాధ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : వి.గంగులయ్య



రాజవొమ్మంగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఏజెన్సీలో జనసేన పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలని అరకు జనసేన పార్టీ ఇన్ చార్జ్ వంపూరి గంగులయ్య సూచించారు. శనివారం రాజవొమ్మంగి మండల జనసేన పార్టీ యువనేత పరిశిక దుర్గా సుమంత్ (సన్నీ) పాడేరులో డా.గంగులయ్య ను వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భం గా రాజవొమ్మంగి జనసేన పార్టీ స్థితిగతులు, సభ్యత్వం వాటి గురించి సన్నీ వివరించారు. గంగులయ్య స్పందిస్తూ అందరూ కలసికట్టుగా పనిచేస్తూ జనసేన పార్టీ కార్యక్రమాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్ళాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.

## 17న డిఎన్ఎఫ్ సమావేశం

పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త

2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లా లాభాపేక్ష లేని పోరం( డిఎన్ఎఫ్) మొదటి సమావేశం ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది నవంబర్ 29న జరిగిన ఈ11 సమావేశం ఫలవంతంగా జరిగిందని పేర్కొన్న కలెక్టర్ ఈ సమావేశం ద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అందరూ భాగస్వామ్యంతో మెరుగైన సమన్వయ సహకారాలతో, అభివృద్ధి ప్రయత్నాలు పెంపొందించడం లక్ష్యంగా ఈ వేదిక ఉపయోగపడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశానికి ఎన్జీవో సంఘాల ప్రతినిధులు, సి ఎస్ ఆర్ అమలు చేయు సంస్థల ప్రతినిధులు హాజరుకావాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాల కోసం చైతన్య రెడ్డిని 7702029434 నంబర్లో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## పోలమాంబ ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజలు

ఆరిలోవ , ఏప్రిల్ 12, ప్రభాతవార్త

స్థానిక తొమ్మిదో వార్డ్ సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకొని శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన పూజలు జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్ అక్కరిమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమె కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. కుంకుమార్చన వల్ల లక్ష్మీ కటాక్షంతో పాటు అష్టైశ్వర్యములు లభిస్తాయని వేద పండితులు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో కుంకుమార్చన పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారి తీర్థప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు , అధ్యక్షులు ఒమ్మిరాజు, కార్యదర్శి కె. తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకిపోదాంను విజయవంతం చేసిన కూటమి నాయకులకు ధన్యవాదాలు.

పద్మనాభం, ఏప్రిల్ 12 ,ప్రభాతవార్త

మండలంలో అనంతవరం, పెంట,కొవ్వాడ గ్రామాలలో ఇటీవల నిర్వహించిన పల్లెకుపోదాం కార్యక్రమంను విజయవంతం చేసిన కూటమి నాయకులకు మాజీ రాజ్యసభ సభ్యులు జి వి ఎల్ నర్సింహరావు , పద్మనాభం బిజెపి ఇనచార్జి రవికుమార్, మండల అధ్యక్షరాలు నాగమణి ధన్యవాదాలు తెలిపారు.మండే ఎండలను లెక్కచేయకుండా ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ప్రజలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెంట గ్రామంలో ఆయన వేసవి తాపానికి ప్రకృతి అందించిన తాటికాయలను తిన్నారు.

## ఏపీ ఫుట్‌బాల్ జట్టులో విశాఖ కుర్రాడికి చోటు

### ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న పోటీలకు కె.యశ్వంత్

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఛత్తీస్‌గఢ్‌లో ఈ నెల 11నుంచి జరగనున్న జాతీయ అండర్%-%20 ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే రాష్ట్ర జట్టులో విశాఖ కుర్రాడికి చోటు దక్కింది. ఏపీ వ్యాప్తంగా 16మంది క్రీడాకారులు ఈ పోటీలకు వెళ్తుండగా అందులో కిర్ల యశ్వంత్ కూడా ఉన్నాడు. ఈ మేరకు ఫుట్‌బాల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డానియల్ ప్రదీప్ ఇప్పటికే జట్టు పేర్లను కూడా వెల్లడిరచారు. పి.విఘ్నేశ్వర్, ఎం.సాయి శ్రీనివాస్, కె.అర్జున్, జి.శ్రీనివాస్‌బాబు, జె.మాచెల్, సీహెచ్ రాజేష్, ఎం.సేతుమాధవ్, బీవీఎస్ హర్ష, బి.సురేంద్రబాబు, బి.భరత్ కుమార్, లక్ష్మీ నరసింహస్వామి, సయ్యద్ ఖాజాపీర్, టి.సిద్ధార్థ్, ఎం.రాఘవేంద్ర, కె.యశ్వంత్, పి.రాజేష్, సాహిల్ హుస్సేన్, ఎస్. జ్ఞానదీప్ ఈ జట్టులో చోటు సంపాదించారు. జట్టు సభ్యులకు సంఘం నేతలు అభినందించారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి చైత్ర పౌర్ణమి మహోత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి చైత్ర పౌర్ణమి మహోత్సవాలు , వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవాలను ఇందిరానగర్ కంచరపాలెం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈనెల మూడవ తేదీన ప్రారంభమైన కళ్యాణ మహోత్సవాలు శనివారం తో ముగిసాయి. ప్రధాన పండుగ శనివారం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని రాహు కేతు సర్వదోష శాంతి పూజలలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఎటపాక, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు అని కళాశాల ప్రిన్సిపల్ మీరా శనివారం తెలిపారు. మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులు యాభై శాతం ఉత్తీ ర్ణత సాధించారని, చిరంజీవి మహేంద్ర వర్మ వెయ్యి మార్కులకు 789 మార్కులు సాధించాడని అన్నారు.

## దేశీయ విత్తన సంపత్తిని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలి

### రావి మాను పాకల గ్రామంలో చెక్ డ్యాం ప్రారం -జలవనరులు సద్వినియోగం చేసుకోవాలి - దేశీయ విత్తనాలను కాపాడుకోవాలి : బొలిశెట్టి సత్యన్నారాయణ, జాతీయ కన్వీనర్, జలబిరాద్రి

చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



దేశీయ విత్తన సంపత్తిని వారసత్వ సంపదగా తీర్చిదిద్దు కోవాలని జలబిరాద్రి సంస్థ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యన్నారాయణ కోరారు. శనివారం మధ్యాహ్నం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లమ్మసింగి పంచా యతీ రావిమాను పాకల గ్రామంలో సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశి ప్రభ నేతృత్వంలో నిర్మించిన చెక్ డ్యాంను ప్రారంభించిన అనంతరం సర్పంచ్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జలవనరులు సద్వినియోగం చేసుకోవాలి, దేశీయ విత్తనాలను కాపాడుకోవాలి అని కోరారు. ఈ చెక్ డ్యాం ద్వారా ఆ వాగు నీరు 14 కుటుంబాలకు చెందిన 46 ఎకరాల్లో సంవత్సరం పొడవునా పంటలు పండించ వచ్చని ఇది చాలా ఆనంద దాయకం అన్నారు. ఇదె విదంగా అన్ని కొండల్లో వాగులకు అడ్డుకట్ట వేసి ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలని కోరారు. ఆదే విధంగా 150కి పైగా రకాల దేశీయ విత్తనాల నిధి ద్వారా ఏర్పాటు చేసిన విత్తన ప్రదర్శన ఆనందదాయకంగా ఉందని అభినందించారు. సిఫా సంస్థ సిఇఒ డాక్టర్ శశి ప్రభ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీలో 12 గ్రామాలను దేశీయ విత్తనాల గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమం జరుగుతోందన్నారు. అరావళి పర్వతాలలో వలే లమ్మసింగి ప్రాంతంలో దేశీయ విత్తన పర్యాటక గ్రామాలు అభివృద్ధి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం అన్నారు. ఇందులో భాగంగా దేశంలో వ్యవసాయం మొదలైన పదివేల సంవత్సరాలు కిందటి కాలంలోని విత్తనాలు దేశంలోని అన్ని మారుమూల ప్రాంతాల్లో నుంచి, కృష్ణా, గోదావరి నదుల్లోని లంకల నుంచి, తూర్పు కనుమలలోని మారుమూల గ్రామాల్లోంచి చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, కందమూలాదులు, పండ్లు జాతి మొక్కలు తీసుకుని వచ్చి నాటి పెంచె కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అని వివరించారు. అలాగే సాగు నీటి వసతి, తాగునీటి వసతి కల్పించేందుకు కృషి చేస్తోంది. అలాగే విత్తనాలు ఇచ్చి పుచ్చుకునే విధానం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతకుమారి, ఎంపిటిసి నాగమణి, గ్రీన్ క్లైమేట్ టీఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పాల్గొని మాట్లాడారు. అలాగే సిఫా సంస్థ ప్రతినిధులు నర్సింగ్, రామలక్ష్మి, భాస్కర్, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, రాజు, రాము పాల్గొన్నారు.

## జిల్లాలో నిరుత్సాహం.. ఇంటర్ పరీక్ష ఫలితాలు

పాడేరు,ఏప్రిల్12,ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు అనుకున్న స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో విద్యాశాఖ అధికారులు కొంత అసంతృప్తిని గురయ్యారు.అల్లూరి జిల్లాలో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా ఇందులో మొదటి సంవత్సరం విద్యార్దులు 3405 మంది విద్యార్దులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా ఇందులో 3093 మంది విద్యార్దులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాయగా ఇందులో శకానికి శకం మంది విద్యార్దులు ఫెయిల్ కాగా 1553 మంది విద్యార్దులు ఉత్తీర్ణులై 50.21 శాతం ఉత్తీర్ణత సాధించారు. గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 47 మంది విద్యా ర్థుల్లో కేవలం ఐదుగురు విద్యార్దులు మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారు.విఆర్ పురం కళాశాలలో 48 మందిలో కేవలం ముగ్గురు విద్యార్దులు మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారు.ఇలా ఈ కళాశాలలో ఫలితాలు చూసినా అను కున్న స్థాయిలో ఉత్తీర్ణత శాతం విద్యార్దులు సాధించలేకపోయారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ పరీక్ష ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.అల్లూరి జిల్లాలో 2988 మంది విద్యార్దులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 2883 మంది విద్యార్దులు పరీక్షలు రాయగా ఇందులో 1956 మంది విద్యార్దులు ఉత్తీర్ణులై 67.84 శాతం మంది విద్యార్దులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ఇంటర్ విద్యాశాఖ అధికారులను నిరుత్సాహం పరిచాయి.

## క్రికెట్ టోర్నమెంట్ బ్రౌచర్ ఆవిష్కరణ

గాజువాక,ఏప్రిల్ 12,ప్రభాతవార్త

జూన్ నెలలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పురోహిత బ్రాహ్మణ క్రికెట్ టోర్నమెంట్ బ్రౌచర్ ని శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించడం జరిగింది. గాజువాక టీడీపీ కార్యాల యంలో పురోహిత బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పల్లా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ జనహితం కోరే బ్రాహ్మణ సామాజిక వర్గ సమస్యలను తీర్చి వారి అభివృద్ధికి తన పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు అందుకూరి కిరణ్ కుమార్, ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సభ్యులు సుసర్ల హరి, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘ సభ్యులు సూర్యనారాయణ మూర్తి, కాళిదాసు, కామేశ్వర శర్మ, ఇతరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 2 BHK, 750 sqft, దక్షిణ ముఖం, ఇటీవలే పునరుద్ధరించబడింది, TW Parking Only. కృష్ణరాయపురం Main Road నుండి 100 మీటర్ల దూరం. ఫోన్: 9985711731.
(Ro.No. 48791)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2561181.

అధీకృత అధికారి : మొబైల్ నెం.97410 02184, వాహనం & మెషినరీ తనిఖీ కొరకు : 98492 09214

వాహనం & మెషినరీ యొక్క ఇ-వేలం అమ్మకం ప్రకటన

M/s PSB Alliance & M/s. Baanknet యొక్క వెబ్‌పోర్టల్ : https://baanknet.com/eauction-psb/bidder-registration వద్ద ఏర్పాటుచేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారము ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకము నిర్వహించబడును.
దిగువ తెలిపిన మెషినరీను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన హైపోథికేషన్ మెషినరీ ఇ-వేలం ద్వారా "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ అరెనే, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ సునీల్ కుమార్ తెరపిల్లి, ఎస్.నెం. 89, లయోలా ఐటిఐ కాలేజ్ ప్రక్కన, మండలప్రజా పరిషద్ ఆస్తి, రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర, అనకాపల్లి నుండి ఆనందపురం హైవే, పెందుర్తి, విశాఖపట్నం - 531173. శ్రీ సునీల్ కుమార్ తెరపిల్లి, తండ్రి : కృష్ణ తెరపిల్లి, డి.నెం. 8-110/4, ఫ్లాట్ నెం.101, సాయి సౌధ నగర్, గొల్లవిల్లి పాలెం, విశాఖపట్నం - 530051 (లోన్ ఖాతా నెం.42037238521).

వాహనం వివరములు: MAHINDRA BOLERO Maxx PUP HD 1.7L VXI; Registration No.AP39 US 7522.

రిజర్వు ధర : రూ.7,00,000/- ధరావత్తు : రూ.70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

మెషినరీ (ఎక్విప్‌మెంట్) వివరములు: 1. "Wood Craft" make CNC router with Rotary with all standard accessories of model - 1325; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 2. "Wood Craft" make Vaccum Press with all standard accessories of Model - 1252; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 3. "Wood Craft" make Auto Surface Sand Planer with all standard accessories; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 4. "Wood Craft" make Panel Saw with all standard accessories of Model - SI - 3200; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 5. "Wood Craft" make Auto Edge bander with all standard accessories; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 6. "Wood Craft" make Cold Press with all standard accessories of model -SI-1001; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 7. "Wood Craft" make CO2 laser cutting m/c with all the standard accessories; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 8. "Wood Craft" make Air Compressor with all the standard accessories; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 9. "Wood Craft" make 100 kw Stabilizer; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 10. "Wood Craft" make Dust Collector; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 11. "Wood Craft" make 2 Head multi Borring with Pnumatic clamping and all standard accessories; M/s. Sainath Industries, Ahmedabad (Supplier) - 1 No. 12. "GS PAIK" make 13 Multi purpose wood working machine with 18" band Saw - Chain fitted with 3 HP, 3Ph motor, DOI Starter etc.; M/s. GS Paik Industries, Ludhiana (Supplier) - 1 No. 13. Benq=27 monitors -2 Nos, intel i9 Processors - 2 No's, Cyber power UPS-2 No's, Cooler master 310 Cabinet - 2 Nos, Deepcool DO750 MV2 Gold-2 No's, ANT exports KM540 Keyboard - 2 No's, INN03D RTX 3060 Graphic Card - 2 Nos, Corsor 16Gb Ram - 4 No's, Seagate 2TB SATA HOD - 2 Nos and Aarvex 1 TB 2.5 Sata etc; M/s. Neelam Computer Bazar, Visakhapatnam (Supplier). 14. "Balaad" Make 2500 kgs Cap. Hydraulic Forklift. 15. "Ingco" make Pillar type Drilling M/c. 16. Bench Grinding Machine.

రిజర్వు ధర : రూ.45,50,000/- ధరావత్తు : రూ.4,55,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 24-04-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ల వరకు

వాహనం & మెషినరీ తనిఖీ తేది మరియు సమయం : తేది:15-04-2025 నుండి 23-04-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) మిషనరీ ఖచ్చితంగా "ఎలా ఉన్నది అలా ప్రాతిపదికన మరియు అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన" వేలం వేయబడును.
2) బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా వాహనం & మిషనరీ మరియు నిర్దేశనములు గురించి తనిఖీ చేసి మరియు తమను సంతృప్తి పరచుకొనుట బిడ్డర్ల బాధ్యత. బ్యాంకు పనిదినములలో ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు సైట్ల వద్ద ఆస్తులను తనిఖీ చేసుకొనుటకు ఆసక్తిగల బిడ్డర్లు అనుమతించబడుదురు.
3) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
4) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే GST, స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance's నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance's బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది: 11-04-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్ఫ్ అదనపు సీఈఓ



పాచిపెంట, ఏప్రిల్ 12,ప్రభాతవార్త

పాచిపెంట మండలం అమ్మవలస గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేనురాష్ట్ర సర్ఫ్ అదనపు సీఈవో కె. శ్రీరాములు నాయుడు, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్షిక అప్పుల, జీవనోపదులు ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించి రాష్ట్రంలో 1.50 వేలు మంది ఎన్యూమీటర్ లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారనీ ఆయన తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును గంగమ్మ గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు ఒక గ్రూపు గా ఏర్పడి ఆదాయం వచ్చే ఆక్టివిటీ నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చెయ్యాలని తెలిపారు. ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ 0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఎక్కువ మంది సబ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుండి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని కోరారు. మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ సుధారాణి, ఇన్ చార్జీ ఏసి శివున్నాయుడు, సీసీలు పి. రామకృష్ణ రావు, కె. భాస్కరరావు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయ ప్రతిష్టలో మాజీ డి.సీఎం

సాలూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



సాలూరు మండలం శివరాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయ ప్రతిష్టలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. శనివారం ఉదయం ఆ గ్రామానికి చేరుకున్న రాజన్నదొరకు వైసిపి శ్రేణులు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఆలయ ప్రతిష్టలో బ్రహ్మర్షి మురళిపాక కాళిదాసుశర్మ సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అందులో భాగంగా రాజన్నదొర సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ శివరాంపురం గ్రామంలో ఇంతటి విశిష్ట మైన సాయిబాబా ఆలయాన్ని నిర్మించిన పెద్దలకు అలాగే నన్ను ఆహ్వానించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సాలూరు మండల వైస్ ఎంపీపీ రెడ్డి.సురేష్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి దండి శ్రీను సర్పంచ్ జరజాపు. మోహన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అలాగే, గ్రామ అర్చకులు తంపిల్ల సీతారామా శాస్త్రీ, ఇంకా మందిర నిర్మాణ వ్యవస్థాపక శాశ్వత ధర్మకర్తలు వసంతల సూర్య నారాయణ, సత్యవతి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ అదనపు సీఈవో డిఆర్డిఏ పిడి పర్యటన



మక్కువ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

చెముడు గ్రామంలో రాష్ట్ర సెర్ప్ అదనపు సీఈవో కె. శ్రీరాములు నాయుడు, మన్యం జిల్లా డీఆర్డీఏ పిడి సుధారాణి శనివారం పర్యటించారు. వార్షిక అప్పులు, జీవనోపాదులు ప్రణాళికలు పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించి రాష్ట్రంలో 1.50 వేలు మంది ఎన్యూమీటర్ లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారనీ అదనపు సీఈవో తెలిపారు. ఈ సర్వే జరుగుతున్న తీరును రాష్ట్ర సెర్ప్ అదనపు సీఈవో కె.శ్రీరాములు నాయుడు మక్కువ మండలం చెముడు గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు ఒక గ్రూపు గా ఏర్పడి ఆదాయం వచ్చే ఆక్టివిటీ నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చెయ్యాలని తెలిపారు. మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ సుధారాణి, ఏసి శివనాయుడు, డీపీఎం సింహాచలం, మక్కువ మండల వెలుగు ఏపీఎం జయకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన మన్యం జిల్లా విద్యార్థులు

పార్వతీపురం, ఏప్రిల్12, ప్రభాతవార్త:



ఇంటర్ ఫలితాల్లో మన్యం జిల్లా విద్యార్థులు తమ సత్తాను చాటారు. స్థానిక ఆర్కే కాలేజ్, వాసవి కాలేజ్, భాస్కర్ కాలేజ్, వేదాంత కాలేజ్ విద్యార్థులు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ, బైపిసి గ్రూపులలో తమ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

**ఆర్కే కాలేజీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ:**

ఆర్కే కాలేజ్ కరస్పాండెంట్ పూడి రామకృష్ణ మాట్లాడుతూ మునుపెన్నడూ ఏ విద్యాసంస్థలో లేనివిధంగా తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తమ విద్యార్థులకు ఫస్ట్ బైపీసీలో 435 స్టేట్ సెకండ్ , ఫస్ట్ ఎంపీసీలో 464 స్టేట్ థర్డ్, సెకండ్ ఎంపీసీలో పార్వతీపురం టౌన్ ఫస్ట్ 985 మార్కులు వచ్చాయని అన్నారు. ఈ విజయం టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థుల సమిష్టి కృషి అని అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలకు కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఆర్కే జనహిత విద్యాసంస్థల కరెస్పాండెంట్ పూడు రామకృష్ణ, జాయింట్ డైరెక్టర్ పూడు ఆశ అభినందించారు.

**వాసవి కళాశాల విజయ్ దుందుభి:**

అలాగే వాసవి కళాశాల కరెస్పాండెంట్ పీవీకే మణికుమార్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో వాసవి జూనియర్ కళాశాల విజయదుందుభి మోగించిందని అన్నారు. తమ విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 983, బైపిసి గ్రూపులో 983 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ముగ్గురికి 462 మార్కులు, బైపిసి గ్రూపులో 431 మార్కులు వచ్చేయన్నారు. విద్యా సంవత్సరంలో 900 పైబడి మార్కులు సాధించిన 42 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరములో 400 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు 73 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఎప్పటిలాగే తమ కళాశాల విద్యార్థులు అన్నింటా ఉత్తమ ఫలితాలు, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి పట్టణంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ పి.సరిత మరియు అధ్యాపక బృందము అభినందనలు తెలియజేశారు.

**ఇంటర్మీడియట్ ఫలితాల్లో భాస్కర కళాశాల విజయభేరి:**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో భాస్కర కళాశాల విజయభేరి మోగించామని కరస్పాండెంట్ బొంతు శ్రీనివాసరావు అన్నారు. తమ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో 470 కి గాను 458, 452,450,448, 436 మార్కులు, మరియు ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో విద్యార్థులు ఎంపీసీలో 1000 మార్కులు గాను 459, సెకండ్ ఇయర్ బైపీసీలు 936 మార్కులు సాధించారని అన్నారు. తమ కాలేజ్ ఉత్తమ ఫలితాలను సాధించి అత్యధిక ఉత్తిగ్న శాతాన్ని సాధించిందని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఆయన అభినందించారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మా బడికి రండి... అన్ని వసతులు ఉన్నాయి...



చీపురుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మా బడిలో చేరండి మీకు కావలసిన అన్ని రకాల వసతులు ఉన్నాయి అంటూ.. చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామాల వారిగా పర్యటిస్తూ చేస్తున్న ప్రచారం పలువురిని ఆకట్టుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలోనే చేరి విద్యార్థులు వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలను నిర్మించుకోవాలంటూ విద్యార్థులు చేస్తున్న వినూత్న ప్రచారం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఆకట్టుకోవడం విశేషంగా మారింది. చీపురుపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్ కుమార్ తో పాటు పాఠశాలలో విద్యాబోధనలు అందజేస్తున్న పలువు ఉపాధ్యాయులు కూడా గ్రామాల వారీగా పర్యటించి 5వ తరగతి పాసైన విద్యార్థులు ఆరువ తరగతి నుండి తమ పాఠశాలలో ప్రవేశాన్ని పొంది ప్రభుత్వం మంజూరు చేస్తున్న పలు రకాల వసతులను సద్వినియోగం చేసుకోవాలంటూ ఉపాధ్యాయులు సైతం ప్రచారం చేయడం విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటుంది. సెలవు దినాల్లో సైతం విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు ఉపాధ్యాయులు పాఠశాల వారీగా పర్యటించి చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించుటకు కృషి చేస్తున్నారు. ఎన్సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్ రమేష్, ఆర్ చిట్టి బాబు, మురళి మాస్టర్, ఎం కృష్ణారావు, ఎస్ రమేష్, కె.వి.ఆర్ మూర్తి, ఆర్ రాము నాయుడు పి ఈ టి లు స్వరూప్,కే.మురళీధర్ రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జన్మదిన వేడుకలకు హాజరు కావాలి

చీపురుపల్లి, ఏప్రిల్12,ప్రభాతవార్త



ఈనెల 14న చీపురుపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆ పార్టీ నాయకులు శనివారం నాడు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదిన వేడుకలకు మండలంలోని నాయకులందరూ హాజరు కవాలని వారు కోరారు. సోమవారం తన 135వ పుట్టినరోజు వేడుకలను జిల్లా,మండల,బిసి,దళిత బహుజన వైసిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు వివరించారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, అద్దూరి కృష్ణారావు,తీగల బోసు బాబు,దన్నాన కన్నయ్య,మంగళగిరి యగ్నేష్,శివ,బోనెల నాగేంద్ర పాల్గొన్నారు.

## ఇంటర్లో వంద శాతం సాధించిన కేజీబీవీ



కురుపాం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కురుపాం మండలంలోకురుపాంలో గల ఇంటర్మీడి యట్లో కేజీబీవీ పాఠశాలలో ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 100% ఉత్తీర్ణత పొందారు. శనివారం ఇంటర్మీడియట్లు ఫలితాలు వెలు వడడంతో కేజీబీవీ పాఠశాలలో మొదటి సంవత్సరము ఎంపీసీలో 37 మందికి 37 మంది పాసయ్యారు .అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 37 మంది విద్యార్థుల హాజరవుగా 37 మంది కూడా ఉత్తీర్ణత అయినట్లు ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి తెలిపారు. మొదటి సంవత్సరానికి 470 కి గాను 454 మార్కులు కార్తీక్ ప్రియ అలాగే సెకండ్ ఇయర్ కు 950 తో డి మల్లి సాధించిందని ఆమె తెలిపారు. అలాగే కురుపాం మోడల్ స్కూల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 98 మంది పరీక్ష రాయగా 93 మంది ఉత్తీర్ణత అయ్యారు. 94.8% ఉత్తీర్ణత శాతం పొద్దరు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 51 మంది పరీక్ష రాయగా 49 మంది ఉత్తీర్ణులు చెంది. 96% ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి తెలిపారు. జూనియర్ ఎంపీసీ నందు ఎస్.శ్రీలేఖ 457, బైపిసి నందు ఎస్.శ్రీజ 425, సీఈసీ నందు పి.తేజస్వి 395 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ ఎంపీసీ నందు ఆర్.జోషిత 969, బైపీసీ నందు బి. హర్షినీ 930, సీఈసీ నందు ఎం.కస్తూరి 900 మార్కుల సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపీసీ గ్రూప్లో 969మార్కులు సాధించి పి.జోషిత టాపర్గా నిలిచినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## చలివేంద్రం ఏర్పాటు

గరివిడి ఏప్రిల్,12 ప్రభాతవార్త



మండల కేంద్రంలోగల దాస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుభాషిణి కామన్ సర్వీసు కేంద్రం వద్ద శనివారం ఉచిత చలివేంద్రాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు వాండ్రంకి వెంకటేష్ ప్రారంభించారు. పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఉచితంగా మజ్జి గ, తాగు నీరు దాహార్తులకు అందివ్వనున్నామని నిర్వాహులు తెలిపారు. గత5 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెంకటేష్ వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బి.సత్యనారాయణ, ఎం.లక్ష్మీ, సాయి, గణపతి రావు, సతీష్ పాల్గొన్నారు.

## మన్యం జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక



పార్వతీపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ కార్యదర్శలు సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిల సంఘం తమ కార్యవర్గాన్ని ఎన్నుకుంది. అధ్యక్షులుగా బొంత రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ. శెట్టి రామకృష్ణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు, ఆర్గనైజర్ సెక్రటరీ జి మధుసూదన్ పట్నాయక్, ట్రెజరీ పి.అజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు యు. వెంకట నాయుడు, స్టేట్ కోఆర్డినేటర్ ఎం. జగన్ మోహన్ రావు ఎన్నికయ్యారు. ఈ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికకు ఎలక్షన్ ఆఫీసర్గా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు జి.కిషోర్, ఎం. సింహాచలం పాల్గొన్నారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గానికి పంచాయతీ కార్యదర్శులు పూలదండలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ రిజల్ట్లో సత్యసాయి కాలేజ్ హవా

సాలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ సత్తాచాటారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన ఫలితాలలో సత్య సాయి కాలేజీ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించి సంచలన విజయం సాధించారు. కాలేజ్ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఎంపీసీ ఎం.వరుణ్ కుమార్ (470) అలాగే బైపీసీలో ఎన్ చంద్రిక (440) మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ సెకండ్ డియర్ ఫలితాలలో ఎంపీసీ లలితారాణి (972) అలాగే బైపిసి ఎ.శరణ్ (976) మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల చైర్మన్ డా.కొల్లి స్వాములు అభినందనలు తెలియజేశారు. కాలేజీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటోపై తరలిస్తున్న నాటు సారా స్వాధీనం

కురుపాం,ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కురుపాం నుండి శివంపేట వెళ్తున్న ఆటోను తనిఖీ చేయగా అందులో 20 లీటర్ నాటుసారా క్యాన్తో ఉండడం గమనించి స్వాధీనం చేసుకున్నట్లు కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు తెలిపారు. శనివారం తనకు ముందుగా అందిన సమాచారం ప్రకారం కురుపాం నుండి శివంపేట వెళ్లే మార్గమధ్యలో గల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆటో తనిఖీ చేయగా అందులో 20 లీటర్ల ప్లాస్టిక్ క్యాన్తో నాట్ సారా తరలిస్తున్నట్లు గమనించామని ఆయన తెలిపారు. గుమ్మ లక్ష్మీపురం మండలం కుందుకుప్ప గ్రామానికి చెందిన పట్ల సింగి బలరాంగా గుర్తించినట్లు ఆటోని స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. తనతో సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటెన్షిప్ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు

రామభద్రపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురంలో 24 మంది విద్యార్థులు 80 గంటల పాటు ఇంటెన్షిప్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు మొదలైన కార్యాలయాలను సందర్శిస్తారు. అక్కడ శాఖాపరంగా జరుగుతున్న పనులు, వాటిని నిర్వహిస్తున్న ఉద్యోగులతో చర్చ జరిపి ప్రజలకు వారు ఏఏ సేవలు అందిస్తున్నారో ఎలా అందిస్తారో తెలుసుకొనే ప్రయత్నమే ఈ కార్యక్రమాన్ని, ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు, ఐటీ ఇన్చార్జి టి.కిరణ్ కుమార్లు పేర్కొన్నారు. విద్యార్థులు, రామభద్రపురం తారాపురం సోంపేట నాయుడు వలస, సచివాలయాలతో పాటు రామభద్రపురం ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలిస్తున్నారని వీరు తెలిపారు. విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంచడం, ప్రభుత్వ రంగాల పనితీరును పరిశీలించడం, వంటి అంశాలను విద్యార్థులు ఒక డైరీలో వ్రాస్తారని తెలిపారు. విద్యార్థులకు సమాజం పట్ల భాగస్వామ్యాన్ని పెంచుతుందని ఉపాధ్యాయ కార్యదర్శి, ఆర్ ప్రభాకర్ రావు, పూర్వ కార్యదర్శి ఎం మురళీధర్ రావు, సీనియర్ టీచర్ కే.దాలినాయుడు, రఘురాం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులకు ఐటీ ఇంచార్జ్ టి.కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్.కోటలో రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల



లక్కవరపుకోట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలములోని ఎల్.కోట మేజర్ పంచాయతీలో తహసీల్దార్ ఆఫీస్ వెనుక గల సచివాలయ పై అంతస్థులో ఎల్.కోట జామి వేపాడ మండలాలకు సంబందించిన సర్కిల్ సి ఐ కార్యాలయాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే కోళ్ల చేతులు మీదగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్ కెఋ పార్వతి సిఐఎల్ అప్పల నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో పోలిసుల పాత్ర కీలకమైందని మూడు మండలాల సర్కిల్ కేంద్రం ఎల్.కోటలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ అవుతాయి అన్నారు సమన్యాయాన్ని అందించేందుకు కృషి చేయాలని పోలీసులకి సూచించారు సిఐఎల్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఇంతకు ముందు బొద్దాంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని అయితే ఎల్ కోటలో ఏర్పాటు చేయడం ద్వారా మూడు మండలాల ప్రజలకు దగ్గర ఉంటుంది అన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది ప్రతి స్టేషన్ లో పాటించాలీ అని అప్పుడే బాధితులు తమ సమస్యను ధైర్యంగా చెప్పుకోగలరు అన్నారు. సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా పటిష్ట చర్యలు తీసుకుంటాను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు బొద్దాం సర్పంచ్ రమణ మూర్తి ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ జామి ఎస్ఐ జనార్దన్ ఏఎస్ఐలు శ్రీనివాసరావు ముల్లేశ్వర రావు ఎచ్సి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా... పలువురికి గాయాలు

మక్కువ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

సాలూరు మండలం లొద్ద వాటర్ ఫాల్స్కు వెళ్లి తిరుగు ప్రయాణంలో తుండ పంచాయితీ జోడి మామిడి వలసలు ఆటో బోల్తా కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వ్యక్తులను స్థానికులు మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారు. ఐదుగురిలో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా ముగ్గురికి గాయాలు ఎక్కువగా ఉండటంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. గాయపడ్డ వ్యక్తులు మండలంలోని కొయ్యన్నపేట గ్రామానికి చెందిన ఇద్దరు చొంగళి శ్రీను, గంటా రాజు కాగా మిగతా ముగ్గురు విశాఖపట్నంకి చెందినవారుగా స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పై చేయి





తెర్లాం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూలులో చదువుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో బాలికలు పై చేయి సాధించారు వివరాల్లోకి వెళితే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఏపీ మోడల్ స్కూల్ లో 27 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 26 మంది పాసయ్యారు (ఎంపీసీ)లో బైపిసి 31 మంది పరీక్షలు వ్రాయగా 31 మంది పాసయ్యారు సిఇసి 23 మంది పరీక్షలు రాయిగా 23 మంది పాసయ్యారు మొత్తం 81 మంది పరీక్షలు రాయిగా 80 మంది పాసై 99 శాతాన్ని దక్కించుకున్న ఏపీ మోడల్ కాలేజ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ 33 మంది పరీక్షలు రాయిగా 33 మంది పాసయ్యారు బైపిసి 33 మంది పరీక్షలు రాయిగా 32 మంది పాసయ్యారు. సీఈసీ 28 మంది పరీక్షలు రాయిగా 24 మంది పాసయ్యారు మొత్తము విద్యార్థులు 94 మంది వ్రాయిగా 89 మంది పాసయ్యారు 95% ఉత్తీర్ణత సాధించింది ఏపీ మోడల్ కాలేజ్ మొదటి సంవత్సరంలో మరియు తెర్లాం మండలంలోని కేజీబీవీ స్కూల్లో చదువుకున్న విద్యార్థుల్లో కూడా బాలికలదే పై చేయి అని మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధ రావు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి తెలియచేశారు.

## అవగాహన, జాగ్రత్తలతోనే వ్యాధులకు దూరం

గరివిడి ఏప్రిల్,12 ప్రభాతవార్త




దీర్ఘకాలిక వ్యాదులపై అవగాహన పెంచు కొని, జాగ్రత్తలు పాటిస్తే వ్యాదులకు దూరమయ్యే అవకాశం ఉందని ప్రముఖ ఆరోగ్య నిపుణులు డాక్టర్ జి.శ్రీరాం (హైదరాబాద్) అన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో దీర్ఘకాలిక వ్యాధులు పై కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న డా.శ్రీరాం మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు వ్యాధులకి కారణంగా నిలుస్తున్నాయన్నారు. మధుమేహం, ఊబకాయం, రక్తపోటు, కీళ్ల వాపు తదితర దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆహారంలో పీచు పదార్థాలు ఉండేటట్లు చూడాలన్నారు. పోషకాలతో పాటు తగినంత వ్యాయామం, శారీరక శ్రమ అవసరమని సూచించారు. గజపతి నగరంకి చెందిన ఆరోగ్య శిక్షకులు సి.హెచ్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డా.జాషువా జయ ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ,పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త ఆర్.శివ పాల్గొని ఆరోగ్యంకి సంబంధించిన పలు అంశాలను వివరించారు.

## స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన చింతలపేట విద్యార్థిని జ్యోత్స్న



గుర్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన ఇంటర్మీడి యట్ ఫలితాల్లో చింతలపేట విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరహొపరీక్ష ఫలితాల్లో వెంపడాపు జ్యోత్స్న 465/470 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకరుగా నిలిచింది. గుర్ల మండలంహొచింతలపేట గ్రామానికి ఈ విద్యార్థిని విశాఖపట్నంలోని నారాయణ జూనియర్ కళాశాల గాజువాక క్యాంపస్లో ఇంటర్మీడియట్ ఎంపీసీహొచదువుతోంది. తమ కూమార్తె రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకోవడంతో తల్లి దండ్రులు వెంపడాపు పైడి నాయుడు, దేవిలు ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా తమ గ్రామానికి చెందిన విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడంతో గ్రామస్థులు ఆమెని అభినందించారు.హొ

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థినులు

లక్కవరపుకోట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



లక్కవరపుకోట మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ స్కూల్, కాలేజీ విద్యార్థినిలు శనివారం విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో సెకండ్ ఇయర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థినీలు తమ ప్రతిభ కనబర్చారు ఎంపీసీ సెకండ్ ఇయర్లో గ్రంధి శ్రీ చందన 979/1000 కొణతల ప్రవళిక 850/ 1000 ఫస్ట్ ఇయర్లో కోటన రాజేష్ 457/470 గర్భపు నవీన్ కుమార్ బైపీసి 399/470 మార్కులు సాధించగా ఎంపీసీలో సెకండ్ ఇయర్ 89% ఫస్ట్ ఇయర్లో 78% పాస్ ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఖరి ఇబ్బందికరం

రామభద్రపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చర్యలు నామమాత్రంగా ఉన్నాయని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మడక బలారంనాయుడు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయినా ఇంత వరకు ప్రభుత్వ ఉద్యోగుల అంశాలపై దృష్టిసారించకపోవడంతో అసంతృప్తికి దారితీస్తుందన్నారు. జీపీఎఫ్, సరండర్ లీవు బకాయిలను చెల్లించాలని, పేరుకుపోయి ఎన 11 పీఆర్ సీ డీఏ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు గ్రాడ్యూటీ, కమ్యుటేషన్తోపాటు పెన్షనరీ బెనిఫిట్స్ను వెంటనే చెల్లిం చాలని కోరారు. అలాగే తల్లికి వందనం పథకంను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారికే పరిమితం చేయాలన్నారు. ఈ సమావేశంలో స్టేట్ఎగ్జిక్యూటివ్మెంబర్ వెంకటనాయుడు కూడా పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రాలు

విజయనగరం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు పతివాడ చంద్రశేఖర్ (చిన్ని) ఆధ్వర్యంలో స్థానిక 43, 44వ డివిజన్ల లో చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రాలను రాష్ట్ర తూర్పు కాపు చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జి పాలవలస యశస్వి, జిల్లా తెలుగుదేశం కార్యాలయ ఇంచార్జి, జొన్నవలస ఎంపీటీసీ పూసపాటి రాజేష్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన టౌన్, మండల నాయకులు, 43-44 వార్డు ప్రజలు కూడా పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థిని ప్రతిభ



నెల్లిమర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఇంటర్ పరీక్షల్లో నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపిసి విద్యార్థిని బర్ల లలిత 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి సత్తా చాటింది.ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించడం విశేషం. ఈ బాలికను కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్య నారాయణ, అధ్యాపకులు అభినందించారు. ఎంపీసీలో కె.వెంకటలక్ష్మి 952 మార్కులు సాధించి ప్రథము రాలిగా నిలిచింది.ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 56.74శాతం, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 86.80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే వృత్తి విద్యా కోర్సుల్లో ప్రథమ సంవత్సరం 66.96 శాతం,ద్వితీయ సంవత్సరం 85.92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ పరీక్షల్లో ఎంజెపి ఎపి బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు శత శాతం ఉత్తీర్ణత సాధించి అదరగొట్టారు. ఎంపిసి నుంచి వేమల కీర్తన వెయ్యి మార్కులకు గాను 982 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది.బైపిసి నుంచి బండి శాంతి 980 మార్కులు, సిఇసి నుంచి మజ్జి త్రివేణి 956 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ నుంచి 91 మంది పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కెబిబి రావు తెలిపారు. అలాగే ఫస్ట్ఇయర్ కు సంబంధించి ఎంపిసి నుంచి 45 మంది పరీక్షకు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బైపిసి నుంచి 38 మందికి గాను 37 మంది, సిఇసి నుంచి 17 మందికి గాను 15 మంది, ఎంఇసి నుంచి 7 గురికి గాను 6గురు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కస్తూరబా గాంధీ విద్యాలయ నుంచి సెకండ్ ఇయర్ ఎంపీసి నుంచి 20 మంది పరీక్షలకు హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేక అధికారి బి.ఉమ తెలిపారు జూనియర్ ఇంటర్లో 30 మంది హాజరు కాగా 29 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో 83 శాతం, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ హెచ్.శైలజ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసిలో డి.ఆరుద్ర 964, బైపిసిలో పి.ఆశిష్ 961, సిఇసిలో ఎల్.అమూల్య 872, ఎంఇసీలో ఎస్.సౌమ్య 868 మార్కులు సాధించి ప్రథములుగా నిలిచారు. వారిని ప్రిన్సిపాల్ శైలజ , ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీకాకుళం వార్త

## పూడి సత్యంకు ఉగాది పురస్కారం



కవిటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

సామాజిక కోణంలో అనేక కథనాలు రాస్తూ తన వార్తలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి విలేకరి పూడి సత్యనారాయణకు ఉగాది పురస్కారం వరించింది. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన వేడుకలలో సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదుగా సత్యనారాయణకు ఉగాది పురస్కారం అందించారు. ఈ సందర్భంగా రూ.5వేలు రివార్డుతో పాటు రూ.20లక్షల బీమా సదుపాయం, ప్రశంసాపత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ అప్పట్లో తాను పాత్రికేయ రంగంలో పని చేసిన అనుభవాలు, జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. అంతే కాకుండా విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు. అంతే కాకుండా పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలు తొలగించాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉందని అన్నారు.ముఖ్యంగా విలువలతో కూడిన ఇరు రాష్ట్రాల ఉత్తమ పాత్రికేయులకు ఉగాది పురస్కారాలతో సత్కరిస్తున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, యువ నటుడు, హీరో కంచర్ల ఉపేంద్రబాబు, సమాజ సేవకుడు ఏపీబీఎస్ టీపీ దర్బార్ జంపని వ్యవస్థాపకుడు అంతా మహమ్మద్ నిజాముద్దీన్ నిజమీషా తాజ్ ఖాదరి (అతా నిజాం బాబా), ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ శ్యాముల్‌రెడ్డి, అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విన్నకోట సురేష్, ఏపీఆర్‌డి ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కుమారి సగం శిల్పా ప్రియాంక, జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఇరు రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు, ఇరు రాష్ట్రాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## నాటుసారా, బెల్లపు ఊటలపై ఆంధ్రా, ఒరిస్సా పోలీసులు దాడులు

కంచిలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిశా బోర్డర్‌లో తయారవుతున్న నాటుసారా, బెల్లం ఊటలపై ఆంధ్ర,ఒరిస్సా అంతర్రాష్ట్ర ఎక్సైజ్, పోలీసులు మూకుమ్మడి దాడులు చేసి ధ్వంసం చేశారు. పొట్యాసింగ్, బుడజల, గంగాపూర్, పురుషోత్తపురం, సింధుపూర్, చూడగాం, గొడ్యాసై తదితర గ్రామాల్లో కొండలపై 26,500 బెల్లం ఊట, 1756 లీటర్ల నాటుసారా, అలాగే 100 కేజీల బెల్లం పట్టుకుని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో శ్రీకాకుళం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, పీఈఐ శ్రీకాకుళం, పిఈఐ నరసన్నపేట, ఎంపీపీ ఇచ్ఛాపురం, పీ అండ్ ఈఐ కోటబొమ్మాళి, సోంపేట, పలాస బృందం, పి అండ్ ఈ ఎస్ఐ, ఈఎస్‌టిఎఫ్ బృందం, ఏఈఎస్‌టిఎఫ్ పలాస, పీఈఐ ఇచ్ఛాపురం మొత్తం 52 మంది బృందం, అలాగే ఒరిస్సా ఎప్డిపీఓ చిక్కుడి బిఎం హర్పాల్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్సైజ్ శ్రీకాంత్ రౌతో, అడిషనల్ తహశీల్దార్ దిలీప్ సాహు, ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జ్ ఆఫ్ జరుడా పోలీస్ తునా శశిమాల్ మొత్తం 80 మంది బృందం దాడుల్లో పాల్గొన్నారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ ఒరిస్సాకు చెందిన పరశురాం కార్జీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

కొత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ మేరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం (బైపీసీ) పరీక్షలు రాసిన కరక అక్షయ 963 మార్కులతో కాలేజీ టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరం (ఎంపీసీ)లో 940 మార్కులతో కొమనాపల్లి సరిత టాపర్‌గా నిలిచింది. అలాగే ద్వితీయ సంవత్సరం సిఈసీలో లావేటి స్రవంతి (856) టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరం హెచ్ఈసీలో బంటు ఝాన్సీ (773) మార్కులతో టాపర్‌గా నిలిచింది. ద్వితీయ ఓఏఎస్‌లో కోడూరు శ్రీహరి 950 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. అదే విధంగా ద్వితీయ ఏఅండ్‌టిలో 954 మార్కులతో గొర్లి జ్ఞానేశ్వరి టాపర్‌గా నిలిచిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా ఈ ఏడాది ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నుంచి 34 మంది పరీక్షలకు హాజరవ్వగా 25 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ నుంచి 30 నుంచి హాజరవ్వగా 27 మంది, సీఈసీ గ్రూపు నుంచి 23 మంది గాను 18 మంది, హెచ్ఈసీ గ్రూపు నుంచి 23 మంది గాను 18 మంది, హెచ్ఈసీ నుంచి 18 మంది పరీక్షలకు హాజరవ్వగా 14 మంది ఉత్తీర్ణత సాధించారు. వీటితో పాటు ఓఏఎస్‌లో 16 మందికి 8 మంది, ఏ అండ్ టిలో 22 మంది గాను 12 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కాలేజీ వర్గాలు తెలిపాయి. వెరశి ఇంటర్ ద్వితీయ సంవత్సరంపరీక్షల్లో 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అగతముడి గీతిక (447) మార్కులతో టాపర్‌గా నిలిచింది. బైపిసిలో కోటిలింగాల కవిత (398), సీఈసీలో అదపాకల శైలజ (418), హెచ్ఈసీలో సవర సుసోని (353), ఓఏఎస్ (424) మార్కులతో సీహెచ్ వినయ్‌కుమార్, ఏఅండ్‌టిలో ఆరిక సుష్మిత (446) మార్కులతో టాపర్లుగా నిలిచినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో కేవలం 41 శాతం మాత్రమే నమోదైంది.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఇదే



వీరఘట్టం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రం పార్వతీపురంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ ఎం.జగన్మోహనరావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా వెంకటనాయుడు, జిల్లా అధ్యక్షులుగా బొత్స రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా బి.కోటేశ్వరరావు, జనరల్ సెక్రటరీగా రామకృష్ణ, కోశాధికారిగా అజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గాన్ని జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా

## ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అంబేద్కర్ జయంతి వేడుకలు



కవిటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కవిటి పట్టణ కేంద్రంలో గల శ్రీకళ్యాణి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో ముందస్తు అంబేద్కర్ జయంతిని ఇంజనీర్స్‌డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇరువురి చిత్రపటాల వద్ద ప్రిన్సిపాల్ బిందుమాధవి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వీరిరువురిని ఉద్దేశించి సంతోష్ విద్యార్థులకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్‌గా చేసిన సేవలు అతని యొక్క ఆలోచనలు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ఏఓ రాణి అంబేద్కర్ యొక్క ఆశయాలు భారతజాతికి రాజ్యాంగం రూపంలో అతను చేసిన సేవలు, ప్రస్తుతం భారతదేశంలో ఉన్న రాజ్యాంగ పీఠిక గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

### -వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రధానంగా నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు చేయాలని ప్రజలు కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిదులు ఉన్నాయని, ఇప్పటికే నిధుల మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నూతన పనులు కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, నాలుగు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా ఇటీవల సంతబొమ్మాళి మండలం లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్రతీరంలో లంగరు వేసిన మర పడవ ధ్వంసం కావడంతో ఆ పడవకు నష్టపరిహారం అందజేయాలని మత్స్యకారులు మంత్రి అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు. నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పరిహారం అందించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యవంతమైన జీవనం



వీరఘట్టం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చునని ఆ దిశలోనే రైతులు ముందుకు సాగాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి అన్నారు. శనివారం మండలంలోని కంబర గ్రామంలో ప్రకృతి సేద్యం మండల యాంకర్ మరణాన సింహాచలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మనభూమి సారవంతంగా ఉండాలన్నా, సూక్ష్మజీవులు అభివృద్ధి చెందాలన్నా,ప్రకృతి సేద్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పంటల దిగుబడికి పలు సలహాలు సూచనలు రైతులకు అంజేశారు. ఖరీఫ్ పంటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలన్నారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, విఓఏ, విఏఏలు, గ్రామరైతులు తదితరులు హాజరయ్యారు.

## బిపి కాలనీలో సాయి పల్లకిసేవ

కంచిలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కంచిలి బల్యాపుట్టుగ కాలనీలో సోంపేట, కంచిలి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పల్లకి సేవ జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు పాల్గొని కీర్తనలు ఆలపించారు. అలాగే స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోంపేట, కంచిలి సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.



## వార్డుల్లో పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలు

### -మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత



ఆముదాలవలస, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు పూజారిపేటలో రూ.22.50 లక్షల నిధులతో నిర్మించనున్న కాలువల నిర్మాణాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వార్డులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేని ప్రాంతాలను గుర్తించి సత్వరమే నిర్మాణాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి రహదారులు నిర్మాణానికి మౌళిక వసతులు కల్పించడానికి ఎమ్మెల్యే రవికుమార్ నిధులు తెచ్చి అభివృద్ధి బాటలో నడుపుతారని అన్నారు. గత వైకాపా హయాంలో ఏ వార్డులో కూడా రహదారులు నిర్మాణాలు చేపట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, సంపదరావు మురళీధర్, చిగురుపల్లి వెంకటేష్, పీవీకే రాజు, బోయిన బాల, కూన ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఇచ్ఛాపురం విద్యార్థులు ప్రతిభ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఇంటర్మీడియెట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఇచ్ఛాపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్వర్ణభారతి జూనియర్ కళాశాల విద్యార్థిని పాల శ్రేయ ఎంపీసీలో 989 మార్కులు సాధించారు. అన్వేష త్రిపాఠి 980, పిట్ట లావణ్య 978, శ్రావణ్ 973 సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు కె.కుసుమ 458, ఈ.గీత 457, డి.దీపిక 453, గీతాంజలి రాణా ఆయేసాలు 423, డి.దేవి 421 మార్కులు సాధించారు. వీరిని స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అభినందించారు. విశాఖపట్నంలో చదువుతున్న దక్కత లక్ష్మీనరసింహారెడ్డి 480మార్కులు సాధించారు. రూరల్ ఎస్సై శ్రీనివాసరావు కుమార్తె సౌందర్య విశాఖపట్నం నారాయణ కళాశాలలో 462 మార్కులు సాధించారు. శ్రీకాకుళంలో చదువుతున్న లోపింటి ధరణి బైపీసీలో 434 మార్కులు సాధించారు. బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులు పాక బిందురెడ్డి 979, సీపీ పండా 893, కోటిపల్లి దుర్గా 911, ఎం.యశోద 840, మాడ వర్షిత 454 మార్కులు సాధించారు. పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ బడే లలిత 914, గానాల ఈశ్వరి 414, కె.జగదీష్ 909, కె.రోజా 892 సాధించారు. మోడల్ స్కూల్ మొదటి సంవత్సరం 65 శాతం, రెండవ సంవత్సరం 72 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు చెప్పారు.

## 16 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్ వద్ద 13.330 కిలోల గంజాయిని తరలిస్తున్న ఒడిశా గజపతి జిల్లా మోహనబ్లాక్ అలిగండ గ్రామానికి చెందిన బినాసెంట బాన్‌సింగ్ అనే వ్యక్తిని టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. అదే గ్రామానికి చెందిన టోప్పో వద్ద కొని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ టోప్పో చెప్పిన వ్యక్తికి అందించేందుకు తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైల్వే అండర్ పాస్‌ల మంజూరు పట్ల హర్షం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలో రెండు అండర్ పాస్‌ల మంజూరు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద ఇప్పటికే రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరు కాగా అదే చోట రైల్వే అండర్‌పాస్ మంజూరైనట్లు పాతాళీశ్వర గుడివద్ద ఎన్‌టిఆర్ కాలనీకి వెళ్లే దారిలో మరో రైల్వే అండర్ పాస్ మంజూరైనట్లు డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశరావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో సంబంధం లేకుండా పూర్తిగా రైల్వేశాఖ నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. వీటి మంజూరు పట్ల రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జనసేన పోరాటం వల్ల బ్రిడ్జిలు మంజూరయ్యాయని జనసేన నాయకులు దాసరి రాజు చెప్పారు. 2023లో ధర్నా చేశామని, రైల్వే అధికారులకు దఫాదఫాలుగా వినతిపత్రం అందజేశామని తమ కృషి వల్లే మంజూరైందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వీడని బంధం స్నేహం

కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అను బంధం విడిపోవడా నికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నా యంటున్నారు నిపుణులు.

య అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆఫీలింగ్ మొదలైందంటే.. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టదిది.



ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రేండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటిరు పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుం పట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు. స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరక పోవచ్చు. ఇలాంట ప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయే వారూ లేకపోలేదు. స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే! ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకు ముందు లాగా సమయం గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు. చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి వారి గురించి మీకు చెడగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు. నమ్మకం లేని చోట ప్రేమే కాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచేఇద్దరి మధ్యదూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు.

## వెంటనే క్షమాపణ వేడుకో..

**'నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు అంతర్యమున నాకు జ్ఞానము తెలియజేయుదువు, నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము. హిమముకంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము' (కీర్తన 51:6,7).** ఈ కీర్తన దావీదు మహారాజు బత్షెబ అనే మహిళతో పాపం చేసినప్పుడు, హిస్సోపుతో కడిగి, పాపం నుంచి విడిపించమని విలపించాడు.



ఈ కీర్తనే నేటి క్రైస్తవులకు గొప్ప ఆదర్శం. మనం కూడా ఎన్నో తప్పులను, పాపాలను చేస్తుంటాం. కానీ ఏదో క్షమించమని వేడుకోవడం కాదుకానీ, చేసిన తప్పుకు హృదయపూర్వకంగా దేవుడిని క్షమాపణలు వేడుకోవాలి. తిరిగి అలాంటి తప్పులు చేయకుండా జాగ్రత్త పడాలి. దేవుడి మనసును మనం దుఃఖపరచకూడదు. అలాగని మనం పైనుండి ఊడిపడలేదు కదా! పాపపులోకంలో జీవిస్తున్న మనలోనూ అనేక బలహీనతలు ఉంటాయి.

దేవుడు నాతాను అనే ప్రవక్తను పంపి, దావీదు పాపం గురించి చెప్పినప్పుడు రాసాడు. తన పాపం ఎవరికీ తెలియదని, తన పాపాన్ని కప్పిపుచ్చేందుకు దావీదు, ఏకంగా బత్షెబ భర్త అయిన ఊరియాను హతమారుస్తాడు. చివరికి ఆమెను పెళ్లి చేసుకుంటాడు. అయితే దేవుడు ఆ పాపానికి తగిన శిక్షను విధించినప్పుడు దావీదు ఈ కీర్తనను రాసాడు. దావీదు తన పాపాన్ని కప్పిపుచ్చాడు. అయితే దేవుడు తనను శిక్షించినప్పుడు అమితంగా పశ్చాత్తాపం పడ్డాడు. కన్నీటితో దేవుడిని వేడుకున్నాడు. క్షమించమని కాదు, అతిక్రమములు చేసినప్పుడు ఆ తప్పులను కప్పిపుచ్చేందుకుగానీ లేదా ఆ తప్పును సమర్థించుకునేందుకు ప్రయత్నం చేసినప్పుడు, దానికి రెండింతలుగా దేవుడి శిక్షకు మనం పాత్రులం అవుతాం. కాబట్టి నిజయమైన పశ్చాత్తాపంతో, హృదయంలో గుచ్చబడే అనుభవంతో దేవుడిని క్షమించమని వేడుకున్నప్పుడు తప్పకుండా దేవుడి దయ, క్షమాపణలను పొందగలం. అంతేకాదు, తప్పు చేసినప్పుడు ఆలస్యం చేయకుండా, వెంటనే దేవుడిని క్షమించమని వేడుకోవాలి. జాగు చేస్తే, మనకు నష్టం.

- పి.వాణిపుష్ప

అంత ర్వాణి

## కళ్ల జబ్బులు

కన్ను అన్ని ఇంద్రియాలలో ముఖ్యమైనది. కనుక కన్నుకు ఏదైనా సమస్య వస్తే వెంటనే డాక్టరు దగ్గరకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలి. కళ్లకు సంబంధించిన సమస్యల్లో మనకు ఎక్కువగా కని పించేవి కండ్ల దురద, నొప్పి, కండ్లకలక, కంటిలో పువ్వు లాంటి అనేక సమ స్యలు ముందుగా కని పిస్తాయి. కంటికి జబ్బు చేసిందంటే మనకు ముందుగా కళ్లల్లో మంట, కంటివెంట నీరు కారడం, కళ్లు అంటుకుపోవడం, వాపు రావడం, కళ్లు ఎర్రబడటం, పుసులు కట్టడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా కంటిలో ఎరుపు, దురద, వాపులాంటి ఎలర్జీ లక్షణాలకు మూలికా చిట్కాలతో సరిపెట్టుకోవచ్చు. లేదా పైన చెప్పిన విధంగా ఉంటే వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది.

# బాదం మంచి స్నాక్

డ్రైఫ్రూట్స్ విషయంలో చాలామందికి అపోహలుం టాయి. ఇవి తింటే శరీరంలో కొవ్వు పెరిగి లావవుతామని, ఫలితంగా లేనిపోని ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లవుతుందని కొంతమంది భావిస్తారు. అయితే ప్రత్యేకించి బాదం విషయంలో ఈ అపోహలన్నీ సరికాదం టున్నారు నిపుణులు. అంతేకాదు.. వీటినితీసుకోవడం వల్ల బరువు పెరగకుండానే, శరీరానికి ఉపయోగపడే విటమిన్ 'ఇ', పీచు.. వంటి ఎన్నో పోషకాలతో మిళితమైన బాదం పప్పు బరువు తగ్గించడంలో ఎలా ఉపయోగపుతుందో తెలుసుకుందాం..

మంచి స్నాక్ .. ఇంట్లోనైనా, ఆఫీసులోనైనా లేదంటే బయటికి వెళ్లినప్పుడైనా సాయంత్రం పూట స్నాక్స్ తినందే కొందరు ఉండలేరు. అందుకే ఈ సమయంలో వారికి నచ్చినవేవో చేసుకొని లేదా బయటికి వెళ్లే కొనుక్కొని ఆరగిస్తుంటారు. అయితే ఇవి అంత ఆరోగ్యకరం కాకపోవచ్చు. కాబట్ట వీటనిననంటికి బదులు ఓ గుప్పెడు బాదం పప్పులినన తీసుకోవడం మంచిదని సూచిస్తు న్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండడం వల్ల బరువు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులో అధిక మొత్తంలో ఉండే పీచు పదార్థాం కడుపునిండుగా ఉండేలా చేసి ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేస్తుందా తద్వారా ఇతర ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

కడుపు నిండుగా.. ఉప్మా, ఓట్‌మీల్, కిచిడీ, నూడుల్స్, వంటి బ్రేక్‌ఫాస్ట్‌లో బాదం పప్పును వేయడం లేదంటే బ్రేక్‌ఫాస్ట్ పూర్తయిన తర్వాత కొన్ని బాదం పప్పుల్ని తినడం వల్ల కడుపు నిండుగా అనిపించి చాలా సేపటి వరకు ఆకలేయకుండా ఉంటుంది. తద్వారా ఏది పడితే అది తినకుండా ఉండి.. బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు.



య పొట్ట తగ్గాలంటే.. పొట్ట తగ్గించుకునే క్రమంలో వివిధ వ్యాయామాలు చేయడం మామూలే దాంతో పాటు రోజూ బాదం పప్పుల్ని కూడా తినడం అలవాటు చేసుకుంటే పొట్ట భాగంలో పెరిగిపోయినకొవ్వుల్ని తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇవి కూడా.. య బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎకునకవగా తినాలన్న కోరిక తగ్గుతుంది.

శరీరంలోని చెడు కొవ్వుల్ని తగ్గంచి, మంచి కొవ్వుల్ని పెంచే శక్తి బాదం పప్పుకి ఉంది. తద్వారా బరువు అవుపులో ఉండడంతో పాటు గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

య. రాత్రంతా నానబెట్టిన బాదం పుప్పుల్ని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. బాదం నానబెట్టడం వల్ల లైపేజ్ అనే ఎంజైమ్ ఉత్పత్తవుతుంది. ఇది మన ఆహారం ద్వారా తీసుకున్న కొవ్వులు కరిగేందుకు దోహదపడుతుంది.

## పైనాపిల్ సబ్జా షర్బత్

శరీర ఉష్ణోగ్రతలను చల్లపర్చటంలో సజ్జా గింజల ఆధారిత షర్వత్‌లను తాగితే ఎన్నో రకాల ఉపయోగాలు ఉంటాయి. పైనాఫిల్, సబ్జా గింజలతో కలిసి షర్బత్ ఎలా చేయవచ్చో తెలుసుకుందా.

తయారీవిధానం :



.పైనా పిల్ పైన తొక్క తీసి చిన్న ముక్క లుగా చే యాలి. ఈ ముక్కలను కుక్కర్ లో వేసి రెండు కూ తలు వచ్చే దాకా ఉడికించాలి. ఇలా ఉడికించటం వల్ల పైనాపిల్ మరింత రుచికరంగా తయారవుతుంది.

. రెండు స్పూనుల సబ్జాగింజలను ఒక గిన్నెలో నీళ్లు పోసి నానబెట్టాలి.

.ఉడికి ముక్కలను మిక్సీలో వేసి ముద్దగా చేయాలి.ఈ ముద్ద నుంచి రసం పిండాలి.

. ఈ రసంలో కొద్దిగా తెనే, మిరియాలపొడి, నిమ్మరసం వేసి కలపాలి. ఆతర్వాత నానబెట్టిన సబ్జాగింజలను రసంలో వేసుకోవాలి.

## క్యాబేజీ దాల్ పరాఠా

కావాల్సిన పదార్థాలు : గోధుమ పిండి– ఒక కప్పు క్యాబేజీ తురుము – ఒక కప్పు, పెసరుపప్పు– మూడు స్పూనులు, సోంపు– ఒక టేబుల్ స్పూను,సన్నటి ఉల్లిపాయ ముక్కలు– అరకప్పు, తరిగిన పచ్చిమిర్చి ముక్కలు. ఒక టేబుల్ స్పూను, సన్నగా తరిగిన పుదీనా– రెండు స్పూనులు, పసుపు– పావు స్పూను, నూనె – తగినంత, నీళ్లు– తగినన్ని.



తయారీ విధానం:

పరోటా కోసం.. గోధుమ పిండిలో ఒక స్పూను నూనె, కొద్దిగా ఉప్పు వేసి నీళ్లు పో కలపాలి. ఈ పిండి పలుచగా ఉండకూడదు. అలాగని పూరీల పిండిలా బాగా గట్టిగా కూడా కూడా ఉండకూడదు. దీనికి ఒక బేసిన్‌లో పెట్టి తడిగుడ్డ కప్పి 15 నిమిషాలు ఉంచాలి.

స్టఫింగ్ కోసం..

. ఒక మూకుడులో నూనె వేసి సోంపు, ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత దానిలో పచ్చిమిర్చి ముక్కలు, క్యాబేజీ వేసి మూత పెట్టి మగ్గ నివ్వాలి.

.ఆ తర్వాత పెసరుపప్పు, పుదీనా, పసుపు కూడా వేసి మగ్గనివ్వాలి. మధ్యలో కొద్దిగా నీళ్లు చల్లాలి. బాగా మగ్గిన తర్వాత చల్లార్చాలి.

చివరగా..

. గోధుమ పిండిని గుండ్రంగా ఒత్తాలి. దాని మధ్యలో స్టఫింగ్ పెట్టి– గుండ్రంగా ఉండలా చేయాలి.

. ఈ ఉండను చేతితో కానీ అప్పడాల కర్రతో కానీ ఒత్తుకోవాలి. దాని పెనంపై కొద్దిగా నూనె రాసి కాల్చాలి.

జాగ్రత్తలు :- . స్టఫింగ్ బాగా ముద్దగా ఉండకూడదు. పొడిగా ఉంటేనే పరాటా బావుంటుంది. స్టఫింగ్ పెట్టిన తర్వాత పరాటాను గట్టిగా ఒత్తకూడదు. ఒత్తితే స్టఫింగ్ బయటకు వచ్చేస్తుంది.

# బిజెపి మత ప్రాతిపదికన విభజన రాజకీయాలకు పాల్పడుతోంది


**మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలకు సిద్ధం కావాలి**

**బిఆర్ఎస్‌తో కలిసి పనిచేయబోం**

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్,ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసి.. మత ప్రాదిపదికన విభజన రాజకీయాలతో పాటు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు పాల్పడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశానికే బిజెపి ప్రమాదకరంగా మారిందని, ప్రజలంతా ఏకమై రాజకీయంగా ఆ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాట్లాడారు. దేశంలో వేల సంవత్సరాలుగా చరిత్రలో విభిన్నమైన సంప్రాదాయాలు, సంస్క ృతులు ఉన్నాయని.. వాటి మధ్య చిచ్చు పెడుతూ బిజెపి మతాన్ని రెచ్చగొట్టి ఓట్ల ద్వారా గద్దెనెక్కుతోందని కూనంనేని విమర్శించారు. మతోన్మాద బిజెపి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించడం సరైంది కాదన్నారు. మతాల ఆధారంగా ఎవరి ధార్మిక సంస్థలు వారికి ఉన్నాయని, వాటిలో ప్రభుత్వం కలుగజేసుకోవడం ఎంతమాత్రం సరికాదన్నారు. వక్ఫ్ బోర్డులో, భూములలో అక్రమాలు చోటుచేసుకుంటే వాటిని ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారమే సరిదిద్దవచ్చన్నారు. చట్ట సవరణ పేరుతో వక్ఫ్ బోర్డులో ఇతర సామాజికవర్గాల వారిని సభ్యులుగా చేర్చడం వెనక కుట్ర దాగుందని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని సాంబశివరావు అన్నారు. రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి సుప్రీంకోర్డు అభ్యంతరాలు ఉన్న నేపథ్యంలో బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తద్వారా తరతరాలుగా వెనకబాటుకు గురైన బిసి వర్గాలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా లేనట్లుగా వ్యవహారిస్తోందని కూనంనేని సాంబశివరావు అగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకు మనుషులను చంపే అధికారం లేదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం మాత్రమే శిక్షించాలన్నారు. కేంద్ర బలగాల ద్వారా మావోయిస్టులను వెంటాడి చంపడం సరైందికాదన్నారు. మావోస్టులతో చర్చలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన వాతావరణ కల్పించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని పరిస్థితి ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇచ్చి ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం అన్నట్లుగా వ్యవహారిస్తోందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసే అలోచన లేదని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బిసి రిజర్వేషన్లపై బిజెపిపై యుద్ధం చేయాలని సూచించారు. సెంట్రల్ యూనివర్శిటీ భూములపై ప్రభుత్వం చర్చలు జరపడాన్ని స్వాగతిస్తున్నామని.. సెంట్రల్ యూనివర్శిటీ భూముల విక్రయం వ్యవహారంలో బిజెపి ఎంపి ఎవరు ఉన్నారో మాజీ మంత్రి కెటిఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# ఇంటర్ లో ఎంజెపి ప్రభంజనం న- సెకండ్ ఇయర్ లో 98 శాతం ఉత్తీర్ణత :మంత్రి సవిత



**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్ లో ఎంజేప్తీ ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్ల అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీసీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్‌ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి.

# చింతూరు మన్యంలో పట్టుకు ప్రాణంపోస్తున్న ఐటిడిఎ

## పైడిగూడెం కేంద్రంగా పట్టుచీరల తయారీకి శ్రీకారం

## వన్ ధన్ యోజన ద్వారా గిరిజనులకు లబ్ధి

## యంయఫ్‌పిల ద్వారా జీవనోపాధి కల్పనే లక్ష్యం

**(యస్.కె.యం.జాని చింతూరు ఎయస్ఆర్ జిల్లా )**

**చింతూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త** చింతూరు మన్యంలోని ఆదివాసిల ద్వారా పట్టు చీరల తయారి, ఉత్పత్తికి చింతూరు ఐటిడిఎ శ్రీకారం చుడుతుంది.పైడిగూడెం కేంద్రంగా యూనిట్‌ను నెలకొల్పి పట్టుకు ప్రాణం పోస్తుంది.తద్వారా గిరిజన గ్రామాల్లో పట్టుగూళ్ళ పెంపకం చేపట్టె రైతులకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు ఇక్కడ పండించిన పట్టు కాయల ద్వారా, ఇక్కడే దారాన్ని తీసి ఇక్కడే పట్టు ఉత్పత్తుల తయారికి ఐటిడిఎ శ్రీకారం చుడుతుంది.చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ పైడిగూడెం ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టిసారించి శనివారం ట్రైల్‌రన్‌కు శ్రీకారం చుట్టారు. పైడిగూడెం తాస్సార్ సిల్క్ సమీప భవిష్యత్తులో వేలమది యువతి, యువకులకు జీవనోపాధి కల్పించటంతో పాటు వారి కాళ్ళపై వారు నిలబడేలా చేసి ఆర్ధికంగా వారిని అభివృద్ధి చేయాలన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కలను సాకారం చేయనుంది.చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు,కూనవరం,,వి.ఆర్.పురం మండలాల్లో అన్ని గిరిజన గ్రామాలు దట్టమైన అడవులను ఆనుకోని ఉన్నాయి.ఎపిలో సెరికల్చర్‌లో భాగంగా అడవుల్లోని పట్టు పురుగుల పెంపకానికి చింతూరు ఏజెన్సీ అనువైనదిగా ఇప్పటికే ఎపి ప్రభుత్వం గుర్తించింది.మద్దిచెట్ల మీద పట్టుపురుగులను పెంచి పట్టుకాయాలను తయారు చేయటానికి చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు ,కూనవరం,వి.ఆర్.పురం మండలాలు అనువైనవిగా ఉన్నాయి.దాంతో ఈ మూడు మండలాల్లోని దాదాపు 32 గ్రామాల్లో పట్టుపురుగుల పెంపకంపై దృష్టిసారించి సుమారు 1600 మంది గిరిజన రైతులు పైసా పెట్టుబడి లేకుండా ఒక్కో సీజన్‌లో ఒక్కో రైతు సుమారు రూ॥30వేల నుంచి రూ॥80వేల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తున్నాడు.ఇప్పటికే దాదాపు 10 గ్రామాల్లో ఐటిడిఎ ద్వారా పట్టుదారాన్ని తీసే యంత్రాలను అందజే యటంతో పాటు పట్టుదారాన్ని తీసే విధానంపై అనేక మందికి శిక్షణ ఇవ్వటంతో ఈ ప్రాంతంలో ఇప్పటికే పట్టుగూళ్ళు(కాయలతో)తో పట్టు దారాన్ని తయారు చేస్తున్నారు.దీని కోసం సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా ప్రతి ఏడాది జూన్ నుంచి డిశంబర్ వరకు మూడు సీజ న్‌లు కావటంతో 1600 మంది రైతులకు ఒక్కో రైతుకు 100 గుడ్ల చొప్పున అందజేస్తు న్నారు. వీటి ధర ఒక్కో రైతుకు సుమారు రూ॥1600 ఖర్చు అవుతున్నా, దానిని ప్రభుత్వమే భరించి పూర్తి ఉచితంగా ఇక్కడి రైతులకు పట్టు గుడ్లను అందజేస్తున్నారు. ఈ గుడ్ల ద్వారా ఒక్కో గుడ్డు నుండి సుమారు 150 నుండి 180 వరకు పట్టు పురుగులు జన్మి స్తాయి. వీటిని పుట్టినప్పుడు కాస్త జాగ్రత్త వహించి వాటిని మద్ది చెట్లపై వదులుతారు.అవి మద్ది ఆకులను తిని అదే చెట్లకు కాయల రూపంలో గూళ్ళ కట్టుకుంటాయి.వీటిని గిరిజన రైతులు సేకరించి చింతూరు కేంద్రంగా ఉన్న సెరికల్చర్ యూనిట్‌కు తరలిస్తారు.ఇక్కడ ఉన్న యూనిట్‌లో హాట్ చాంబర్‌లో వేడిచేసి గ్రేడింగ్ చేసి రైతుల వారిగా కాయల నాణ్యతను బట్టి పేర్లు నమోదు చేస్తారు.ఇలా వచ్చిన కాయలను ఆరబోసి,లెక్కించి బ్యాగుల్లో నింపి ఆక్షన్ ద్వారా అమ్మకాలు జరుపుతన్నారు.ఇది ఇప్పటివరకు జరుగుతున్న ప్రక్రియ.సుమారు ఒక్కో కాయకు రూ॥4రూపాయల వరకు ధర పలుకుతుంది. ఇలా గిరిజన రైతులు రూపాయి పెట్టుబడి లేకుండా శారీరక శ్రమే పెట్టుబడిగా ఇక్కడ పట్టుగూళ్ళ ఉత్పత్తికి ఐటిడిఎ శ్రీకారం చుట్టింది.ఇది ఒక భాగం అయితె ఇక్కడ ఉత్పత్తి అవుతున్న పట్టుగూళ్ళ నుండి ఇక్కడే దారం తీసి ఇక్కడే పట్టు వస్త్రాల తయారికి శ్రీకారం చుట్టి పైడిగూడెం కేంద్రంగా యూనిట్‌ను నెలకొల్పింది చింతూరు ఐటిడిఎ.ఈ యూనిట్ ద్వారా వస్త్రాల తయారికి అవసరమైన 15 యంత్రాలను కొనుగోలు చేసి ఇప్పటికే బిగించారు.ఛత్తీస్‌ఘడ్ లోని బిలాస్‌పూర్‌కు చెందిన అస్ధిత్వ మహిళా సమితి వారితో చింతూరు ఐటిడిఎ యంవోయును చేసుకుంది.సుమారు 11 మంది సభ్యులతో కూడి ఈ బృదం నాలుగు మండలాలకు చెందిన 50 మంది గిరిజన యువతి, యువకులకు పట్టు వస్త్రాల తయారిపై శిక్షణా కార్యక్రమాన్ని ఆరునెలల పాటు నిర్వహించనుంది.వస్త్రాలు తయారి,మార్కెట్ చేయటం వంటి అంశాలపై వారికి శిక్షణ ఇచ్చి ఆర్ధికంగా వారి కాళ్ళపై వాళ్ళే నిలబడేలా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇప్పటికే విడివికె(వన్ ధన్ వికాస్ కేంద్ర) కార్యక్రమం ద్వారా యంయఫ్‌పి(మైనర్ ఫారెస్టు ప్రొడక్ట్) తో వన్ ధన్ యోజన కార్యక్రమము ద్వారా ఆయా గ్రామాల్లో ఉండే గిరిజనులకు జీవనోపాది కల్పించి వారిని వ్యాపార సాంరాజ్యంలో మెళకువలు నేర్పి వారిని వ్యాపారులుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్దలు పనిచేస్తున్నాయి .దీనికోసం గిరిజన మంత్రిత్వశాఖ ద్వారా అటవి సంరక్షణతో పాటు యంయఫ్‌పిల ద్వారా ఆదాయాన్ని అర్జించటమే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గిరిజనుల అభ్యున్నతికి కృషిచేయటమే దీని లక్ష్యం. ఇక్కడి గిరిజన రైతులు వ్యవసాయంతో పాటు పట్టుపురుగుల పెంకం ద్వారా పట్టుగూళ్ళను తయారుచేసి చింతూరు కేంద్రంగా ఉన్న సెరికల్చర్ యూనిట్ ద్వారా అమ్మకాలు జరిపి లాభాలు అర్జిస్తున్నారు.పట్టుగూళ్ళ పెంపకానికి అనువైన అవకాశం ఉన్న ఈ ప్రాంతంలో పండించిన పట్టుగూళ్ళ, ఎక్కడికో తరలిపోయి దారాన్ని తీసి పట్టు వస్త్రాలుగా మారుతున్నాయి.ఇక్కడ పండించిన పట్టు గూళ్ళ ద్వారా ఇక్కడే దారాన్ని తీసి ఇక్కడే పట్టు వస్త్రాలను తయారుచేయనున్నారు.



మద్ది చెట్లపై పట్టుగూళ్ళను పరిశీలిస్తున్న చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్

# 'డియర్ ఉమ' ట్రైలర్ లాంచ్

18న రాబోతోన్న డియర్ ఉమ చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్, నిర్మాత, రచయిత సుమయ రెడ్డి.. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ్మ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్‌తోట కెమెరా మెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. డియర్ ఉమ ట్రైలర్‌ను గమనిస్తే, సింగర్ అవ్వాలని ప్రయత్నించే హీరో.. డాక్టర్ అవ్వాలని హీరోయిన్.. రెండు వేర్వేరు లక్ష్యాలతో ఉన్న ఆ ఇద్దరూ కలవడం, ఆ తరువాత ప్రమాదం జరగడం, వైద్య రంగంలోని లోపాల్ని చూపుతూ సాగిన సీన్లు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, హీరో యాక్షన్ సీక్వెన్స్‌లు, చివర్లోకార్పొరేట్ కబంద హస్తాల్లోంచి వైద్యరంగాన్ని బయటకు తీసుకురండి అంటూ హీరో చెప్పిన డైలాగ్‌ను చూస్తే మంచి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థమవుతోంది. ట్రైలర్ లాంచ్ అనంతరం, సుమయ రెడ్డి మాట్లాడుతూ, ఓ మంచి కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందించాలని అనుకున్నాను. కథ రాస్తూ ఉండగా ఎంతో కంటెంట్ వచ్చేది. రాజేష్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన తన కథలన్నీ పక్కన పెట్టి నా కథ మీద దృష్టి పెట్టారు. అయితే నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారా అని అనుకున్నాను. అప్పుడు మా అమ్మ నన్ను సపోర్ట్ చేశారు. నాకు సంగీతం చాలాఇష్టం. రధన్‌చేసిన అందాల రాక్షసి పాటలు చాలా ఇష్టం. అసలు రధన్ గారు మా సినిమాని ఒప్పుకుంటారా? లేదా? అని అనుకున్నాను. కథ చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారు.



# 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెల కొల్పాయి. ప్రతి ష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. హనుమాన్ జయంతి శుభ సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ రామ రామను రిలీజ్ చేశారు. ఇది హనుమంతునికి శ్రీరాముడి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ, భక్తిని అందంగా చూపించే ఘన నివాళి. ఈ పాట సోల్ ఫుల్ ఫీమేల్ వాయిస్‌తో ప్రారంభమవుతుంది. మెగాస్టార్ చిరంజీవి పవర్ ఫుల్ వాయిస్ "జై శ్రీ రామ్" అనే నినాదాన్ని ప్రతిధ్వనిస్తుంది.



శ్రీరాముడు, సీతా కళ్యాణం వేడుకల నేపథ్యంలో సాంగ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. హృదయాన్ని హత్తుకునే క్షణంలో హీరో పవిత్ర ఉత్సవానికి శ్రీ హనుమంతుని ని ఆహ్వానిస్తాడు. ఈ పాటలో భావోద్వేగం, భక్తిశ్రద్ధను మరింతగా పెంచుతుంది. మొత్తం పాట ఓ గ్రాండ్ సెటప్‌లో చిత్రీకరించారు. ఇది ఆధ్యాత్మిక సంప్రదాయాల సారాన్ని అద్భుతంగా చూపించింది. మ్యూజికల్ జీనియస్ ఎం.ఎం. కీరవాణి, ఆధ్యాత్మిక, దైవిక శక్తితో నిండిన అద్భుతమైన సాంగ్ కంపోజ్ చేశారు. లెజెండరీ సింగర్ శంకర్ మహదేవన్, సింగర్ లిప్సిక ఈ ట్రాక్‌కు తమ ఎనర్జిటిక్ వోకల్స్ అందించారు. చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్‌తో అదరగొట్టారు. గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. హనుమం తుడిగా అలంకరించబడిన పిల్లల ప్రజెన్స్ భక్తిని జోడిస్తుంది. హనుమాన్ జయంతికి ఇది పర్ఫెక్ట్ సాంగ్. తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్‌మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభరని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్రీం ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో త్రిషకృష్ణన్, ఆశికారంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, రచన, దర్శకత్వం: వశిష్ట. నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్.

# 'పురుష' టైటిల్ పోస్టర్

కామెడీ ప్రధానంగా వచ్చే చిత్రాలకు ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంటోంది. లాజిక్స్ లేకపోయినా కామెడీ వర్కౌట్ అయితే చాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇక ఇలాంటి పూర్తి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా పురుష అనే చిత్రం రాబోతోంది. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తరువాత జీవితం యుద్ధభూమిగా మారుతుంది అనే లైన్స్‌తో సినిమాపై ఆసక్తి పెంచేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా బత్తుల కోటేశ్వరరావు నిర్మాతగా పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ మూవీని శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్ర ప్రారంభ ముహుర్తానికి వడ్డవల్లి వెంకటేశ్వర రావు(బుల్లబ్బాయ్) క్లాప్ కొట్టగా, బేబీ ఏముల ధరణి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మళ్లీ రావా, జెర్సీ, మసుధ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వీరు ఉలవలను ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. తన శిష్యుడి కోసం సెన్సిబుల్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ లోగో, పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్ సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడు శ్రవణ్ భరద్వాజ్, ఎడిటర్ కోటి. ఈ సినిమాలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్‌లు కథానాయికలుగా నటిస్తుండగా.. వెన్నెల కోషోర్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్, వి.టి.వి.గణేష్ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. నటీనటులు: పవన్ కళ్యాణ్, వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్.





మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# అరవింద్ శ్రీనివాస్‌ను కలిసిన కమల్ హాసన్

ప్రఖ్యాత నటుడు, నిర్మాత, దర్శకుడు కమల్‌హాసన్ ప్రస్తుతం సిలికాన్‌లోని ఎఐ ఆధారిత రీసెర్చ్ సెంటర్ అయిన పెర్ప్లెక్సిటీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా సీఈఓ అరవింద్ శ్రీనివాస్‌ను కలిశారు. భారతీయ సినిమా పరిశ్రమలో గత కొన్ని దశాబ్దాలుగా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ, సినీ పరిశ్రమ ఎదుగుదలకు కృషి చేస్తున్న కమల్ హాసన్ ఇలా భవిష్యత్తుని శాసించబోతోన్న ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించడంతో మరిన్ని విప్లవాత్మక మార్పుల్ని తీసుకు రాబోతోన్నారు. ఈ సందర్శన తర్వాత కమల్ హాసన్ సోషల్ మీడియాలో సినిమా నుండి సిలికాన్ వరకు ప్రతీ ఒక్కటీ నిత్యం అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. ఎంత కనిపెట్టినా, ఏం చేసినా కూడా ఇంకా ఏదో చేయాలని, కనిపెట్టాలనే ఆ కూతుహలం, ఆ దాహం ఇంకా మనలో ఉంటూనే ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కోలోని పెర్ప్లెక్సిటీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంతో నాలో ఇంకా కొత్త ఆలోచనలకు ప్రేరణ లభించినట్టు అనిపిస్తుంది. అరవింద్ శ్రీనివాస్, అతని బృందం కలిసి భవిష్యత్తును నిర్మించడంలో మన భారతీయ చాతుర్యం ప్రకాశిస్తుంది అని అన్నారు. ఈ భేటీపై అరవింద్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్ప్లెక్సిటీ కార్యాలయంలో కమల్ హాసన్ గారిని కలవడం, ఆయనకు ఆతిథ్యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. చిత్రనిర్మాణంలో అత్యాధు నిక సాంకేతికతను నేర్చుకోవాలనే మీ ఆలోచనలు, సినిమా పట్ల మీకున్న ప్యాషన్ స్పూర్తిదాయకం. థగ్ లైఫ్‌తో పాటుగా మీరు పనిచేస్తున్న భవిష్యత్ ప్రాజెక్టులకు శుభాకాంక్షలు అని అన్నారు. అర వింద్ శ్రీనివాస్ ఒక భారతీయ అమెరికన్ కంప్యూటర్ శాస్త్రవేత్త మరియు వ్యవస్థాపకుడు. అతను ఐఐటీ మద్రాస్ నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీలు, యూసీ బర్కిలీలో కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ పొందారు. శ్రీనివాస్ 2022లో పెర్ప్లెక్సిటీ ఏఐని సహస్థాపించే ముందు ఓపెన్‌ఏఐ, డీప్‌మైండ్, గూగుల్ వంటి ప్రముఖ ఎఐ సంస్థల్లో పనిచేశారు. పర్‌ప్లెక్సిటీ అనేది జ్ఞానకేంద్రీకృత వేదికను సృష్టించడంలో దృష్టి సారించిన ఏఐ స్టార్టప్. ఈ కంపెనీకి జెఫ్ బెజోస్, యాన్ లెకున్ వంటి ప్రముఖ వ్యక్తులు మద్దతు ఇస్తున్నారు. కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ విడుదలకు సిద్ధం అవుతోంది.



# 'సారంగపాణి జాతకం' విడుదలకు రెడీ

హీరో ప్రియదర్శి, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చాలా ఇష్టపడి చేసిన సినిమా సారంగపాణి జాతకర. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. యూత్‌ను ఆకట్టుకునే క్రైమ్ కామెడీ అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 25న సమ్మర్ కూల్ స్పెషల్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్ టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఫస్ట్ కాపీతో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ నెల 25న మీకు రెట్టింపు ఆనందాన్ని కలిగించే విధంగా మా సారంగ పాణి జాతకర థియేటర్లలో విడుదల కానుంది. నిజానికి 18న విడుదల చేద్దామనుకున్నాం. అయితే బయ్యర్ల సూచన మేరకు, మరిన్ని మంచి థియేటర్ల సౌలభ్యత కోసం 25న వస్తున్నాం. బలగం, 35, కోర్టు సినిమాలతో ప్రియదర్శి రేంజ్ పెరిగింది. మిమ్మల్ని ఈ సినిమాతో 100 శాతం ఎంటర్టైన్ చేస్తాడాయన. నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహనకృష్ణ మూవీ నాని జెంటిల్‌మన్. ఆ తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్‌బాబుతో సమ్మోహనం. ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను సారంగపాణి జాతకం కొనసాగిస్తుంది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. అని తెలిపారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి ్మ, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్.మనోజ్ కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్స్: రాజేష్ కామర్సు అశ్విన్, మార్కెటింగ్: టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: కె. రామాంజనేయులు (అంజి బాబు) పి రషీద్ అహ్మద్ ఖాన్, కో డైరెక్టర్: కోట సురేష్ కుమార్, పాటలు: రామ జోగయ్య శాస్త్రి.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' బ్లాక్ బస్టర్ లాఫ్టర్ మీట్

హీరో ప్రదీప్ మాచిరాజు లేటెస్ట్ లాఫ్టర్ బ్లాక్ బస్టర్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శక త్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటించింది. వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. అన్నివర్గాల ప్రేక్షకులు అలరించి సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ లాఫ్టర్ మీట్ లో హీరో ప్రదీప్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఏప్రిల్ 11 మా జీవితంలో మర్చిపోలేని రోజు. మా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రేక్షకులు చూసిన రోజిది. ఫస్ట్ ఫ్రైమ్ నుంచి లాస్ట్ ఫ్రేం వరకు ప్రేక్షకుల పెదవులపై నవ్వు ఉంటుందని ప్రామిస్ చేశాను. ఆ ప్రామిస్‌ని నిలబెట్టు కున్నాం. మీరు ఈ సినిమా చూస్తామని ప్రామిస్ చేశారు. మీ ప్రామిస్ నిలబెట్టుకుంటున్నందుకు థాంక్యూ సో మచ్. మైత్రి శశి మా టీం కి బిగ్గెస్ట్ స్ట్రెంత్. మా బ్యానర్‌లో ఫస్ట్ సినిమా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రిలీజ్ కావడం మాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ, ఆడియన్స్‌తో కలిసి సినిమా చూసాం. వాళ్ళు నవ్వుతుంటే అసలైన కిక్ వచ్చింది. ఈ సినిమా ఏడాదిన్నర పాటు కష్టపడడం. ఆ కష్టానికి ఫలితం నిన్న చూసుకున్నాం.డే వన్ నుంచి క్లీన్ కామెడీతో ఫ్యామిలీస్ అందరినీ నవ్విస్తామని చెప్పాం. అది చేశాను. థాంక్యూ అన్నారు. డైరెక్టర్ నితిన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మా కంఫర్ట్ జోన్‌ని వదులుకొని చేసిన ప్రయత్నం ఇది. ఈ ప్రయత్నానికి మీరు ఇంత అద్భుతమైన రెస్పాన్స్ ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. సినిమాకి చాలా అద్భుతంగా రెస్పాన్స్ వచ్చింది. చూసిన ప్రతి ఒక్కరూ స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు నవ్వుకుంటున్నామని చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రదీప్ అన్నకి థాంక్యూ. ఆయన సపోర్ట్ లేకపోతే ఇక్కడ వరకు వచ్చేవాళ్ళం కాదు. అందరం కలిసి చాలా మంచి సినిమా చేశాం. అందరూ థియేటర్స్‌కి వచ్చి హ్యాపీగా ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ దీపికా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాకి ఇంత మంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూసాం.



# '23' మూవీ నుంచి సాంగ్ రిలీజ్

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదల టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా హీరోయిన్ అనన్య నాగళ్ల ఈ సినిమా నుంచి కోసీ కోయ్యంగానే సాంగ్ లాంచ్ చేశారు. మార్క్ కె రాబిన్ ఈ పాటని రా అండ్ రస్టిక్ ఎనర్జీ వున్న పవర్ ఫుల్ నంబర్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌కి వరంగల్ శంకర్ రాసిన సాహిత్యం ఉర్రూతలూగించేలా వుంది. రేలా జాన్ సాంగ్ హై ఎనర్జీతో పాడటం మరింత ఆలరించింది. ఈ సాంగ్‌లో లీడ్ యాక్టర్స్ రస్టిక్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సన్నీ కూరపాటి అద్భుతమైన సినిమాటోగ్రఫీ. అనిల్ ఆలయం ఎడిటర్, లక్ష్మణ్ ఏలే ఆర్ట్ డైరెక్టర్. తారాగణం: తేజ, తన్మయి, ఝాన్సీ, పావోన్ రమేష్, తాగుబోతు రమేష్, ప్రణీత్, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: రాజ్ ఆర్, బ్యానర్: స్టూడియో 99 విడుదల: రానా స్పిరిట్ మీడియా, సినిమాటోగ్రఫీ: సన్నీ కూరపాటి, సంగీతం: మార్క్ కె రాబిన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వెంకట్ సిద్దారెడ్డి ప్రొడక్షన్ డిజైన్: లక్ష్మణ్ ఏలే, ఆర్ట్ డైరెక్షన్: విష్ణు వర్ధన్ పుల్లా, కాస్టింగ్ డైరెక్షన్: మహేష్ గంగిమల్ల, డైలాగ్స్: ఇండస్ మార్టిన్ ఎడిటింగ్: అనిల్ ఆలయం కాస్ట్యూమ్ డిజైన్: శ్రీపాల్ మాచర్ల సాహిత్యం: చంద్రబోస్, రెహామాన్, సింధు మార్టిన్.



# ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ బృందంతో దిల్‌రాజు, హార్షిత్ రెడ్డి భేటీ

ప్రముఖ నిర్మాత, టిఎస్ ఎఫ్‌డిసి చైర్మన్ శ్రీ దిల్ రాజు, నిర్మాత హర్షిత్ రెడ్డి కలిసి ఇటీవల హైదరాబాద్‌లో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ బృందంలో డిప్యూటీ కాన్సుల్ జనరల్ స్టీవెన్ కానోలీ, వైస్ కాన్సుల్ హారియట్ వైట్, స్టెఫీ చెరియన్ ఉన్నారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య, ముఖ్యంగా సినిమా, సాంస్కృతిక రంగాల్లో సంబంధాలను ఎలా మరింత పటిష్టం చేసుకోవాలనే దానిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఇరు దేశాల మధ్య సినిమా సహ నిర్మాణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల మారకము వంటివపలు కీలక అంశాలపై మాట్లాడుకున్నారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగరంపైనా, తెలుగు సినిమాపైనా ఆస్ట్రేలియా ప్రతినిధులు ఎంతో ఆసక్తి, ఉత్సాహం చూపించారు. ఈ చర్చల ద్వారా ఇరు దేశాల సృజనాత్మక రంగాల మధ్య బంధం మరింత బలపడుతుందని, ఆస్ట్రేలియాలో తెలుగు సినిమాకు మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని ఇరుపక్షాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



13-4pg10.qxd:13-4pg10.qxd 1/1/02 5:55 AM Page 1



# ముగిసిన భారత్ పోరు

## బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ధ్రువ్-తనీషా జోడీ పరాజయం




**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత్ పోరాటం ముగిసింది. మిక్స్డ్ డబుల్స్ విభాగంలో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట పరాజయం పాలవడంతో భారత్ ప్రయాణానికి తెరపడింది. దీంతో భారత టైటిల్ ఆశలు మోస్తున్న ఈ మిక్స్‌డ్ డబుల్స్ ద్వయం పోరాటం క్వార్టర్స్‌లోనే పతకం లేకుండానే భారత షట్లర్లు ఇంటిదారిపట్టారు. చైనాలో జరిగిన క్వార్టర్స్ పోరులో కపిల క్రాస్టో జోడీ 20-22, 13-21తో ఐదో సీడ్, హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మన్-సె యింగ్ సుయెట్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది. తొలి గేమ్‌లో పోరాడి ఓడిన భారత జంట, రెండో గేమ్‌లో చేతులెత్తేసి ప్రత్యర్థులకు పోటీ కూడా ఇవ్వలేక మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఇక పీవీ సింధు, లక్ష్య సేన్, హెచ్ఎస్ ప్రణయ్ వంటి స్టార్ ప్లేయర్లు ఓటమి పాలై ఇప్పటికే ఇంటిదారిపట్టారు. ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్ తరపున 2023లో చివరిసారిగా రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మెన్స్ డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. కాగా, ఈ టోర్నీ చరిత్రలో భారత్ రెండు స్వర్ణాలు సహా 16 కాంస్య పతకాలతో మొత్తం 18 మెడల్స్ సాధించింది.

# దుమ్మురేపిన అల్కరాజ్

## మాంటే కార్లో మాస్టర్స్ సెమీస్ బెర్తు ఖరారు




**న్యూఢిల్లీ:** మాంటే కార్లో మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లో కార్లోస్ అల్కరాజ్ దుమ్మురేపుతున్నాడు. టాప్ గేర్‌లో ఆడుతున్న ఈ యువకెరటం అలవోకగా పురుషుల సింగిల్స్ సెమీస్ ఫైనల్లో అడుగుపెట్టాడు. మొనాకో వేదికగా క్లే కోర్టులో జరిగిన క్వార్టర్స్‌లో అల్కరాజ్ ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ ఫిల్స్‌ను చిత్తుగా ఓడించాడు. తొలి సెట్ కోల్పోయినా ఆ తర్వాత పుంజుకొన్న ఈ టాప్ సీడ్ ప్లేయర్ 46, 75, 63తో ప్రత్యర్థిని మట్టికరిపించాడు. ఆరంభంలో వెనకబడినా.. ఆత్మవిశ్వాంసతో ఆడి మ్యాచ్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉందని చెప్పాడీ స్పెయిన్ కుర్రాడు. సెమీస్‌లో తమ దేశానికే చెందిన అతడు అలెజండ్రో డేవిడొవిచ్‌తో తలపడనున్నాడు. 'నేను ఆత్మవిశ్వాసంతో ఉండాలని అనుకున్నా. ప్రత్యర్థి దూకుడుగా ఆడుతుండగా నా వంతు కోసం వేచి చూశాను. ఫిల్స్ కొన్ని తప్పిదాలు చేయడం నాకు కలిసొచ్చింది. వాటిని నేను వీలైనన్ని పాయింట్లుగా మలచుకోవాలనుకున్నాను. సెకండ్ సెట్‌లో బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నా. మూడో సెట్‌లోనూన అదే జోరు కొనసాగించి సెమీస్ బెర్తు ఖాయం చేసుకున్నాను' అని మ్యాచ్ అనంతరం కార్లోస్ తెలిపాడు.

### మహిళల వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్‌లో..

# అదరగొట్టిన వెస్టిండీస్

### ఐర్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో వెస్టిండీస్ తొలి విజయం నమోదు చేసింది. లాహోర్‌లో జరిగిన ఈ పోరులో విండీస్ 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తు చేసింది. మొదటి మ్యాచ్‌లో స్కాట్లాండ్ చేతిలో ఓడిన వెస్టిండీస్ రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై గెలుపు సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 33 ఓవర్లకు కుదించగా, మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు 6 వికెట్లు నష్టానికి 181 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ హేలీ మాథ్యూస్ 18 బంతుల్లో 23 పరుగులు, 5 ఫోర్లు చేసి జట్టుకు మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, చినెల్లి హెన్రీ 36 బంతుల్లో 46 పరుగులు, 2 ఫోర్లు ఒక సిక్స్, స్టెఫానీ టేలర్ 56 బంతుల్లో 46 పరుగులు, 5 ఫోర్లు, జైదా జేమ్స్ 36 పరుగులతో రాణించారు. ఐర్లాండ్ బౌలర్లఓ జేన్ మాగుర్ 3 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 32.2 ఓవర్లలో 175 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ అమీ హంటర్ 46బంతుల్లో 48 పరుగులు, 8 ఫోర్లుతో ధాటిగా ఆడగా, మిగిలిన వాళ్లు పెద్దగా రన్స్ చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో వీరోచిత శతకంతో పాటు, బౌలింగ్‌లో 4 వికెట్లుతో విజృంభించినా జట్టును గెలిపించుకోలేకపోయిన హేలీ మాథ్యూస్, తాజా పోరులోనూ 4 వికెట్లతో సత్తా చాటింది. ఇతర విండీస్ బౌలర్లలో ఆలియా, కరిష్మా చెరో 2 వికెట్లు తీశారు. తదుపరి మ్యాచ్‌లో వెస్టిండీస్ ఈ నెల 14న ఆతిథ్య పాకిస్థాన్‌తో పోటీ తలపడనుంది.



## ప్రపంచకప్ ఆర్చరీలో.. జ్యోతి-రిషబ్ జోడీ ఫైనల్‌కు..

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్1లో భారత ఆర్చర్లు సత్తా చాటుతున్నారు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన మహిళల కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో వెన్నం జ్యోతి సురేఖ, రిషభ్ యాదవ్ జోడీ 159-155తో ఎల్లిసన్, జెవ్స్నిక్ (స్లోవేనియా)ను ఓడించి ఫైనల్ చేరింది. తొలి రౌండ్‌లో స్పెయిన్‌ను క్వార్టర్స్‌లో డెన్మార్క్‌ను చిత్తుచేసి ఫైనల్ చేరిన భారత జట్టు, టైటిల్ పోరులో చైనీస్ తైపీతో తలపడనుంది. కానీ రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ క్వార్టర్స్‌లో అన్షిక ధీరజ్ ద్వయం 26తో ఎలియాపాబ్లో (స్పెయిన్) చేతిలో ఓడింది. ఇక పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో బొమ్మదేవర ధీరజ్‌తో కూడిన భారత్ జట్టు స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది. పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్ సెమీ ఫైనల్లో ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, అతాను దాస్‌లతో కూడిన భారత్ జట్టు 6-2 (54-54, 55-54, 56-56, 56-53) సెట్ పాయింట్ల తేడాతే పాబ్లో అచా, ఆండ్రెస్ టెమినో, జేవియర్ మెరీడాలతో కూడిన స్పెయిన్ జట్టును ఓడించింది. ఈ నెల 13న జరిగే ఫైనల్లో చైనా జట్టుతో భారత్ తలపడనుంది.

### టీమిండియాలో ప్లేస్ కోసం..

# అన్‌క్యాప్డ్ ప్లేయర్ల బిగ్‌ఫైట్




## ఖర్చీఫ్ వేసిన ఐదుగురు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 ప్రస్తుతం ఉత్కంఠగా సాగుతోంది. ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. కొన్ని జట్లు ప్లే ఆఫ్స్ కోసం తమ సత్తా చాటుతున్నాయి. మరికొన్ని జట్లు చెత్త ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో చివర్లో నిలిచాయి. ఈ ఐపీఎల్‌లో కొంతమంది యువ ఆటగాళ్లు అద్భుతమైన ఆటతో సత్తా చాటుతున్నారు. మరోపక్క ఈ ఐపీఎల్ తర్వాత, టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. అదే సమయంలో, సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీ20 టీం ఇండియా దృష్టి 2026లో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌పై ఉండనుంది. దీని కోసం సెలెక్టర్లు చాలా మంది ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుత ఐపీఎల్‌లో ఆడుతున్న పలువురు ప్లేయర్లు భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు పోటీపడుతున్నారు. ఈ లిస్టులో టాప్ 5 ప్లేయర్ల మధ్య పోటీ నెలకొంది. ఈ జాబితాలో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడే ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా పేరు కూడా ఉంది. వైభవ్ ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు వికెట్లు పడగొట్టగా, గత సీజన్‌లో అతను 10 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో అరోరా పేరు కూడా ముందుంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడే విప్రజ్ నిగమ్ తన బౌలింగ్, బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. తన ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లోనే విప్రజ్ లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 39 పరుగుల ఇన్నింగ్స్‌తో విజయం సాధించాడు. ఒక వికెట్ కూడా తీసుకున్నాడు.

ఆ తర్వాత మూడవ మ్యాచ్‌లో కూడా అతను రెండు వికెట్లు పడగొట్టాడు. లెగ్ బ్రేక్ బౌలర్ మాత్రమే కాదండోయ్. తుఫాన్ బ్యాటింగ్ చేసే సత్తా విప్రరాజ్‌కు ఉంది. దీంతో భవిష్యత్తులో టీం ఇండియాలో కూడా స్థానం సంపాదించుకోవడంపై దృష్టిసారించాడు. ఇక ముంబై ఇండియన్స్ తరపున తన ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లో ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్ నాలుగు వికెట్లు పడగొట్టి అద్భుతాలు చేశాడు. అశ్విని ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు పడగొట్టాడు. అతను కూడా ఈ సీజన్‌లో సందడి చేయడం ద్వారా టీమ్ ఇండియాలో తనదైన ముద్ర వేయగలడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నుంచి ఆడుతున్న మిస్టరీ స్పిన్నర్ దిగ్వేష్ రాఠి తన బౌలింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. దిగ్వి ఐదు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కూడా ఎనిమిది కంటే తక్కువగా ఉంది. ఇక టీమ్ ఇండియాలో చోటు సంపాదించడానికి, పంజాబ్ కింగ్స్ తరపున ఆడే తుఫాను ఓపెనర్ ప్రియాంష్ ఆర్య పేరు కూడా చర్చలోకి వచ్చింది. చెన్నైపై ప్రియాంష్ 39 బంతుల్లో సెంచరీ సాధించాడు. 42 బంతుల్లో ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో 103 పరుగులు చేశాడు. దీనివల్ల ఈ ఆటగాడిని భవిష్యత్తులో టీం ఇండియాలో ప్లేస్ కోసం పోటీపడుతున్నాడు.

# వాణిజ్యం

# భారీగా పెరిగిన ఇళ్ల సేల్స్

**ముంబై, ఏప్రిల్ 12:** గతంలో ఇల్లు కొనాలంటే బడ్జెట్‌ను ప్రధానంగా పరిగణలోకి తీసుకునే వారు. కానీ ఇప్పుడు ఎంత ఖరీదైన ఇళ్లయితే అంత గొప్ప. కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగానే డెవలపర్లు కూడా ప్రీమియం, అల్ట్రా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నారు. ఏటేటా అందుబాటు గృహాల విక్రయాలు తగ్గుతే, అల్ట్రా లగ్జరీ ఇళ్ల అమ్మకాలు పెరుగుతుండడమే ఇందుకు ఉదాహరణ. ఏటేటా రూ.50 లక్షలలోపు ధర ఉండే అఫర్డబుల్ గృహాల విక్రయాలు తగ్గుతున్నాయి. వీటి స్థానంలో రూ.50 కోట్ల కంటే ఎక్కువ ధర ఉండే అల్ట్రా లగ్జరీ యూనిట్ల అమ్మకాలు శరవేగంగా పెరుగుతున్నాయి. 2025 జనవరి-మార్చి తొలి త్రైమాసికంలో అమ్ముడైన ఇళ్లలో అందుబాటు గృహాలు 21,010గా ఉన్నాయి కానీ, గతేడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే ఈ విభాగంలో సేల్స్ 9శాతం మేర తగ్గాయి. అదే 2025 మొదటి త్రైమాసికంలో 169 అల్ట్రా లగ్జరీ యూనిట్లు అమ్ముడుపోగా, గతేడాది గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే ఏకంగా 483 శాతం వృద్ధి నమోదైంది. అలాగే రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర ఉండే ఇళ్లు 26,832 సేల్ కాగా, 2024 తొలి త్రైమాసికంతో పోలిస్తే 6శాతం తక్కువ. ఇక రూ.కోటి నుంచి రూ.2 కోట్ల ధర ఉండే యూనిట్లు 2శాతం వృద్ధిరేటుతో 22,230 అమ్ముడు పోయాయి. రూ.2-5 కోట్ల ధర ఉండే ఇళ్లు 28శాతం వృద్ధితో 13,735 సేల్ అయ్యాయి. అలాగే రూ.5-10 కోట్ల ధర ఉండే గృహాలు 82శాతం పెరుగుదలతో 3,448 సేల్ అయ్యాయి.



రూ.10-20 కోట్లు ఖరీదు చేసే యూనిట్లు 114 శాతం వృద్ధి రేటుతో 658 అమ్ముడయ్యాయి. అలాగే రూ.20-50 కోట్ల ధర ఉండే ప్రీమియం ఇళ్లు 124 శాతం వృద్ధితో 92 యూనిట్లు అమ్ముడు పోయాయి.

# 'జీఎం' నుంచి 200 మందికి ఉద్వాసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** ఈ సంవత్సరంలో కూడా ఉద్యోగులను బయటకు పంపడం సర్వసాధారణం అయిపోయింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలు కూడా లెక్కలకు మించిన ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి అమెరికన్ ఆటోమొబైల్ కంపెనీ జనరల్ మోటార్స్ (జీఎం) చేరింది. జనరల్ మోటార్స్ కంపెనీ ఆల్ ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీ జీరో ప్లాంట్ నుంచి 200 మంది ఉద్యోగులను తాత్కాలి కంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే వీరిని మళ్లీ ఎప్పుడు ఉద్యోగాల్లోకి తీసుకుంటారు అనే విషయాన్ని సంస్థ వెల్లడించలేదు. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తి సర్దుబాటులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఉద్యోగుల తొలగింపుకు, టారిఫ్‌ల ప్రభావం కాదని సంస్థ స్పష్టం చేసింది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, ఫ్యాక్టరీ జీరోలో దాదాపు 4,500 మంది ఉద్యోగులు ఉన్నాయి. ఈ యూనిట్‌లో సంస్థ హై ప్రొఫైల్ ఎలక్ట్రిక్ వాహనాల మోడళ్లను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో చేవ్రొలెట్ సిల్వరాడో, జీఎంసి సియెర్రా ఎలక్ట్రిక్ వాహనాలు, హమ్మర్ ఎలక్ట్రిక్ వాహనాలు పికప్ వంటి వాటితో పాటురాబోయేకాడిలాక్ ఎస్కలేడ్ఐక్యూ ఉన్నాయి.




# బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ కన్నుమూత

**ముంబై, ఏప్రిల్ 12:** బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ మాధుర్ బజాజ్ (73)మృతి చెందారు. వృద్ధాప్య కారణాల వల్ల అస్వస్థతతో ఇటీవల దక్షిణ ముంబైలో ఉన్న బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేరారు. చికిత్స పొందుతుండగానే శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కారణంగా గతేడాది జనవరిలో బజాజ్ ఆటో వైస్ చైర్మన్ పదవికి మాధుర్ రాజీనామా చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు జమ్నాలాల్ బజాజ్ మనవడు మాధుర్ బజాజ్. విదేశాల్లోనవిద్యనభ్యసించిన ఆయన గ్రూప్‌లోని పలు కంపెనీలకు డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్‌తో పాటు సిఐఐ, ఇతర పారిశ్రామిక సంస్థలకు అధ్యక్షుడిగా పనిచేశారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తంచేశారు. సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడం తో పాటు భారత వృద్ధిలో భాగస్వామ్యం అయ్యారంటూ బజాజ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ స్నేహితుడు కన్నుమూశారని విచారం వ్యక్తం చేస్తూ భారత్ ఫోర్జ్ సిఎండి బాబా కళ్యాణి సంతాపం తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ చైర్మన్‌గా, చాంబర్ ఆఫ్ మరాఠ్వాడా ఇండస్ట్రీస్ అండ్ అగ్రికల్చర్ అధ్యక్షుడిగా, సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్‌నసతో భాగస్వామిగా ఆయన ఎంతో సేవలందించారని బాబా కళ్యాణి తెలిపారు.



# ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్ల ఆదాయాలు భేష్

**ముంబై, ఏప్రిల్ 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానాశ్రయాల ఆపరేటర్ల ఆదాయాలు 18-20 శాతం మేర వృద్ధి చెందనున్నాయి. ప్యాసింజర్ల ట్రాఫిక్ పెరుగుతుండడం, టారిఫ్‌ల పెంపుతో పాటు ఏరోనాటికల్‌యేతర ఆదాయాలు మెరుగుపడుతుండడం తదితర అంశాలు ఇందుకు దోహదపడనున్నాయి. రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీనిప్రకారం, గత ఆర్థిక సంవత్సరం నమోదైన 10శాతం వృద్ధిని బట్టి చూస్తే, ఈ ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ల ట్రాఫిక్ సుమారు 7-9 శాతం పెరిగి 44కోట్లకు చేరనుంది. గత ఆర్థిక సంవత్సరం ఈ సంఖ్య 41.2-41.5 కోట్ల స్థాయిలో నమోదైంది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) నిర్వహణలో ఉన్నవి, అలాగే పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) మోడల్ కింద నిర్వహించే ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు సహా వివిధ విమానాశ్రయాల శాంపిల్ సెట్ ఆధారంగా ఇంద్రా ఈ నివేదికను రూపొందించింది. కొత్తగా భోగాపురం, పరందూర్, నవీ ముంబై, జేవర్ వంటి విమానాశ్రయాలు వస్తుండడంతో రాబోయే 4-5 యేళ్లలో రూ.లక్ష కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొత్త ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడడం, అంతర్జాతీయంగా టూరిజం పుంజుకోవడం లాంటి అంశాల దన్నుతో దేశీయ రూట్లలో ప్రయాణించే ప్యాసింజర్ల రద్దీని మించి ఇంటర్నేషనల్ ట్రాఫిక్ ఉంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే ధోరణి కొనసాగవచ్చు. అంతర్జాతీయ ట్రాఫిక్ 7-11శాతం, దేశీయ ట్రాఫిక్ 6-8శాతం పెరగొచ్చని కూడా ఇక్రా తెలిపింది.



# ఎలక్ట్రిక్ స్కూటర్ ఏథర్‌లో సాంకేతిక లోపాలు..

**ముంబై, ఏప్రిల్ 12:** ఏథర్ ఎనర్జీ ఈవీ కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఏథర్ రిజ్టా. ఈ స్కూటర్ విలక్షణమైన డిజైన్ పట్టణ వినియోగదారులను ఆకర్షించడంతో అమ్మకాల్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ స్కూటర్‌ను వాడిన వినియోగదారులు పనితీరు, నిర్మాణ నాణ్యతకు సంబంధించిన అనేక లోపాలను వెల్లడిస్తున్నారు. ఈ స్కూటర్ నిజంగా బ్రాండ్ నిర్దేశించిన అంచనాలను అందుకుంటుందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ స్కూటర్ 2.9 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఒసారి ఛార్జ్ చేస్తే దాదాపు 90కి.మీ మైలేజ్ అందిస్తుందని ఏథర్ చెబుతున్నప్పటికీ చాలా మంది వినియోగదారులు రోజువారీ వినియోగంలో 60కి.మీ.లు మాత్రమే పొందుతున్నట్లు నివేదిస్తున్నారు.



అలాగే ఈ స్కూటర్‌లో ప్రధాన సమస్య బెల్ట్ డ్రైవ్ శబ్దం. దాదాపు నిశ్శబ్దంగా పనిచేసే ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్ల మాదిరిగా కాకుండా రిజ్టాకు సంబంధించిన బెల్ట్ డ్రివెన్ మెకానిజం ముఖ్యంగా అధిక వేగంతో గుర్తించదగిన హమ్‌ను విడుదల చేస్తుంది. అలాగే ఏథర్ రిజ్టా స్కూటర్ రైడ్ కంఫర్ట్, సస్పెన్షన్‌విమర్శలను కూడా ఎదుర్కొంటుంది. రిజ్టా సాఫీగా ఉన్న రోడ్లపై తగినంతగా పని చేస్తుండగా, గుంతలు, స్పీడ్ బ్రేకర్ల సస్పెన్షన్ ఇబ్బంది పడుతుందని రైడర్లు చెబుతున్నారు. డిజైన్ పరంగా ఈ స్కూటర్ హెడ్‌లైట్ పొజిషనింగ్‌పై ప్రతికూల అభిప్రాయాన్ని తెలుపుతున్నారు. హెడ్‌ల్యాంప్ హ్యాండిల్‌బార్‌పై కాకుండా బాడీపై అమర్చబడినందున రాత్రి సమయంలో మలుపుల సమయంలో రైడర్లకు అసౌకర్యంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అదనపు ఫిర్యాదుల కోసం హ్యాండిల్ బార్ దృఢత్వం, ఎర్గోనామిక్స్ ఉన్నాయి. కొంతమంది వినియోగదారులు పొడిగించిన రైడ్‌ల సమయంలో భుజం అసౌకర్యాన్ని నివేదిస్తున్నారు. కొంతమంది రైడర్లు డాష్‌బోర్డ్ స్క్రీన్ ఫ్రీజింగ్ లేదా రైడ్ మధ్యలో పునఃప్రారంభించడం వంటి సాఫ్ట్‌వేర్ లోపాలను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ఉన్నప్పటికీ ఏథర్ రిజ్టాను స్మార్ట్ ఫీచర్లు, విశాలమైన సీటింగ్‌తో నిండిన కుటుంబస్నేహపూర్వక 'ఇవి'గా మార్కెట్ చేస్తూనే ఉంది. అయితే ఈ నివేదికలు సత్వర అప్‌డేట్‌లు ఇస్తే అమ్మకాల్లో రికార్డు సృష్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# యుపిఐ సేవల్లో అంతరాయం

**ముంబై, ఏప్రిల్ 12:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐలో మరోసారి అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఈ సేవలకు ఆటంకం ఏర్పడింది. ఎవరికైనా చెల్లింపులు చేస్తుంటే జరగడం లేదంటూ సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది పోస్టులు పెడుతున్నారు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి దాదాపు వెయ్యి మందికి పైగా యూపీఐ సేవల్లో అంతరాయం గురించి ఫిర్యాదు చేశారు. శనివారం ఒక్కరోజే కాదు.. యూపీఐ సేవల్లో ఇటీవల తరచూ ఈ అవాంతరం ఎదురవుతోంది. దీనికి కారణమేంటన్నది తెలియరాలేదు. మార్చి 26న ఇదే పరిస్థితి నెలకొనగా, సాంకేతిక కారణంతో ఈ పరిస్థితి తలెత్తిందని ఎన్‌పీసీఐ అప్పట్లో వివరణ ఇచ్చింది. ఏప్రిల్ 2న కూడా యూపీఐ చెల్లింపులు కొంతసేపు నిలిచిపోయాయి. రోజుల వ్యవధిలో తాజాగా మరోసారి ఈ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సేవల్లో ఆటంకం ఏర్పడింది. దీనిపై ఎన్‌పీసీఐ అధికారికంగా స్పందించలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.